REGISTERED No. 1118.

విడిపత్రిక అణా.

ఆంధ్రపత్రిక

Founder
K. NAGESWARA RAO

ANDHRA PATRIKA DAILY

Editor
S. SAMBHU PRASAD

Vol. 26 } మద్రాసు 11-1-40 గురువారము MADRAS, THURSDAY JANUARY 11, 1940 { No. 247

నూతన సంవత్సర ప్రారంభమున
మచిలీపట్టణము
హిందుస్థాన్ మ్యూచుయల్
ఇన్సూరెన్స్ కంపెనీ, లిమిటెడ్.
దేశయిలకు నమస్కరించుచు యీ
అయిదవ సంవత్సరములోకూడ యథా
ప్రకారం తోడ్పడ ప్రార్థించుచున్నారు.

టెండరులు.

ఈ క్రింద వివరించిన పనికి సీల్డు టెండర్లు 1940-వ సం॥ జనవరి 30-వ తేది సాయంకాలము 5 గంటలవరకు ఆఫీసు ఉండే కాలములో జిల్లా బోర్డు యింజనీయరుగారిచే కాని, వారి వల్ల ఏర్పాటుచేయబడిన వారిచేగాని తీసికొనబడును. టెండరు ఫారములు, అందుకు సంబంధించిన డిజైన్లు టెండరు షెడ్యూల్సు, యితర డాక్యుమెంట్సు రు 15/- లు చెల్లించినచో జిల్లాబోర్డు యింజనీయరు ఆఫీసులో దొరకును.

పని వివరము

మండపేట కపిలేశ్వరపురము రోడ్డున మైలు 5-8 లో కోరంగి కాట్వాపైన వెదురుమూడి వద్ద 72 అడుగులు వెడల్పు కానాగల ఆర్. సి. సి. బాస్కెట్ గర్డరు వంతెన కట్టుటకు యెస్టిమేటు రూ. 39,800/-

కాకినాడ
జిల్లాబోర్డు ఇంజనీయరు ఆఫీసు.
4—1—1940 తేది

పి. యస్. బాల్యోజా,
జిల్లాబోర్డు ఇంజనీయరు,
తూర్పు గోదావరి
కాకినాడ.

ఫాన్సీ లివర్ రిస్టువాచ్ రు. 2-6-0

చిన్నసైజు. యంత్రములు బలిష్టమైనవి. సరియైన గంటలను చూపించును. 10 సం॥లు గ్యారంటీ. గుండని రకము, చదరము లేక రెక్టాంగులర్ ఖరీదు రు 2/10. మేలురకము రు 3/2. శ్రేష్ఠమైనది రు 3/8. బంగారు వర్ణముగలది రు 4. శ్రేష్ఠమైనది రు 4/4. బొమ్మలోవున్నమాదిరి లేడీవాచ్ రు 5/. రాళ్లతోకూడ రోల్డ్‌గోల్డ్‌వాచ్ రు 7/4 శ్రేష్ఠమైనది 10సం॥ గ్యారంటీ రు 12/-తపాలా ఖర్చు ప్రత్యేకము. జాబులు యింగ్లీషులో వ్రాయుడు. EASTERN TRADING COY. P. B. No. 12204, Calcutta (Sec. 5A)

పాలసుగంధి లేహ్యము

రక్తశుద్ధికి శ్రేష్ఠమయినది. సర్వ మేహము, మేహపొడలు, మచ్చలు, చర్మరోగములు, మలబద్ధము, కీళ్లనొప్పులు మొదలగు వానిని ఖండించుటలో అమోఘమయినది. 20 తులా డబ్బి రు 1-4-0 పోస్టేజి ప్రత్యేకము.

(కె) పి. సి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేదసమాజం - పెరిదేపి - పెద్దాపురం.

భగవద్గీత
(టీకాతాత్పర్య విశేషార్థ వివరణ సారాంశ సహితము)
ద్వితీయముద్రణము
శ్రీ కా. నాగేశ్వరరావుగారు
చిరకాలముక్రమించి, టీకా, తాత్పర్య విశేషార్థ వివరణ, సారాంశములను స్వయముగా, స్వోపజ్ఞముగా రచించియున్నారు. అందమైన గ్లేజు కాగితములమీద మచ్చుటగా ముద్రింపబడియున్నది. 550పుటల గ్రంథము. ఖద్దరుగుడ్డబైండు గీతాధ్యయనము చేయు వారికి మహోపకరమైన పుస్తకము.
వెల ఒకరూపాయ మాత్రమే.
కాపీలు మా ఏజెంట్లవద్ద దొరకును.
వలయువారు— మేనేజరు,
ఆంధ్ర గ్రంథమాల,
7, తంబుచెట్టివీధి, మద్రాసు

"భారత ప్లేట్"
14 & 18 క్యారెట్ కలరు సారి పిన్నులు



రోల్డుగోల్డు అని అమ్మే గిల్టువస్తువులను కొనిపోసపోద్దు.
భారత రోల్డు గోల్డు వర్క్సు,
దిలకలపూడి వారు, మదురవారు.

అమృతాంజనము వారి

RINGWORM OINTMENT — AMRUTANJAN — BOMBAY, MADRAS, CALCUTTA

తామర తైలము
తామర, తీట, ఏనుగుగజ్జి, శోథ, పొడలు మొదలగు వానిని రెండే పూతలతో నిర్మూలము చేసి చర్మమును శుభ్రపరచును.

పాకెట్ బాక్సు 40 నం॥

దంత మార్జము
పండ్లపోటును వోగొట్టి నోటి దుర్గంధమును పారదోలి పండ్లను శోభనుటకు బాగుగానుండును.
కనీ, 1 కి 0-2-0

TOOTH POWDER — AMRUTANJAN — BOMBAY, MADRAS, CALCUTTA

"నాకు తెలిసిన సబ్బులలో కెల్ల ఇదే మిక్కిలి శ్రేష్ఠమైనది"

అని
శ్రీమతి జయసేన్ గుప్తగారు
కలకత్తా నుండి వ్రాయుచున్నారు.

"ఇది శుద్ధ స్వదేశీ"

"చాలకాలము నుండి తాతావారి 501 స్పెషల్ సబ్బునే కొని విలువయైన వస్త్రములను ఇంటిలో నలువచేయుచున్నాను. ఇది వస్త్రములను తెల్లగా, కాంతివంతముగా చేయుటయే కాక వాటిని ఎక్కువ కాలము ఉపయోగకరముగ చేయును. నాకు తెలిసిన సబ్బులలో కెల్ల 501 స్పెషల్ మిక్కిలి శ్రేష్ఠమైనది. ఇంతే కాక, ఇది శుద్ధ స్వదేశీ సబ్బు."
(బెంగాలి భాషనుండి తర్జుమా చేయబడ్డది)
జయసేన్ గుప్త

ఈ సబ్బును మీ ఇంట మా ఖర్చుతో నుపయోగించి చూడుడు. ఈ ప్రకటనతో సహ ఒక అణాబిళ్లను పంపిన మాదిరి ప్యాకెట్టు నొకటి ఉచితముగా పంపెదము.
ది తాతాఆయిల్ మిల్స్ కంపెనీ, లిమిటెడ్.
డిపార్టుమెంటు (AN. 17)
పి. బి. బాక్స్, 68, బొంబాయి.

TATA — TOMCO

శుద్ధ స్వదేశీ—దీనియందు పన్నుల్రావ్వులేదు.

501
"స్పెషల్ సబ్బు"
తెల్లవస్త్రములను తెల్లగానుంచును.

తాతావారి ఉత్పత్తి
టాంకోసేల్స్ డిపార్టుమెంటు
19-ఏ, వాలియర్ వీధి, మద్రాసు.



విశ్వనాథ సత్యనారాయణగారు రచించిన ఈ ఉత్తమోత్తమ నవలను గ్రంథరూపంగా ప్రకటించినాము. అమ్మకమునకు సిద్ధముగా నున్నది. ఆశాభంగం చెందకుండా ప్రతులకు వెంటనే ఆర్డర్లు ఇచ్చుకోవడం మంచిది. వెల 8 అణాలు మాత్రము—తపాలాఖర్చు వేరు.

ఆంధ్రగ్రంథమాల : : తపాలాపెట్టె 212 : : మద్రాసు.

కాంగ్రెసు చరిత్ర

పట్టాభి శీతారామయ్యగారి యింగ్లీషు గ్రంథమునకు తెలుగు అనువాదము

ప్రతి 1 కి ధర రు. 2-8-0.

ఈ ప్రతులు ఆంధ్రపత్రిక ఏజెంట్లు అందరివద్దను దొరకును.

మేనేజరు:—ఆంధ్ర గ్రంథమాల, 7, తంబుచెట్టి వీధి, మద్రాసు

ఆంధ్రపత్రిక
విక్రమ సంవత్సరాది సంచిక

వ్యాసకర్తలకు విజ్ఞప్తి

ఎప్పటివలెనే విక్రమ సంవత్సరమునకు సంవత్సరాది సంచికను ప్రకటింప బోవుచున్నాము. అందు ఇదివరకువలెనే రాజకీయ, ఆర్థిక, పారిశ్రామిక, సాంఘిక, సారస్వత, చారిత్రకాది విషయములకు సంబంధించిన వ్యాసములు ప్రకటింపబడును.

నేడు ప్రజాజీవనములో ప్రాధాన్యము వహించుచున్న సాంఘిక, సాహిత్య, ఆర్థికాది సమస్యలను గురించి జనరంజకముగా వ్రాసిన వ్యాసములు కావలెను. ప్రతివ్యాసము నేటి జాతీయజీవనానికి సంబంధించినదై, ఆలోచనా మహితమయి ఉండవలెను. దానిలో నేటి జాతీయజీవనమూ, భావిసాంఘిక, ఆర్థికాది పునర్నిర్మాణవద్ధతులూ సూచితము లగుట మేలు.

ఆంధ్రదేశపు కోస్తావర్తకము, ఆంధ్రదేశ పారిశ్రామికాభివృద్ధి, నిరక్షరాస్యతను పోగొట్టుమార్గములు, విదేశములందలి వ్యావసాయిక విదానపద్ధతులు, ఆంధ్రదేశ వర్తకవ్యాపారము: ఎగుమతి దిగుమతులు, ఆంధ్రదేశోన్నతి—వీటిని గురించినట్టియు, మద్రాసు ఆంధ్రులదే యని నిర్ధరించనట్టియు ప్రత్యేక వ్యాసములు కావలెను.

భాషాభిమానులు దయయుంచి వెనుకటివలెనే అమూల్యములగు తమ వ్యాసములతో మా సంచిక నలంకరించి మా యుద్యమమునకు తోడ్పడప్రార్థితులు. వ్యాసములు 1940 ఫిబ్రవరి 10 వ తేదీలోపున మా కందునట్లు పంపవేడుచున్నాము.

యస్. శంభుప్రసాద్,
ఆంధ్రపత్రికా సంపాదకులు.

మరా:—ప్రతి వ్యాసముపైనను 'సంవత్సరాది సంచికకు' అని వ్రాసియుండగోరెదము. వ్యాసములు సాధ్యమయినంత సంగ్రహముగ నున్న మంచిది.

బోదజ్వరనివారిణి (రిజిష్టర్డు)
(FILARIAL CURE)
(ఈ జ్వరరోగులకు కాళ్లుగాని, చేతులుగాని వాచుట, అండములు వృద్ధియగుట, గజ్జలలో బిళ్లలుకట్టుట మొదలయిన లక్షణములు కలిగియుండును.)
ఈ ఔషధము సేవించినచో సకలవిధములయిన బోదజ్వరములు (Filarial Fevers) అమోఘముగా నివారణ మగును. అనేకమంది ఇంగ్లీషు డాక్టర్లచే కుదర్చబడని జ్వరములు మామందు సేవించుటచే పూర్తిగా కుదిరెను. ఎంతకాలమునుంచి వున్న జ్వరమైనను యీ బోదజ్వరనివారిణి (Filarial Cure) వాడినచో తప్పక నివారించి తిరిగి యీ జ్వర మెన్నడు రాదని ఘంటాపదముగ చెప్పుట కెంతయో సంతసించుచున్నాము. ఈ బోదజ్వరములచే అనేకులు పడుబాధ అనితము. దీనినుండి తప్పించుకొని సుఖపడుట కిదియే బ్రహ్మస్త్రమని చెప్పుటకు సందియములేదు. అనేకులు దీనిని సేవించి సుఖపడిరి.
20 రోజులకు మందు రు 3-0-0
40 రోజులకు మందు రు 5-0-0
ధన్వంతరీ ఔషధాలయం, కాకినాడ.

శ్రీపండితారాధ్యచరిత్ర
(శైవమత ప్రతిపాదకమగు ద్విపదకావ్యము)
పాల్కురికి సోమనారాధ్యకవి రచితము

ప్రాచీన ముద్రితాముద్రిత పుస్తకములను సమగ్రముగ పరిశీలించి, లేఖక ప్రమాదాదిదోషరహితముగా సంస్కరించి, చక్కని పాఠములను సమకూర్చి, అనేక పాఠభేదములతో సహా ప్రకటించియున్నాము. డా॥ చిలుకూరి నారాయణరావుగారు అనేకదినములు పాటుపడి దీని నిట్లు సంస్కరించినారు. క్రొనుసైజున పెద్దయక్షరములతో గ్లేజుకాగితములపై ముద్దుగ ముద్రింపబడినది. దీక్షా, పురాతన, వాద, మహిమ, పర్వతములను పంచ ప్రకరణములును ఒకే సంపుటమున గలవు. శ్రీ నారాయణరావుగారు రచించిన అమూల్యమైన పెద్దపీఠికకూడగలదు. ఇంత నిర్దుష్టముగ నీ గ్రంథము నిదివరకెవ్వరును ప్రకటించలేదు. చక్కనిబైండు. వెల రూ. 5-0-0
వి. పి. ఖర్చులు 1-4-0 రైల్వేస్టేషనుమీదుగలవారికి ఖర్చుతగ్గును.
ఆంధ్ర గ్రంథమాల, తపాలాపెట్టె నెం. 212 మదరాసు.

టెండరులు.

రు 50,000 ఖరీదు పాకీపరివాండ్ర కాలనీ నిర్మాణమునకు సీల్డు టెండర్లు గుంటూరు మునిసిపలు కమీషనరుచే 20-1-40 తేది మధ్యాహ్నము 3-30 గంటలవరకు తీసుకొనబడును. మునిసిపలు ట్రెజరీలో రు 2/- చెల్లించి, టెండరు ఫారములను మునిసిపలు ఇంజనీరు నుండి బడయవచ్చును. పూర్తి వివరములను ఆఫీసు కాలమున మునిసిపలు ఇంజనీరు నడిగి తెలుసుకొన వచ్చును.

(సం) కె. రామకృష్ణయ్య చౌదరి,
కమీషనరు.
మునిసిపలు ఆఫీసు, గుంటూరు.

మద్రాస్ స్మాల్ కాజెస్ కోర్టు

దావా నెం. 10834 ఆఫ్ 1939

వాదులు:— సింగర్ స్యూయింగు మెషీన్ కంపెనీ, మదరాసు.

Vs

ప్రతివాదులు:-1. భావన వెంకన్న, 2. మునిడి నారాయణమూర్తి, 3. పువులూరి సత్యం.

బాదుగకు యొసంగబడిన మెషీన్ వాపసు కోరుటకు లేక దాని ఖరీదు మరియు బాదుగ మొత్తములో నిల్వయున్న మొత్తము చెల్లింపవలెనని కోరుటకు ఉద్దేశించిన పై దావా మూడవ న్యాయమూర్తి సమక్షమున విచారణకై 28-1-40 తేది ఉదయము 11 గంటలకు వాయిదా వేయబడినదని ప్రతివాదుల కిందుమూలమున తెలియజేయడమైనది. ఆనాడు ప్రతివాదులు కోర్టుకు హాజరు కాని పక్షమున వారి పరోక్షముననే దావా విచారింపబడును.

యన్. ఆర్. శేషఅయ్యరు,
వాది తరపు అడ్వకేటు.

శ్రీ దుర్గాకళామందిరము,
9-1-40 మంగళవారము
మొదలు

కమలా మూవీటోన్‌వారి టాకీ ఫిల్ము
మోహినీమంత్రం
CITY of SILENCE
శ్యామ, హీరాలాలు, కన్‌వార్, ఉష, ప్రేమ వగైరా నటించిరి.

రాబోవు తెలుగు టాకీ :—
కుబేరాపిక్చర్సువారి బ్రహ్మాండమైన ఫిల్ము
మైరావణ
విడుదలకై ఎదురుచూడుడు.

కావలెను.

పట్టుబట్టలు, చీరెలు అమ్ముటకు రు 100 లు జీతముమీద ఏజెంటులు కావలెను. ప్రయాణ ఖర్చులు వేరేయివ్వబడును. సెక్యూరిటీ అడ్వాన్సు కట్టవలసిన అవసరము లేదు. కోరినచో ఉచితముగా వివరములు, శాంపిల్సు పంపబడును.
Alfred Palace, Ludhiana.



WANTED AGENTS
SALARY Rs. 100. ALLOWANCE Rs. 50
ANNUAL BONUS Rs. 500
TERMS SAMPLES FREE
NATIONALS LIMITED
WOOLLEN & SILK MILLS
ESTD. 1908. MAIN BAZAR LUDHIANA

వెంట్రుకలు తెల్లబడనీయకుడు
రంగుపేయుటవలనకాదు. నా "బిరేంద్ర మోహిని సెంటెడ్ హైర్ ఆయిల్" వాడి 60 సం॥ల వరకు వెంట్రుకలు తెల్లబడకుండునటుల చేసుకొనుడు. కొద్దిగా వెరసిన రూ 2/- సీసాను, కొంచెము ఎక్కువగా వెరసిన రూ 3/4 సీసాను, ఇంచుమించుగా అంతా వెరసిన రూ 4/8 సీసాను వాడుడు. గుణములేకుండిన ఖరీదుకు రెట్టింపుగా వాపసు చేయబడును.
End Grey Hair Store,
P. O. Katrisarai, (Gaya).

ఆంధ్ర దినపత్రిక చందా

6 నెలలకు	...	రు. 12-0-0
12 నెలలకు	...	రు. 24-0-0

ఆంధ్ర వారపత్రిక

సం. చందా	రూ. 4-0-0

సంవత్సరమునకు తక్కువ చందాకు పంపబడదు.

ఆంధ్రపత్రికా కార్యాలయము,
నెం. 7, తంబుచెట్టివీధి, మద్రాసు.

శ్రీ సుభాష్ బాబు

రాజమహేంద్రవరంలో సన్మానం

(స్వ. వి. లేఖిని)

రాజమహేంద్రవరము, జనవరి 9:— నిన్న సాయంకాలము మెయిలులో సుభాష్ బాబు కలకత్తా నుండి విచ్చేసెను. గోదావరి స్టేషనువద్ద స్వాగత సమావేశము జరుగబడెను. స్టేషనువద్ద నుండి గొప్పయూరేగింపుతో సుభాష్ బాబును పాండ్రపాకకు తీసికొనివచ్చిరి. అచ్చట సుమారు పదివేలమంది బోసుగారి ఉపన్యాసమును వినుటకై చేరియుండిరి. ఈ సభకు శ్రీ దేవత శ్రీరామమూర్తి బి. ఏ., యం. యల్. సి. గారు అధ్యక్షత వహించిరి.

రాజమహేంద్రవరము మునిసిపల్ సంఘ పక్షమున, రాజమహేంద్రవరం ప్రజల పక్షమున, రాజమహేంద్రవరం యువజనపక్షమున, భవిశ్యేశ్వరము కాకింగు వర్కర్సు యూనియను పక్షమున, భవిశ్యేశ్వరము పంటు వర్కర్సు పక్షమున, తూర్పు గోదావరిజిల్లా మోటారు వర్కర్సు యూనియను పక్షమున రాజమహేంద్రవరం మునిసిపల్ ఎలిమెంటరీ స్కూల్ టీచర్ల యూనియన్ పక్షమున, రాజమండ్రి జస్టిస్ పార్టీ యువుల యూనియను పక్షమున, రాజమండ్రి రయిల్వేవర్కర్సులయూనియను పక్షమున శ్రీసుభాష్ బాబుగారికి స్వాగత పత్రము లూదంగబడెను. రాజమహేంద్రవర పౌరులస్వాగతపత్రమును శ్రీ దేవరి సుబ్బారావు బి. ఏ. బి. యల్. గారు చదివిరి. పురపాలక సంఘమువారి ఇంగ్లీషుస్వాగతపత్రమును కాంగ్రెసు మునిసిపల్ పార్టీ కార్యదర్శి యగు శ్రీ వసా జేటి మునెయ్య బి. ఏ. బి. యల్. గారును, తెలుగు స్వాగత పత్రమును మునిసిపల్ సంఘమువారి తీర్మానానుసారముగ శ్రీ రంధి అప్పలస్వామి గారును చదివిరి.

స్వాగతపత్రములకు జవాబుచెప్పుచు తాము కాంగ్రెసు అధ్యక్షపదవికి రాజీనామా నిచ్చుటకు గల కారణములను తెల్పిరి. ఆల్ ఇండియా ఫార్వర్డ్బ్లాకును స్థాపించుటకు గల కారణములను నుడివిరి.

కాంగ్రెసు మంత్రుల రాజీనామాను గురించి మాట్లాడుచు ఏమి చేసినప్పటికి లేకుండా వారు వెళ్లిపోవుట ఏమియు బాగులేదనిరి. మంత్రివరులకు రాజీనామా యివ్వకుండ, కాంగ్రెసు వర్కింగు కమిటీవారి ఆజ్ఞలను మన్నించునను, బ్రిటిషు దొరతనమువారి ఆజ్ఞలను ధిక్కరించుచు మంత్రులు మంత్రిపదవులలో నుండిన బాగుండెడిదనియు, యిట్టి పరిస్థితు లేర్పడుటవలన మంత్రులను పదవినుండి తొలగించుట కాని, వెఱ సాలలకు పంపవలసిన అగత్యము కాని బ్రిటిషు దొరతనమువారికి ఏర్పడియుండెడి దనియు, అందువలన దేశములో మంచి ప్రబోధము కలిగియుండెడిదనియు; అట్టి అవకాశమును నాయకులు వదులుకొనిరనియు నుడివిరి.

దేశము సత్యాగ్రహసమరమునకు సిద్ధముగా లేదను విషయమై ముచ్చటించుచు సత్యాగ్రహ సమరమును ప్రారంభింపకుండుటకు పెద్దలు చెప్పు కారణములను తెల్పిరి.

కాంగ్రెసు కమిటీవారి ప్రజాప్రతినిధిపరిషత్తును గురించి మాట్లాడుచు బ్రిటిషుదొరతనము వారి యాజమాన్యమున ఏర్పడు ప్రజాప్రతినిధి పరిషత్తు, వివిధసంఘములు వేరువేరు నియోజకవర్గము లున్నప్పుడు, దేశమునకు నష్టముచేయునే కాని, ప్రజల కెంతమాత్రము లాభము చేకూర్చలేదని నుడివిరి. అట్టిపథి భగ్నము ననిరి. బ్రిటిషువారి అధికారము అంగుళాల ఎక్కువగ ననిరి.

ఉపన్యాసమును ముగించుచు కాంగ్రెసు వర్కింగుకమిటీవారిని నలభైకొలది ఆలోచనలో మునిగియుండవద్దనియు, కార్యరంగమునకు దిగుమనియు కోరిరి. ఈవిషయము కాంగ్రెసు వర్కింగుకమిటీవారు, పెద్దల శ్రద్ధ వహించనిచో యువకులే సత్యాగ్రహసమరమును ప్రారంభింపవలసివచ్చునని.. పెద్దలు, వర్కింగు కమిటీవారు యూరకున్నచో యువకులే శాంతి సమరమును ప్రారంభింతురని.

జనవరి 26 వ తేదీని సంపూర్ణ స్వాతంత్ర్య దినమును జయప్రదముగా జరుపుమని ఎల్లరను హెచ్చరించిరి.

శ్రీ పద్దూరి అన్నపూర్ణయ్యగారు శ్రీ బోసుగారిఉపన్యాసమును తెలుగులోనికి భాషాంతరీకరించిరి.

శ్రీ బోసుగారికి శ్రీ కె. వి. రత్నం అందుకం పెనీవారు వారిచే తయారుచేయబడిన పొగాకు పెన్నులు బహుమతి గా నిచ్చిరి.

శ్రీ బోసుగారి గౌరవార్థము సన్న స్థానిక కళ్యాణమండపములో తెలుగు వారపత్రిక ప్రత్యేకసంచికను ప్రచురించెను.

* * *

శ్రీసుభాషబోసుగారి రాక

విజయనగరం, జనవరి 9:— నిన్నటిదినం కలకత్తా మెయిలులో శ్రీసుభాష చంద్రబోసుగారు ఏలూరు వెళుచుండగా బెజ్వాడ స్టేషనువారు స్వాగతపత్రము సమర్పించిరి. చాలమంది విద్యార్థులు స్టేషనుకు వచ్చి స్వాగతమిచ్చిరి. అందుకు బోసుగారు ప్రత్యుత్తరమిచ్చుచు ఫార్వర్డ్బ్లాకు ఆశయముల దెల్పిరి.

* * *

పాలకొండ, జనవరి 9:— ఏలూరులో జరుపబడు పాలికేకలు సభరద్దు కావలెనన్నకు ప్రయాణముచేయుచున్న శ్రీ సుభాషుచంద్రబోసుగారు నిన్నటి ఉదయము

బల్లారిలో కవివార మహోత్సవములు

శ్రీ కృష్ణదేవరాయ దినాచరణ

జనమంచి శేషాద్రిశర్మగారి ఉపన్యాసము

బల్లారి, జనవరి 7:— స్థానిక పురపాలకోన్నత పాఠశాల పారమ్య సంఘ యువజన్యాసమును, ఏటేటా జరుపు సుమారు పదిరోజులుండి బోసుగారి ఉపన్యాసమును వినుటకై చేరియుండిరి. ఈ సభకు శ్రీ దేవత శ్రీరామమూర్తి బి. ఏ., యం. యల్. సి. గారు అధ్యక్షత వహించిరి.

రాజమహేంద్రవరము మునిసిపల్ సంఘ పక్షమున, రాజమహేంద్రవరం ప్రజల పక్షమున, రాజమహేంద్రవరం యువజనపక్షమున, భవిశ్యేశ్వరము కాకింగు వర్కర్సు యూనియను పక్షమున, భవిశ్యేశ్వరము పంటు వర్కర్సు పక్షమున, తూర్పు గోదావరిజిల్లా మోటారు వర్కర్సు యూనియను పక్షమున రాజమహేంద్రవరం మునిసిపల్ ఎలిమెంటరీ స్కూల్ టీచర్ల యూనియన్ పక్షమున, రాజమండ్రి జస్టిస్ పార్టీ యువుల యూనియను పక్షమున, రాజమండ్రి రయిల్వేవర్కర్సులయూనియను పక్షమున శ్రీసుభాష్ బాబుగారికి స్వాగత పత్రము లూదంగబడెను. రాజమహేంద్రవర పౌరులస్వాగతపత్రమును శ్రీ దేవరి సుబ్బారావు బి. ఏ. బి. యల్. గారు చదివిరి. పురపాలక సంఘమువారి ఇంగ్లీషుస్వాగతపత్రమును కాంగ్రెసు మునిసిపల్ పార్టీ కార్యదర్శి యగు శ్రీ వసా జేటి మునెయ్య బి. ఏ. బి. యల్. గారును, తెలుగు స్వాగత పత్రమును మునిసిపల్ సంఘమువారి తీర్మానానుసారముగ శ్రీ రంధి అప్పలస్వామి గారును చదివిరి.

స్వాగతపత్రములకు జవాబుచెప్పుచు తాము కాంగ్రెసు అధ్యక్షపదవికి రాజీనామా నిచ్చుటకు గల కారణములను తెల్పిరి. ఆల్ ఇండియా ఫార్వర్డ్బ్లాకును స్థాపించుటకు గల కారణములను నుడివిరి.

కాంగ్రెసు మంత్రుల రాజీనామాను గురించి మాట్లాడుచు ఏమి చేసినప్పటికి లేకుండా వారు వెళ్లిపోవుట ఏమియు బాగులేదనిరి. మంత్రివరులకు రాజీనామా యివ్వకుండ, కాంగ్రెసు వర్కింగుకమిటీవారి ఆజ్ఞలను మన్నించునను, బ్రిటిషు దొరతనమువారి ఆజ్ఞలను ధిక్కరించుచు మంత్రులు మంత్రిపదవులలో నుండిన బాగుండెడిదనియు, యిట్టి పరిస్థితు లేర్పడుటవలన మంత్రులను పదవినుండి తొలగించుట కాని, వెఱ సాలలకు పంపవలసిన అగత్యము కాని బ్రిటిషు దొరతనమువారికి ఏర్పడియుండెడి దనియు, అందువలన దేశములో మంచి ప్రబోధము కలిగియుండెడిదనియు; అట్టి అవకాశమును నాయకులు వదులుకొనిరనియు నుడివిరి.

దేశము సత్యాగ్రహసమరమునకు సిద్ధముగా లేదను విషయమై ముచ్చటించుచు సత్యాగ్రహ సమరమును ప్రారంభింపకుండుటకు పెద్దలు చెప్పు కారణములను తెల్పిరి.

కాంగ్రెసు కమిటీవారి ప్రజాప్రతినిధిపరిషత్తును గురించి మాట్లాడుచు బ్రిటిషుదొరతనము వారి యాజమాన్యమున ఏర్పడు ప్రజాప్రతినిధి పరిషత్తు, వివిధసంఘములు వేరువేరు నియోజకవర్గము లున్నప్పుడు, దేశమునకు నష్టముచేయునే కాని, ప్రజల కెంతమాత్రము లాభము చేకూర్చలేదని నుడివిరి. అట్టిపథి భగ్నము ననిరి. బ్రిటిషువారి అధికారము అంగుళాల ఎక్కువగ ననిరి.

ఉపన్యాసమును ముగించుచు కాంగ్రెసు వర్కింగుకమిటీవారిని నలభైకొలది ఆలోచనలో మునిగియుండవద్దనియు, కార్యరంగమునకు దిగుమనియు కోరిరి. ఈవిషయము కాంగ్రెసు వర్కింగుకమిటీవారు, పెద్దల శ్రద్ధ వహించనిచో యువకులే సత్యాగ్రహసమరమును ప్రారంభింపవలసివచ్చునని.. పెద్దలు, వర్కింగు కమిటీవారు యూరకున్నచో యువకులే శాంతి సమరమును ప్రారంభింతురని.

జనవరి 26 వ తేదీని సంపూర్ణ స్వాతంత్ర్య దినమును జయప్రదముగా జరుపుమని ఎల్లరను హెచ్చరించిరి.

శ్రీ పద్దూరి అన్నపూర్ణయ్యగారు శ్రీ బోసుగారిఉపన్యాసమును తెలుగులోనికి భాషాంతరీకరించిరి.

శ్రీ బోసుగారికి శ్రీ కె. వి. రత్నం అందుకం పెనీవారు వారిచే తయారుచేయబడిన పొగాకు పెన్నులు బహుమతి గా నిచ్చిరి.

శ్రీ బోసుగారి గౌరవార్థము సన్న స్థానిక కళ్యాణమండపములో తెలుగు వారపత్రిక ప్రత్యేకసంచికను ప్రచురించెను.

* * *

శ్రీసుభాషబోసుగారి రాక

విజయనగరం, జనవరి 9:— నిన్నటిదినం కలకత్తా మెయిలులో శ్రీసుభాష చంద్రబోసుగారు ఏలూరు వెళుచుండగా బెజ్వాడ స్టేషనువారు స్వాగతపత్రము సమర్పించిరి. చాలమంది విద్యార్థులు స్టేషనుకు వచ్చి స్వాగతమిచ్చిరి. అందుకు బోసుగారు ప్రత్యుత్తరమిచ్చుచు ఫార్వర్డ్బ్లాకు ఆశయముల దెల్పిరి.

* * *

పాలకొండ, జనవరి 9:— ఏలూరులో జరుపబడు పాలికేకలు సభరద్దు కావలెనన్నకు ప్రయాణముచేయుచున్న శ్రీ సుభాషుచంద్రబోసుగారు నిన్నటి ఉదయము

స్వాతంత్ర్యదినసభ

కొత్త ప్రమాణం

పాట్నా, జనవరి 9:— ఈ నెల 26 వ తేదీని బీహారులో ప్రతిగ్రామంలోను పట్టణములోను నగరంలోనూ జాతీయ స్వాతంత్ర్యదినసభలను చేసి కాంగ్రెసువారందరూ ఆ భేలలో కొత్తప్రమాణమును ముఖ్యముగా చెయ్యవలెను అన్నిభేదాలమీద కాంగ్రెసు జెండాలను యెత్తవలెను. పదేళ్లనుంచి ప్రతిసంవత్సరం మహాత్ముని నాయకత్వంక్రింద కాంగ్రెసువారందరూ స్వాతంత్ర్యదిన ప్రమాణమును జరుపుచున్నారు. మనకు గాంధిమహాత్ముడే నాయకుడని యిపుడు మళ్లీ కాంగ్రెసువారు ప్రకటించారు." అని బీహారు రాష్ట్రీయ కాంగ్రెసు సంఘ కార్యదర్శి ప్రకటించాడు. (అ. ప్రె)

అనుగ్రహనారాయణసింహంగారు బహిరంగసభలో నుపన్యసించుట

పాట్నా, జనవరి 9:— ఈనాళ చాంపరాను జిల్లాలో మోతీహారీలో జరిగిన బహిరంగసభలో మాజీ కాంగ్రెసు మంత్రి అనుగ్రహ నారాయణసింహగారు ఉపన్యసించారు.

"20 యేళ్ల క్రితం స్వరాజ్యమును గురించి ధైర్యంగా మాట్లాడి గలిగినవారు పాట్నానగరంలో రిసరు కొరకడం చాలా కష్టంగావుండేది అప్పుడు 6 మంది హోము రూలు లీగులో సభ్యులుగా చేరారు. అపుడు తోటల యజమానుల అధికారంక్రింద రైతులు చాలా కష్టాలు అనుభవించారు. అప్పుడే గాంధిమహాత్ముడు ఇండియాలో మొదటివారి సత్యాగ్రహమును జరిపించాడు. అది యీ చాంపరాను జిల్లాలోనే జరిగింది. గత 20 యేళ్లలోను పెక్కుమంది కాంగ్రెసులో చేరి సత్యాగ్రహంలో పాల్గొని అనేక కష్టాలను అనుభవించారు. స్వరాజ్యం ఒకరిస్తే వచ్చేది కాదు. బ్రిటను దేశంవారుకూడా చాలా కష్టాలు అనుభవించిన తరువాతనే వారికి స్వాతంత్ర్యం వచ్చింది. 25 యేళ్ల క్రితం స్వాతంత్ర్యం కోసం బ్రిటనులో 20 లక్షలమంది తమ ప్రాణాలనర్పించారు.

కాంగ్రెసులోని స్వార్థపరుల్వం చాలా అధికమయింది. సత్యమును అహింసను చాలామంది పూర్తిగా వదిలేసుకున్నారు. గాంధిమహాత్ము ఆజ్ఞప్రకారం ప్రజలందరు పనిచేస్తేగాని స్వరాజ్యం రాదు." అని అనుగ్రహనారాయణసింహగారు చెప్పారు. (అ. ప్రె.)

ప్రతికూలప్రచారం

పాట్నా, జనవరి 9:— పాట్నాపట్టణ ఫార్వర్డుబ్లాకువారిసభ కడన జరిగింది. స్వాతంత్ర్యదిన ప్రమాణంలో కొత్తగా చేర్పబడిన మరకలను నిర్దుష్టపరుచుకోకపోతే ప్రమాణమును చెయ్యరాదని మేము ప్రచారంచేస్తాం అని సభవారు బీహారు రాష్ట్రీయ కాంగ్రెసు కార్యదర్శికి తెలియజేశారు. పరిపూర్ణానందు ఫార్వర్డుబ్లాకువారుకూడా స్వాతంత్ర్యదినప్రమాణంలో కొత్తమరకలు వచ్చినవి చాలు

సంపూర్ణానందుగారి ప్రకటన

"స్వాతంత్ర్యదిన ప్రమాణములో యీ సంవత్సరం కొత్తగా చేర్పబడిన మరకలను దేశంలో చాలామంది నిరసించారు. వారితో నేనుకూడా పూర్తిగా యేకీభవిస్తున్నాను. గ్రామ గృహపరిశ్రమలకేగాని మిల్లు పరిశ్రమలకు గాని అభివృద్ధినొందించుకూడదనే సిద్ధాంతమును సోషలిస్టులెవరూ అంగీకరించరు. అది కాంగ్రెసు కార్యసంఘం వారి ఉద్దేశంకాదని జవహర్‌లాలు గారి మధ్యనే నాతో చెప్పారు. స్వాతంత్ర్యదిన ప్రమాణం చాలా పవిత్రమయినది. మతరంగానుమాత్రమే కాకుండా ముందు పుట్టబోయే తరాలవారుకూడా దానిని భక్తిశ్రద్ధలతో నెరవేర్చవలసివుంటుంది. ఇంతవరకు వ్రాయబడ్డ స్వాతంత్ర్యప్రమాణం మిక్కిలి శ్రేష్ఠమయినది. అది అన్నిదేశాల వారి వల్లనూ కూడా గౌరవించ బడదగినది. దాని పవిత్రత స్థిరంగావుండాలంటే దానిలో యెవరూ యెప్పుడూ యేవిధమైన మార్పునూ చెయ్యగూడదు. అసలు ప్రమాణం 1930 లోనే వ్రాయబడింది. దానిలోకూడా లోపాలున్నాయి కాని ప్రతిసంవత్సరం వేలకొలది ప్రజలు ఆ ప్రమాణమునే చేస్తున్నారు. అటుతరువాత రెండుసారులు సత్యాగ్రహం కూడా జరిగింది గనక దానిని మార్చగూడదు. అవసరమైతే ప్రత్యేకంగా మరి యొక ప్రమాణమునుకూడా నిర్ణయించవచ్చును. మామూలుప్రమాణమును మొదట చేసి తరువాత రెండవ ప్రమాణమును ప్రత్యేకంగా చెయ్యవలెను లేదా దానిని మరువాడు చెయ్యవలెను. ఈ సంవత్సరం తీసివేసి ఆలోచించడానికి వ్యవధి లేదుగాని యిటుపైన శాశ్వతమైన ఒక ప్రమాణమునుగురించి అందరూ శ్రద్ధగా ఆలోచించాలి" అని సంపూర్ణానంద్ గారు ప్రకటించారు. (అ. ప్రె)

మైకా ఎగుమతుల నిషేధము

ప్రొత్తూరి, జనవరి 9:— తుపాకులు తయారుచేయు దేశములకు తిప్పు మైకా ఎగుమతిచేయరాదని ఇండియా ప్రభుత్వవారు నిషేధించుచున్నారు. (అ. ప్రె)

యుద్ధసన్నాహములు

న్యూఢిల్లీ, జనవరి 9:— రాజప్రతినిధి లార్డులిన్లిత్గో [illegible] 10 కేసు రూపాయలు [illegible] 10 కేసు యిచ్చినారు. (అ. ప్రె.)

గాంధిమహాత్ముడు

పండిత కాశీ కృష్ణాచారిగారి లేఖ

మచిలీపట్టణం, జనవరి 8:— దేశంలో కాంగ్రెసుకు వున్నంతమంది సభ్యులు మరేరాజకీయపక్షానికి లేరుకూడ నిజమేగాని ముస్లిం లీగు, హిందూమహాసభ, సనాతనధర్మసభ, యూరోపియను సంఘం మొదలైన సంఘాలవారున్నూ సంస్థానాధిపతులున్నూ భారతీయుల కందరికీ కాంగ్రెసు వర్కర్సే ప్రతినిధి అని అంగీకరించవలసిందే. ఈ సంఘాలన్నీ కాంగ్రెసులో చేరడానికి అనుకూలమైన పరిస్థితులను కాంగ్రెసువారు కలిగించవలెను. లేకపోతే కాంగ్రెసువారు పరిహాసపాత్రులవుతారు. 1. మత సాంఘికవిషయాలను గురించి శాసనాలను చెయ్యగూడదు. 2. పెంటరులో జాతీయప్రభుత్వమును యేర్పరచవలెను. రాష్ట్రాలలో మిశ్రమ మంత్రివర్గాల నేర్పరచవలెను. వీటిలో ముఖ్యపార్టీల జనసంఖ్యలనుబట్టి వారికి ప్రాతినిధ్యం వుండవలెను. వీటి కన్నిటికీ మార్గదర్శకంగా వర్ణజాతీయ పార్లమెంటరీసంఘం వుండాలి. మంత్రులలో అభిప్రాయభేదాలు కలిగినే ప్రజలవోట్లను బట్టి వాటిని పరిష్కరించవలెను. ఈలాగు జరిగినే వివిధపార్టీల ప్రతినిధులతో కూడిన ప్రజాపరిపాలనం దేశంలో కొనసాగుతుంది. సంస్థానాల విషయంలో సంస్థానాధిపతులతో సంధిగా రాయబారాలను జరపాలిగాని ప్రజలతో కాదు. భారత కాంగ్రెసు కార్యసంఘంలో మిక్కిలి సమర్థులైనవారు సభ్యులుగా వుండాలి. రాజప్రతినిధి గవర్నరులు మొదలైన పదవులకు సంస్థానాధిపతులనే నియమిస్తూవుండాలని బ్రిటను దొరతనంవారిని కోరాలి. భారత ప్రభుత్వమంతా భారతీయులవల్లనే జరుపబడవలెను. సంస్థానాధిపతులుకూడా భారతీయులే గనక సంస్థానాలప్రజలున్నూ బ్రిటిషిండియా ప్రజలున్నూకూడా వారిపట్ల సౌజన్యమును చెల్లజేయుచుండాలి. సంస్థానాధిపతులలో ప్రజాస్వామిక భావాలు వృద్ధికాకుండేలాగు చెయ్యగలిగి బ్రిటిషు ఇండియాకు సంస్థానాలకు అభివృద్ధికలుగుచున్న పరస్పర సంబంధం ముఖ్యముగా భారతులలో ఏర్పడవలెను. భారతకాంగ్రెసు మహాసభకు వర్ణసంస్థాధిపతిని అధ్యక్షునిగా ఎన్నుకోవాలి. కాంగ్రెసువారిలాగు చేస్తే దొరతనంవారు సంస్థానాధిపతులను రాజప్రతినిధి పదవులకున్ను గవర్నరుపదవులకున్ను నియమిస్తారు. ఇండియా కేంద్రప్రభుత్వంలోనూ రాష్ట్రప్రభుత్వంలోనూ భారతీయులతో తాము సహకరించుటకు అంగీకరించేరకు వారు సమానహక్కులను కోరడానికి వీల్లేదు. తాము భారతీయులంటే అధికులు మనే భావమును పూర్తిగా వదలుకోవాలి. అప్పుడు వారికికూడా సమానహక్కులు కలుగుతాయి అని భారతసచివాలయసభ్యులు కాశీకృష్ణాచార్యులవారు యీనాళ గాంధిమహాత్మునకు వ్రాశారు. (అ. ప్రె.)

రాంఘరు కాంగ్రెసుసభ ప్రతినిధుల ఎన్నికలు

లక్నో నగరానికి నలుగురు ప్రతినిధులు

లక్నో, జనవరి 9:— రాంఘరు కాంగ్రెసు మహాసభకు లక్నో నగరంనుండి నీ కంటోన్మెంటు నుంచి నీ నలుగురు ప్రతినిధులను ఎన్నుకోవలసి వుంది. ఈ నెల 28 వ తేదీని ఎన్నికలు జరుగుతాయి అని లక్నో నగర కాంగ్రెసు సంఘ కార్యదర్శి ప్రకటించాడు.

నాగపూరు రాష్ట్రంనుంచి ప్రతినిధుల ఎన్నికలు

నాగపూరు రాష్ట్రంనుంచి 31 మంది ప్రతినిధులను ఎన్నుకోవలసి వుంది. 81 మంది అభ్యర్థులు గా నిలిచారు. వీరిలో పదిమంది పోటీ లేకుండా ఎన్నుకో బడ్డారు. నాగపూరు నగరంలో మూడు స్థానాలకు 14 మంది అభ్యర్థులుగా నిలిచారు. వార్ధాలో 2 స్థానాలకు నేటు జమునాలాలు బజాజు గారున్నూ మరి 5 గురున్నూ అభ్యర్థులుగా నిలిచారు. (అ. ప్రె)

పనిచాలించుకొన్న కాంగ్రెసువారు

బీహారుప్రభుత్వపు నిర్ణయం

పాట్నా, జనవరి 9:— శాసనోల్లంఘన సమయంలో ప్రభుత్వోద్యోగములనుండి విరమించినవారు అర్జీలు పెట్టుకొనవలెనని బీహారు కాంగ్రెసుప్రభుత్వవారు తీర్మానించిరి కాని ఆ అర్జీలపై ఎట్టివర్యతీసుకొనకముందే రాజీనామా ఇవ్వబడినట్లయినది. అర్జీదారులకు గ్రాట్యుయిటీ లిచ్చుటకు ప్రస్తుత బీహారు ప్రభుత్వంవారు నిశ్చయించి అట్లుచేయుచున్నారని తెలియుచున్నది. (అ. ప్రె.)

కరాచీలో కాంగ్రెసువలంటీరుదళం

కరాచీ, జనవరి 9:— కరాచీలో [illegible] సిద్ధపరచడానికి రాష్ట్రీయ కాంగ్రెసు [illegible] ఖరుసుంచి [illegible] పొందు [illegible] టీ [illegible]

బొంబాయిలో రాజప్రతినిధి

బొంబాయి, జనవరి 9:— వినూనెనులను విధ్వంసము చేయుటకు యేర్పరుపబడిన ఫిరంగుల నుండి పైనికులు తుపాకులు కాల్చుచుండగా నేడు రాజప్రతినిధి దంపతులును, వారిపుత్రికయు, బొంబాయి గవర్నరు దంపతులును వీక్షించిరి. లిన్‌లిత్‌గో ప్రభువు బరోడావృద్ధనుపాలనకు సంబంధించి దర్శనమిచ్చెను. బొంబాయి గవర్నరు దంపతులు ప్రభుత్వభవనములో కొద్దినుండికి విందు చేసిరి. విల్లింగ్డన్ స్పోర్టు క్లబ్బులో గవర్నరు చేసిన విందుకు రాజప్రతినిధి దంపతులు హాజరైరి. (అ. ప్రె)

రాజప్రతినిధి మ॥ రా॥ గవర్నరు ఉత్తర ప్రత్యుత్తరములు

బొంబాయి, జనవరి 9:— మ॥ రా॥ తమకు చేసిన సత్కారమునకు కృతజ్ఞత తెలుపుచు రాజప్రతినిధి మ॥రా॥ గవర్నరుకు తంతివార్త పంపినారు. తాము మధ్యరాష్ట్రములు నుండి త్వరత్వరగా వచ్చివేయవలసివచ్చినందుకు ఆయన సంతాపము తెలిపినాడు. రాజప్రతినిధివార్తకు కృతజ్ఞత తెలుపుచు మ॥ రా॥ గవర్నరుప్రత్యుత్తరముపంపియున్నాడు. (అ.ప్రె)

వార్ధా, చాందాజిల్లాలకు సహాయము

నాగపూరు, జనవరి 9:— వార్ధా, చాందాజిల్లాలలో ప్రజలకు కలిగిన నష్టమును తొలగించుటకు ప్రభుత్వము వారు 14294 రూపాయలు చీఫ్ ఇంజనీరుపరము గావించిరి (అ. ప్రె)

లివర్ రిస్టువాచ్ రు 2-8-0



10 సం॥ గ్యారంటీ. కట్టియంత్ర పరికరము. పరిదైనవగంటలు చూపించునది. గుండ్రని లేక చదరపు ఆకారము రు 2/8, మేలురకం రు 3/-, బొమ్మలో ఉన్నమాదిరి రు 3/4, గోల్డెక్ రు 3/8, లేడీయం రు 4/0 రోల్డుగోల్డు రు 5/8, రు 6/8, మేలురకం రు 8/8, రు 10/8. పోస్టేజి ప్యాకింగు 10 అణాలు. 3 గడియారములు ఒకేసారికొనిన ఉచితము.

Imperial Trading Co.,
Post Box No. 6701 Calcutta.

కమర్షియల్ ఓరియంట్ గోల్డు వాటీ నెంబరు 16.

రు 16,000/-లు నగదు బహుమతులు

దేశమంతట మాకాతాదార్లకు గ్యారంటీపైజు బోనసులు ఇవ్వబడును.



ఓరియంట్ గోల్డు ఆభరణములు: యావజ్జీవితం ధరించుటకు

నగలూ కొనుటకంటే ప్రత్తింత "ఓరియంట్‌గోల్డ్" అను ప్రత్తిలోహపు బంగారుకు బదులుగా ఉపయోగించవచ్చును. వర్ణమునందు యిరవయియారులో బంగారమును తీసిపోదు. తక్కువ ఖరీదుకే నగలకొరకు, అలంకారములకొరకు దీనిని ఉపయోగించుకొనవచ్చును. కంసాలిపనివారి రాతిమీద గీచినచో ఓరియంట్‌గోల్డుకు నవరసుబంగారము వస్తె కన్పించును. కొట్టి శిక్షణకి చెడిపోదు. భారతదేశపు శాసనసభ్యులు పలువురు ప్రశంసాపత్రముల నొసగియున్నారు. ఖరీయు తృప్తిచెందిన మాకాతాదార్లు అనేకమంది మాచే కని పెట్టబడిన ఈ ప్రత్తివస్తువును మెచ్చుకొనుచు మేము కోరకయే అభినందన సందేశముల నంపియున్నారు.

బొమ్మలుకలిగిన క్యాటలాగుకొరకు వ్రాయుడు ఉచితముగా పంపబడును.

రొఖను బహుమతులు ఒక్కొక్కరికి రు 1,600 వొ॥న

గెలుపొందినవారందరికి గ్యారంటీగా యివ్వబడును

స్టాండర్డు ఖరీదుకు సరుకును సప్లయిచేయుటయే కాకుండా, ఈ దినుక ఉదాహరించిన అంకెల వాటీలో పాల్గొని, సరియైన సొల్యూషన్ పంపిన వారికి ఒక్కొక్కరికి ఈ కంపెనీవారు రు 1,600 రొక్కము బహుమతులూసంగెదరు. ఒక్కొక్కరు ఎన్ని ఎంట్రీలైనను పంపవచ్చును. కాని ప్రతి ఎంట్రీకి రు 2-8-0 విలువగల ఓరియంటు గోల్డు ఆభరణములను కొనవలెను. 8 ఎంట్రీలు అంతకంటె ఎక్కువ ఎంట్రీలను పంపువారు ప్రతి 8 ఎంట్రీలకు రు 15/- విలువగల ఆభరణములను కొనవలెను. తెల్లకాగితముపై ఎంట్రీలను వ్రాసిపంపవచ్చును. పైకము మనియార్డరు లేక పోస్టల్ ఆర్డరు ద్వారా అడ్వాన్సుగా పంపవలెను. వాటిలో మాత్రమే పాల్గొనవలచి, ఓరియంట్ గోల్డు ఆభరణములు కొనవలచుకొననివారు ఎంట్రీకి రూ 1-4-0 వంతున తమ ఎంట్రీలను పంపవచ్చును. పైకము మనియార్డరు లేక ఇండియన్ పోస్టల్ ఆర్డరు ద్వారా పంపవచ్చును.

వాటిలో పాల్గొనుటకుగాను ఈక్రింది ఆభరణములను ఆయా ధరలకు కొనవచ్చును. గాజులు జత రు 2 8 0; చెవులజోడు జత రు 2-8 0; చొక్కానుండీలు, మరియు కఫ్‌లింక్సు సెట్టు రు 2-8-0; రిస్టువాచ్ నొలుసులు ఒక్కొక్కటి రు 2-8-0; వివిధరకములు ఉంగరములు ఒక్కొక్కటి రు 2-8-0; చీకటి పిన్నులు ఒక్కొక్కటి రు 2-8-0; 24" మఫ్ నొలుసులు ఒక్కొక్కటి రు 5/-; మెడగొలుసు ఒక్కొక్కటి రు 5/-; మురుగులు జత రు 7-8-0; ఫాన్సీ స్కూల్ గాజులు జత రు 7-8-0; సిగరెట్టు కేసు ఒక్కొక్కటి రు 10/-; ఫాన్సీ బ్రేస్‌లెట్ జత రు 15/-; ఫాన్సీ నెక్‌లెస్ ఒక్కొక్కటి రు 15/-; (N. B.—ఆర్డరు యిచ్చునప్పుడు గాజుల జత లోపలి కొలతను తెలుపవలెను. ప్యాకింగు, పోస్టేజి ఉచితము.) ఆర్డరులు వెంటనే పంపబడును. అడ్రెసు అంగ్లమున వ్రాయుడు.

స్టీల్లు కీ సొల్యూషను బొంబాయిలో ఒక బ్యాంకియందు డిపాజిటు ఉంచబడినది.



5 మొదలు 20 వరకు ఈళ్లలో ఉంచవలెను వరుసగా కూడినను మూలగా కూడినను మొత్తము 50 రావలెను. ఒక అంకెను తిరిగి వేయకూడదు. యెంట్రీలు తెల్ల కాగితముపై పంపవచ్చును.

పోస్టు చేయు కడపటి తేది:— 22-1-1940 మీ ఆర్డరుతో పాటు 22-1-1940 తేదికి మించకుండా సొల్యూషను పంపుచు యెంట్రీలు పంపవలెను.

స్టీలు కీ సొల్యూషను 1940 జనవరి 29-వ తేదిన ప్రచురపరచబడును. యెంట్రీలతో పాటు మీరే అంటించిన కవరుపై అడ్రెసు వ్రాసిపంపినచో కీ సొల్యూషను తెలుపబడును (కీ సొల్యూషను పత్రికలన్నిటిలో వచ్చే వోటీతోపాటు ప్రచురింపబడును.) మనీఆర్డరు రసీదులతోకూడ సొల్యూషను పంపేయెడల చుకింగుపట్లు మాకు అనుకూలముగా నుండును. బహుమానాలు [illegible] రు 1,600/- లు చొప్పున పూచీగా బహుమతు లూనగబడును. బొంబాయి బ్యాంకు నందుంచబడిన కీ సొల్యూషనుతో సరిపోవలెను గవర్నింగు డైరెక్టరు [illegible] న్యాయబద్ధము.

అడ్డస్సు: యెంట్రీలు, సొల్యూషను ఈ దినుక ఆఫీసునకు పంపవలెను:—

ఓరియంట్ గోల్డ్ ఇండస్ట్రీస్, లిమిటెడ్.,

ప్రాస్పెక్ట్ చేంబర్స్ హార్నబీరోడ్, ఫోర్టు బొంబాయి.

బొంబాయి మరియు కలకత్తాలో 16 పోరూములు. ఇండియా అంతటా 200 పైగా [illegible] వోటీ నంబరు 15 కీ సొల్యూషను:—

[illegible] : 11—27—14—20; 2 నంబరు : 13—3—16—18

[illegible] : 22—10—21—17; 4 నంబరు : 24—12—19—15

బల్లారిలో కవివార మహోత్సవములు

శ్రీ కృష్ణదేవరాయ దినాచరణ

జనమంచి శేషాద్రిశర్మగారి ఉపన్యాసము

బల్లారి, జనవరి 7:— స్థానిక పురపాలకోన్నత పాఠశాల పారమ్య సంఘ యువజన్యాసమును, ఏటేటా జరుపు సుమారు పదిరోజులుండి బోసుగారి ఉపన్యాసమును వినుటకై చేరియుండిరి. ఈ సభకు శ్రీ దేవత శ్రీరామమూర్తి బి. ఏ., యం. యల్. సి. గారు అధ్యక్షత వహించిరి.

రాజమహేంద్రవరము మునిసిపల్ సంఘ పక్షమున, రాజమహేంద్రవరం ప్రజ

నౌకా విఘాతములు

—(*)—

ప్రయాణికుల స్టీమరు "డన్బార్ కాసిల్"మునిగెను

నేడు 4 నావలు నష్టమయ్యెను

ఒక జర్మనుజలాంతర్గామి నాశనం చేయబడెను

లండను, జనవరి 9:—

జర్మనువిమానములు నేటి యుదయము పొగ మంచులో కన్పించకుండా వచ్చెను. స్కాట్లం డుకు తూర్పున ఉన్న సముద్రప్రాంతములో రెండు వర్తకనావలమీద బాంబులను వేసెను, ఫిరంగులను కాల్చెను. మరికొంత దక్షిణంగా ఉన్న సముద్రభాగంలో మరొక రెండు వర్తక నావలపై కూడ బాంబులను వేసి ఫిరంగులను కాల్చెను. పై జెప్పిన 4 నావలు గాక మరొక అయిదవనావమీదకూడా బాంబులు వేయబడెను. బ్రిటిషు విమానములు పంపబడెను కాని ఆపొగ మంచులో జర్మను విమానములు కన్పించలేదు. అందువల్ల జర్మనువిమానములతో బ్రిటిషు విమానములు సంధించుటకు అవకాశము కలుగలేదు.

వర్తకనావలమీదను,కొన్ని యెత్తనావలమీద నుం యీ రీతిగా జర్మను విమానములు నేడు తిరిగి చాలా ఘోరంగా బాంబులను వేసెను. ట్రినిటీహావుసు రేవులోని లైటుహావుసుకు సంబంధించిన ఒక నావమీద అతిక్రూరంగా జర్మనులు బాంబులు వేసిరి. ఆనావ ఆనాడు జనంతో నిండియుండెను. ఆ నావమీద బాంబులను వేయగా నావలోనివారు చిన్నపడవలలో ఎక్కిపోవుచుండిరి. ఆ చిన్నపడవలమీద కూడా జర్మనులు ఘోరంగా బాంబులనువేసిరి. ఆ నావమీద ఇంకను మిగిలియున్నవారికి చాలామందికి గాయములయ్యెను. వారందరును లేవలేనిస్థితిలో ఆ నావమీదనే పడియుండిరి. గాయపడినవారు చాలమంది ఆస్పత్రిలో చేర్పబడిరి. వారికి తుపాకి గుండు దెబ్బలు తగిలియుండెను. ఈ నావమీద దెబ్బతగిలినవారిలో ఒకనికి ప్రాణాపాయము కలిగి మరణించెను. ఈ నావమీద అరగంటసేపు ఆ విమానాలు ఫిరంగులనుకాల్చెను. 32 మంది గాయపడిరి. యెత్తనావలు అయిదింటిమీద ఫిరంగులు కాల్చబడెను.

మూడు నావలు మునిగిపోయెను. ఇవి వర్తకనావలు. ఇవి ఉత్తరసముద్రంలో మునిగెను. (1) గౌరీ అను బ్రిటిషుస్టీమరు (689 టన్నులది) దీనిలోని నావికులందరును ఒక డెన్మార్కునావచే రక్షింపబడిరి. (2) అయివాన్ కొండ్రూప్ అను డెన్మార్కు దేశపునావ (2369 టన్నులది) ముంచివేయబడెను. దీనిలోని నావికులు 11 మంది ఒక బ్రిటిషునావచే రక్షింపబడిరి. ఇంకను 10 మంది నావికులు ఏమైనారో కన్పించుటలేదు. (3) ఫెడ్రీ అను డెన్మార్కు దేశపునావ (955 టన్నులు) మునిగిపోయెను. దానిలోని నావికులు ఏమైనారో తెలియుట లేదు.

ఈ నావలమీద జర్మనువిమానాలు బాంబులు వేయడంవల్లను, ఫిరంగులు కాల్చడంవల్లను కలిగిన ధ్వని సముద్రతీరంవద్ద ఉన్నవారు చూచిరి. ఆధ్వని కూడ విన్పించెను జనులు సముద్రతీరం వద్దనున్న కొండలమీద ఎక్కి చూడగల్గిరి.

డన్బార్ కాసిల్ అను ప్రయాణికులస్టీమరు మునిగెను

లండను, జనవరి 10:—

డన్బార్ కాసిల్ అను 10 వేల టన్నుల నావ యూనియన్ కాసిల్ కంపెనీవారిది. దక్షిణాఫ్రికాకు ప్రయాణమై పోవుచున్నది. ఇంగ్లాండు యొక్క ఆగ్నేయ కోస్తానైనున్న ఒక జర్మను మందుగనికి తగిలినతోడనే ఓడ రెండు ముక్కలుగా బ్రహ్మాండమైన ధ్వనితో పగిలెను. ఆ నావ మీద 200 మంది ప్రయాణికులు నావికులుకలరు. ఆఓడా కప్తాను అను కొప్టనుగారును, ఇద్దరు నావికులును ఆ స్టీలుడువల్లనే మరణించిరి.

నావలోనివారు 90 మంది మాత్రము చిన్న పడవలలో ఎక్కి ఇంగ్లీషు చానెలులో తేలుచుండగా ఒక మోటారు కోస్తాబోటు దానిని రక్షించి ఒడ్డుకు చేర్చెను. ఆ స్టీమరు ఉదయం 9 గం॥కు ప్రయాణమయ్యెను. ఓడలోని వారు మధ్యాహ్న భోజనం అయినతోడనే యీ ప్రమాదం జరిగెను. ఓడ పగిలిన అరగంటకు మునిగిపోయెను. అది పగిలిన తోడనే ఆ కంపెనీవారికి ఓడలో దీపాలు ఆరిపోయెను. పగిలిన తోడనే పొగ ఆవరించెను. అంతా అంధకారమయ మయ్యెను. ప్రయాణీకులు చిన్నపడవలలో ఎక్కుటకు ఆరంభించిరి. ఓడలో ఉన్నవారి సామాను లేవియు వారు తెచ్చుకోలేకపోయిరి. ఓడలోనున్న ఓడతెలూపు లెక్క పుస్తకములను తీసికొని వచ్చుటకై ఓడ కప్తాను కొప్టనుగారు తీవ్రప్రయత్నం తగిలిన వారయ్యును దస్త్రము లున్న గదిలోనికి వెళ్లి ఆ గదిగుమ్మంవద్దనే ప్రాణం పోయి పడియుండిరి.

ఆ ఓడమీద అయిదేండ్ల యీడుగల యిద్దరు కవలపిల్లలు కలరు. వారిద్దరు నిర్భయంగా, ఏవిధమైన ప్రమాదం జరిగియుండనట్లుగానే ఆ ఓడమీదనుండి చిన్నపడవలలో ఎక్కిరి. వారు సురక్షితంగా ఒడ్డుకుచేరియున్నారు. హాయిగా రేవులో నిద్రపోవుచున్నారు. ఆ ఓడ పగిలినతోడనే ఆ స్టీలుడువల్ల కొందరు నావికులకు బడలికైనన్న దుస్తులుకూడా విరిగిపోయెను. కరగిపోయి మండుచున్న క్రొవ్వు చమురు వారి శరీరంమీద పడి పెద్దగాయములయ్యెను. ఒక దాడికి నెత్తిమీద పెద్దగాయమై నప్పటికిని, ఆ బాధను లక్ష్యంచేయక చిన్న పడవలలో ఎక్కి ఒక నంతినిడ్డను జాగ్రత్తగా ఓదార్చుచుండెను. నావికులను స్త్రీలును పురుషులును కూడా గొప్ప సాహసమును సహనమును ఆ విపత్కాలంలో చూపిరి.

"బార్సాకు" అను ఫ్రెంచి నావ మూడ్రెడు, జనవరి 9:—

"బార్సాకు" అను కోస్తా పహారానావ, ఫ్రెంచివారిది స్పెయిను తీరంవద్ద విగోకేపుకు దూరంగా మెట్టబడెను. 6-1-39 తేదీన సంభవించిన తుపానువల్ల మెట్టబడెను. నావ పూర్తిగా ధ్వంసమయ్యెను. ఆనావలోనివారు 45 మంది ఒక స్పెయినుదేశపు వర్తకనావచే రక్షింపబడిరి. ఆనావలోనివారు 20 మంది మరణించిరని తెలియుచున్నది.

జర్మను జలాంతర్గామి నాశనం చేయబడెను

రైయోడిజెనీరో, జనవరి 10:—

"హైలాండు పేట్రియటు" అను బ్రిటిష్ రహదారినావ దక్షిణఅమెరికాకు పోవుచుండగా మార్గమధ్యమందు దానిని ఒక జర్మనుజలాంతర్గామి అడ్డగించి ఇటీవల నాశనంచేసెను. రెండుగంటలపోరాటం జరిగిన పిమ్మట బ్రిటిష్ నావ దానిని ధ్వంసం చేసెను. ఆ బ్రిటిష్ నావ దక్షిణ అమెరికాలోని బ్రేజిలు దేశంలోని రైయోడీజెనీరో రేవుకు క్షేమముగా చేరెను. ఆనావమీదనున్న నావికులు ఈ సంగతి చెప్పిరని బ్రేజిలులోని ఓగ్లోబోరెన్ పత్రిక ప్రకటించెను. కాని యీవార్త నిజమో అబద్ధమో బ్రేజిల్ దేశంలోనున్న బ్రిటిషురాయబారి భాయపరచుటలేదు.

బ్రిటిషు లిబర్టీలోని నావికులు నష్టమైరి

లండను, జనవరి 9:—

బ్రిటిషు లిబర్టీ అను కిరసనాయలు రవాణానావ (8485 టన్నులనావ) బ్రిటిషువారిది గత ఆదివారం మందుగనికితగిలి మునిగెను. ఆనావలోని 20 మంది నావికులు కన్పించుటలేదు. 18 మంది నావికులుమాత్రము ఇంగ్లీషు చానలువద్దనున్న ఒక బ్రిటిషు రేవుకు ఫ్రాన్సునుండి నిన్న క్షేమముగా చేరిరి. నష్టమైన నావికులలో ఆ ఓడకెప్తాను కూడా చేరియున్నాడు.

జర్మను మందుగనులు నిష్ఫలమైనవి

లండను, జనవరి 9: —

స్త్రీ జర్మను రేడియో వ్యాపారయాత్రికింది రీతిగా నేడు ప్రకటింపబడెను. నీటిలో మందుగనులను పెట్టుటవల్ల బ్రిటిష్ నౌకలను ముంచవచ్చునని జర్మనులు చాలా ప్రగల్భంగా ప్రయత్నం చేసిరి. కాని యీ జనవరి నెలసం మొదటివారంలో యీ మందుగనులవల్ల రెండు బ్రిటిష్ నావలను మాత్రమే వారు ముంచగల్గిరి. కాని యీ విషయమును జర్మనులోని ప్రజలకు డా॥ గోబెల్సుగారు వెల్లడి చేయక మరుగుపరచియుంచిరి.

డెన్మార్కు దీవులపై బాంబులు

కోపెన్హాగెను, జనవరి 9.—

రోమియో అను డెన్మార్కు దేశపు దీనిపై ఒక విదేశ విమానము వచ్చి రెండు బాంబులను వేసెను. కాని అందువల్ల నష్టమేమియు కలుగలేదు. ఆ విమానం ఏ దేశపు వారిదో గుర్తింపబడలేదు.-అని డెన్మార్కు ప్రభుత్వం ప్రకటించెను.

ఫ్రెంచినావలకు తైనాతీ నావలరక్షణ

ప్యారిస్,జనవరి 9.—

ఫ్రెంచి యుద్ధ నావల వెంటనుండి కాపాడుచు 1080 నావలను యుద్ధారంభంనుండి రక్షించి యింతవరకు సురక్షితంగా సముద్రప్రయాణములను చేయుటకు తోడ్పడెను. ఈ తైనాతీ రక్షణ పద్ధతి యుండినప్పటికిని రెండు నావలుమాత్రము జర్మనుల యుద్ధయంత్రం వల్ల నష్టమయ్యెను 3 బ్రిటిషు యుద్ధనావలకే యింతవరకు దెబ్బ తగిలెను

లండను, జనవరి 9.—

బ్రిటిష్ ప్రభుత్వాధికారు లిట్లు ప్రకటించిరి :—

జర్మను విమానములు బ్రిటిష్ యుద్ధనావలపై బాంబులను వేయుటకు యుద్ధారంభమునుండియు ప్రయత్నించెను. (1) ఆయిరన్ డ్యూకు, (2) మోహాకు, (3) సౌతాంప్టను అను 3 యుద్ధనావల మీద మాత్రమే బాంబులను వేసెను. ఆయిరన్ డ్యూకుమీదను, మోహాకుమీదను వేయబడిన బాంబులు ఆనావలకు తగులలేదు ఆగ్కిరాయల్ అను యుద్ధనావమీద బాంబులు పడినను దానికి నష్టం కలుగలేదు.

గత వారంలోని నౌకానష్టముల వివరము

6-1-40 తేదితో అంత్యమైనవారంలో రెండు బ్రిటిషునావలు మాత్రమే నష్టమయ్యెను. (వెరసి 5758 టన్నులు) మిత్రరాజ్యాలవారివి ఏమినష్టం కాలేదు.

తటస్థరాజ్యాలవారివి 3 మాత్రమే నష్టమయ్యెను. వెరసి 1143 టన్నులు. బ్రిటిషునావలు గాని, మిత్రరాజ్యాల నావలుగాని 5911 టన్నుల ప్రమాణంగల నావలు యుద్ధనావల తైనాతీతోడ్పాటుతో సముద్రప్రయాణములు చేసెను. వీనిలో 12 మాత్రమే జర్మను యుద్ధయంత్రంవల్ల నష్టమయ్యెను. అనగా యుద్ధనావల తైనాతీరక్షణతో ప్రయాణము చేసిన మిత్రం నావలబన్నప్రమాణంలో అయిదవవంతు టన్నులు ప్రమాణంగల నావలుమాత్రమే నష్టమయ్యెనని లెక్క తేలుచున్నది. (యూటరు)

సరిహద్దున మనుష్యాపహరణము

విడిపించుటకు ప్రభుత్వచర్యలు

బన్ను, జనవరి 9:—

సరిహద్దుజాతులవారు బ్రిటిష్‌వారి దేశములోనికి వచ్చి దోపిడులుచేసి, మనుష్యులను అపహరించుకొని పోవుచున్నారు. ఈ దుర్మార్గమునకు అడ్డుమళ్లి దెబ్బలుతగుల్చుటకుగాను బన్ను నగరమునందలి హిందువులును, సిక్కులను సేనలు నారి తాళము గావించు చున్నారు మరియు సాయంత్రము ఒక మహాసభ జరిగెను. ఈ సభానంతరము ఒక రాయబారవర్గమువారు బన్ను డెప్యుటీ కమిషనువారివద్దకు వెళ్లి జెప్పుకొనగా తెగిన పోలీసు, సైనిక బందోబస్తు చేయబడునని ఆయన ప్రత్యుత్తర మొసంగెను. నగరమునందు సైనికదళమును అమేపానందు సూచనను లౌను విచారింతుననిగూడ ఆయనచెప్పెను.

నిన్నటి పోరాటము

పిషావరు, జనవరి 9:—

బన్ను కోహాటు రోడ్డుమీద కాపలా కాయుచున్న సైనికులకును సరిహద్దుదోపిడిగాండ్రకును జరిగిన పోరాటము విషయమై వివరములు చేరినవి. దోపిడిగాండ్రతో పోలీసులు 2 గంటలకాలము పోరిరి. శత్రువులకు చాలనష్టము కలిగెను వారిలో నలుగురు మరణించిరి. చాలమంది గాయపడిరి పారిపోవుచు దోపిడిగాండ్రు చనిపోయినవారిని తమతో తీసికొనిపోయిరని తెలియుచున్నది.

ధాల్‌డోబాలోద్దుమీద సరిహద్దుజాతుల ముఠాయొకటి ఇసీఫకీరు శిష్యుని నాయకత్వమున వచ్చు నలుసురు పహమ్మదీయులను, ఒక ముసిక్కును ఎత్తుకొనిపోయిరి. పోలీసులు వెంటనే ఆచోటికివెళ్లిరి. కాని దుండగీండ్రు తమ దేశములోనికి పారిపోయిరి

జేరా ఇస్మాయేలుఖానుకు 9 మైళ్ల దూరమునున్న కొర్కి గ్రామమును 18 స్థగు బందిపోట్లు దోచిరి. ఒకపహమ్మదీయుని వాళ్లు కొట్టి రొక్కము, సొమ్ములు తీసికొని పారిపోయిరి. పోలీసులు ఆ స్థలమునకు వెళ్లి విచారణ చేయుచున్నారు.

యునానీ డాక్టరు అపహరణము

జబ్బుగానున్న ఒకనికి మందిచ్చుటకై బన్నూ యునానీ డాక్టరగు బాలరామ్ గారు తీసుకొనిపోబడియుండిరి అతడు కనుబడుటలేదు. సరిహద్దు బాటులనారతిని ఎత్తుకొని పోయిరేమోయని భయపడుచున్నారు.

సేటు బ్రోదార్యము

ఎత్తుకొని పోబడినవారిని విడిపించుటకు ఉపయోగపడుటకు లేనని కోరుచు సేట్ ఫత్తేచంద్ అండ్రాగారు 4 వేల రూపాయలిచ్చిరి. ఈయన యిదివరకు డేరాఇస్మాయేలు ఖానులో సబ్ జడ్జిగా నుండెను.

ప్రభుత్వ చర్యలు

సరిహద్దు జాతులవారు ఎత్తుకొని పోయిన వారిని విడుదల చేయించుటకు సరిహద్దు రాష్ట్రమువారు తమ శక్తికొలదిప్రయత్నించుచున్నారు. అనునయము విఫలము కాగా సరిహద్దుజాతులను చుట్టుముట్టుటయు, విమానముల నుండి చర్యలైనొనుటయు అవలంబింపబడును. ఈ చర్యలు చాలవరకు ఫలవంతమయ్యెను. ఎత్తుకొనబడిన చాలమంది హిందువులు విడుదల చేయబడిరి. కాని మేజర్ అమరనాథ్, ఐ. ఎమ్ ఎస్. మున్నగు కొందరింకను శత్రువుల వశమునున్నారు. శలీఖేలు మసూదులకు సౌకర్యములన్నియు తొలగింపబడినవి ఎత్తుకొని పోబడిన హిందువులందరును తిరిగి యిచ్చివేయబడువరకు ఈ చర్యలు అమలులో నుండును.

(అ. ప్రె)

లక్నో కాగితపు మిల్లులలో సమ్మె

లక్నో, జనవరి 9:

నిన్న లక్నో కాగితపు మిల్లులలో ఆకస్మాత్తుగా సమ్మెప్రారంభమయ్యెను. తమ జీతములు హెచ్చింపబడవలెననుకోర్కె నిరాకరింపబడగా పనివారు పనిమాని పికెటింగు ప్రారంభించిరి. స్థితిగతులు శాంతముగా నున్నవి.

(అ. ప్రె.)

క్షయరోగ నివారణము

ఉన్నతవిద్యాతరగతిప్రారంభము

కలకత్తా, జనవరి 9: —

క్షయరోగనివారణమునందు శ్రద్ధగల వైద్యులకు ఉన్నతవిద్యకై యిచ్చుట తరగతి ప్రారంభింపబడెను. ఈ తరగతిలో 9 రాష్ట్రముల వైద్యులు, 4 సంస్థానముల వైద్యులు 8మంది పాల్గొనుచున్నారు. ఒక వెలవరకు పికికి క్షయరోగచికిత్సావిధానపద్ధతులు నేర్పబడును. ఈ తరగతిని బెంగాల్ సర్జన్ జనరలు ప్రారంభించెను. ఇటువంటి తరగతు లిటీవల లాహోరు, బొంబాయి, మద్రాసు నగరములలో జరుపబడియుండెను (అ. ప్రె)

పంజాబు అసెంబ్లీ:

బాలబాలికలు కలసిచదువుట

ప్రాథమిక విద్యావ్యాప్తికవసరమని ప్రధాని వాదము

ముస్లింసభ్యుల అభ్యంతరము

లాహోరు, జనవరి 9—

బడికిపోవు వయస్సువచ్చిన ప్రతిబాలుడు బాలిక ప్రాథమిక పాఠశాలలలో చదువుకొనితీరవలెనని 4 వంతు మంది సభ్యులు స్థానిక సంస్థసమావేశములో నిర్ణయించినచో ఆ నిర్ణయ మమలుజరుపుటకవకాశమిచ్చునట్టి ప్రాథమిక విద్యకు సంబంధించినబిల్లును పంజాబుఅసెంబ్లీలో విద్యామంత్రి అబ్దుల్ హాయీగారుచర్చకు పెట్టిరి. బిల్లును ప్రజాభిప్రాయమునకు పంపవలెనను ప్రతిపాదన ఓడిపోయెను. పదిఏండ్లకులోబడిన బాలురు, బాలికలుఒకేపాఠశాలలలోకలిసిచదువుటలో తప్పేమిలేదనియు, ప్రాథమిక విద్యవ్యాప్తమగుటకు సుకరమయిన ఇతరమార్గ మేమియులేదనియు ముస్లిము బాలికలుగూడ తెరమరుగున ఉండవలెనని ఇస్లాముశాసించుటలేదనియు, అనేక ముస్లింవనితలు రణరంగమున పోరాడిరనియు ప్రధానిగారు బిల్లును సమర్థించుచు వాదించిరి. బాలబాలికల సమష్టివిద్య అవసరమని కాంగ్రెసు పార్టీనాయకుడయిన గోపీచందుభార్గవగారుచర్చించిరి. ప్రధానిగారి వాదం కొందరు ముస్లిం సభ్యులకు ముస్లింసభ్యుగాలికి నచ్చలేదు.

(అ. ప్రె.)

బీహారు ప్రభుత్వం వారపత్రిక ప్రచురింపనుండుట

యుద్ధవార్తలు గ్రామస్థులకు తెలుపుట

పాట్నా, జనవరి 9:—

గ్రామస్థులకు యుద్ధక్రమమును గురించియు, మిత్రమండలివారి చర్యలనుగురించియు సరియైన భోగట్టా యిచ్చు నుద్దేశంతో, బీహారు ప్రభుత్వంవారు ఒక వారపత్రిక ప్రకటించనున్నారనిన్నీ, అందుకుగాను 1 లక్ష రూపాయలు బడ్జెటులో ఏర్పాటుచేశారనిన్నీ, తెలుస్తున్నది. ఆ వారపత్రిక పేరు "జేహోష్". అది ఇంగ్లీషు, హిందీ, ఉరుదూ, బెంగాలీ భాషలలో అచ్చువేయబడును. ఈ వారపత్రికను రెండు సంవత్సరములు నడుపుటకు ఈ లక్ష రూపాయలు చాలునని భావింపబడుచున్నది.

వర్తకుల అవిధేయత

ప్రభుత్వం నిర్ణయించినధరలు పాటించకపోవుట

సం. రా. ప్రభుత్వంవారి తీవ్రచర్య

లక్నో, జనవరి 9:—

బెహ్యూటీ పోలీసు కమిషనరుగారు నిర్ణయించిన ధరలకు సరుకు లమ్ముటకు నిరాకరించినందున చాలిం గంజిమండిలోవున్న కొందరిఅంగళ్లపై పోలీసువారు దాడిచేయగలిరి.

గ్రామములనుండి మండీకివచ్చు గోదుమధాన్యము యావత్తు సరాసరి ప్రజలకే అమ్మవలెనుగాని అంగడివర్తకుల కమ్మకూడదని పోలీసువారు తీర్మానించిరి. (అ. ప్రె.)

రజాగృహప్రశస్త ఉదకములు

శాస్త్రజ్ఞులచే పరీక్షింపబడుచుండుట

పాట్నా, జనవరి 9:—

పాట్నా జిల్లాలో రాజఘర్ అనుచోట ఖనిజద్రవ్యములు గల ప్రశస్త నీటిబుగ్గలు కలవు ఈ నీటిని భూగర్భ పరిశోధకులు పరీక్షించుచున్నారు. ఈ ఉదకమును కీ॥ శే॥ సర్ జే. సి. బోసుగారు పరీక్షించుటయందు శ్రద్ధగైకొనియుండిరి. అనేక రోగములు కుదుర్చుటకు ఈ నీరములు పనికివచ్చును. (అ. ప్రె.)

సినిమాలకు ఉచిత టిక్కెట్లమీద వెళ్లగూడదు

బీహారు ప్రభుత్వోద్యోగస్థులకు ఆజ్ఞ

పాట్నా, జనవరి 9:—

ఉద్యోగవిధిగా వెళ్లేటప్పుడుతప్ప, ఉచిత టిక్కెట్లతో సినిమా ప్రదర్శనములకు పోలీసు ఉద్యోగులుగాని ఇతర ప్రభుత్వశాఖల్లు గాని వెళ్లగూడదని ప్రభుత్వము సర్కులరు నిచ్చినట్లు తెలుస్తున్నది.

లంచగొండితనమును గురించి విచారణ జరిపిన కమిటీవారు ఇటీవలనే సమర్పించిన నివేదికలో పైవిధంగా సిఫారసు చేసినది జ్ఞాపకముండు కొనదగును.

బెంగాలు కౌన్సిలు

ఋణదాతల నియామకపుబిల్లు

రాష్ట్రీయాధికారంగురించిచర్చ

కలకత్తా, జనవరి 9:—

ఋణదాతల నియామకపుబిల్లు బ్యాంకులకు వర్తించరాదనియు, అప్పిచ్చువ్యక్తులను రాష్ట్రప్రభుత్వము శాసించవచ్చునుగాని అప్పిచ్చు బ్యాంకుల విషయమై శాసనముచేయు అధికారం ఇండియా ప్రభుత్వమునకే యున్నదనియు బెంగాలు కౌన్సిలులో కాంగ్రెసు సభ్యులైన రాధాకుముద ముఖర్జీగారు వాదించిరి. ఈ అంశమును వైస్రాయిగారివారా ఫెడరల్ కోర్టుకు పంపవలెనని ఆంగ్లసభ్యులు చేసినసూచన మంత్రిగారికి నచ్చలేదు. ఈ అంశముపై చర్చ నేడు ముగియలేదు. (అ. ప్రె.)

జపానుతో వర్తకసంప్రతింపులు

భారతీయఅనధికారసలహాదార్ల సమావేశము

క్రొత్తఢిల్లీ, జనవరి 9—

జపాను ఎంత ప్రత్తి ఇండియానుండి కొనవలెను, ఎంతబట్ట ఇండియాకు దిగుమతిచేయవచ్చును అని పరిమితులను క్రొత్త ఒడంబడికలో విధించవలెనని అంగీకృతమయ్యెను. ఆపరిమితు లెంతయైయుండవలెనో కనుగొను నిమిత్తము ఇండియాప్రభుత్వమువారు ఏర్పాటుచేసిన భారతయ అధికారసలహాదారుల సమావేశము ఇండియా ప్రభుత్వవర్తకకార్యదర్శియు జపానుతో జరుపుచున్న వర్తకపు సంప్రతింపులలో ఇండియా ప్రభుత్వప్రతినిధియు నగు ఆల్లన్ లాయడ్ గారి అధ్యక్షతను నేడు జరిగినది. జపానుప్రతినిధులతో అల్లన్ గారు ఈ వారములోనే మరల సంభాషణలు ప్రారంభింతురు. (అ ప్రె.)

బెంగాలు వ్యవహారములు

శరతుచంద్రబోసు రాజేంద్రప్రసాదుగార్లకు తంతివార్తలు

కలకత్తా, జనవరి 9:—

"మీరు బెంగాలు కాంగ్రెసువారిని నిర్బంధించకూడదు. వారిని అవమానపరచకూడదు." అని మూడురోజుల క్రితం శరతుబోసుగారు రాజేంద్రప్రసాదుగారికి తంతివార్తను పంపారు.

"ఎవరినిగాని నిర్బంధించడానికిన్నీ, అవమానపరచడానికిన్నీ నేనెన్నడూ అంగీకరించను. బెంగాలుకున్ను, దేశానికంతటికిన్నీ యథాశక్తిని సేవచెయ్యవలెనే నేను కోరుతున్నాను" అని రాజేంద్రప్రసాదుగారు యీవార్త శరతుబోసుగారికి తంతివార్తను పంపారు.

"బెంగాలులో మీరు నియమించిన ప్రత్యేక సంఘమును రద్దుచెయ్యవలెను. రాష్ట్రీయ కాంగ్రెసుసంఘంవారి వ్యవహారాలలో మీరు కల్పించుకోకూడదు. మీ రీలాగుచేయకపోతే తిరుగుబాట్లను ప్రకటించి నిలబెట్టుకోవలసిందని నేను బెంగాలీలనందరిని కోరుతాను"అని శరతుబోసుగారు యీ వార్త మళ్లీ రాజేంద్రప్రసాదుగారికి తంతివార్తచేసిరి. (అ. ప్రె:)

ఇంజనీర్లకు పనులు

లక్నో, జనవరి 9:—

చేగు ప్రఖ్యాతులుగల కంపెనీవద్ద తెర్బీతు పొందిన ఇంజనీర్లను, మంచిఇంజనీరింగు అనుభవము గలవారును సైనికోద్యోగములకొరకు దరఖాస్తులు పెట్టుకొనిన రిజిస్టరుకావచ్చునని ప్రభుత్వ ప్రకటన వెలువడినది. ముఖ్యంగా మెకానికల్ ఎలెక్ట్రికల్ ఇంజనీరింగులో అనుభవ మవసరము. సివిలు ఇంజనీర్లుగూడ దరఖాస్తులు పెట్టుకొనవచ్చు. రిజిస్టరైనవెంటనే ఉద్యోగ మిత్తురనుకొనరాదు. ఉద్యోగ మిచ్చినచో అంగీకరించి తీరకవలెను నిర్బంధమును లేదు.

ఇండియా ప్రభుత్వంవారి కోఆర్డినేషను డిపార్టుమెంటువారి మాన్‌పవరు సెల్వనుకు ఉత్తరము వ్రాసినచో దరఖాస్తుపత్రము పంపబడును దరఖాస్తు పత్రములో అడిగినఅన్ని అంశములకు జవాబువ్రాసి, తిరిగి అవిలాసమునకే పంపవలెను.

ఉత్తరములమీదను, దరఖాస్తు పత్రముంచిన కవరుమీదను "ఇంజనీరింగు రిజిస్ట్రేషను" అని వ్రాయవలెను. (అ. ప్రె.)

బర్మాలో విదేశీయుల రిజిస్ట్రేషను

భారతీయులకు వర్తించదు

రంగూను, జనవరి 9: —

బర్మాలో విదేశీయుల రిజిస్ట్రేషనుకు సంబంధించిన ఆర్డినెన్సు అమలుకు వచ్చినది. బర్మా భారతీయులకు వర్తించదు. (అ. ప్రె.)

విరేచనబద్ధకము

శాశ్వతముగ నిర్మూలించెను

ఆమెరు మంచి చికిత్స దొరకెను

ప్రతిరోజు ఉదయము టీలో క్రూశ్చెన్ సాల్ట్సు కలుపుకొనును

నిష్కపటముగ నొక విలేఖకురాలు యిట్లు వ్రాయుచున్నది:—

"నేను విరేచనబద్ధకముతో చాలకాలమునుండి బాధపడుచుంటిని. ఎన్నిమందులు వాడినను ప్రయోజనము లేకపోయెను. మొట్టమొదట కొంచెము సుగుణముగా కనుపించి తరువాత యథాప్రకారముగా నుండెడిది. తరువాత ప్రతిరోజు ఉదయము టీలో క్రూశ్చెన్ సాల్ట్సు కలుపుకొని త్రాగిన బాగుండు ననుకొంటిని. ఆవిధముగా ఒక సంవత్సరముపాటు చేసితిని. మొదటినెల గడచిన తరువాత విరేచనబద్ధకము మనుమాటయే యెరుగను. ఇపుడు మంచి ఆరోగ్యముగా నున్నాను."

శ్రీమతి జి. యం. యస్.

కడుపునండలి మలినపదార్థము యావత్తు బైటికి జడలిపోవుటకు క్రూశ్చెన్ సాల్ట్సుకంటె ఉత్తమమైనపద్ధతి మరియొకటిలేదు. అది నెమ్మదిగాను నిరపాయముగాను అమోఘముగాను పని చేయును. మీ తత్వము వెంటనే మారిపోవును. క్రూశ్చెన్ సాల్ట్సు విరేచన బద్ధకమును పోగొట్టుటయే కాక ఆరోగ్యమున కవసర మగు అరులవణములను శరీరమునకు కొసంగును.

ఇక చిరువ్యాధులతో యేమాత్రము బాధపడనవసరము లేదు. తలనొప్పిగాని, చికాకుదనముగాని, నీరసముగాని మీ జోలికి రావు.

క్రూశ్చెన్ సాల్ట్సు ప్రతి మందుల దుకాణములోను స్టోరులోను బజారులోను దొరకును.

విమానము సముద్రంలో కూలుట

ఇరువురు వైమానికులు కనబడుట లేదు

కొలంబో, జనవరి 9:—

నేటి వేకువజామున ఒకవిమానము కొలంబో పరిసరమున సముద్రములో కూలుటచేవిలీయమ్సు, టిమస్ అను ఇరువురు వైమానికులు కనబడలేదు. మానవవాహను పైలటు సార్జెంటు గార్డను రాస్ గారు పగిలిపోయిన విమానమునుండి యెటులో వదలించుకొనెను. ఆయనను ఒక వ్యాపారనౌక ఎక్కించుకొనెను. కనబడని యిద్దరువైమానికులు మరియొక ఓడపై నెక్కించుకొనబడి యుండవచ్చునని టైమ్సు ఆఫ్ సిలోన్ పత్రిక వ్రాయుచున్నది. (అ. ప్రె)

కష్టమ్సు ఎక్సయిజు ఆదాయము

కలకత్తా, జనవరి 9:—

1939 వ సంవత్సరాలు నుండి డిసెంబరు ఆఖరువరకు ఇండియా ప్రభుత్వమువారికి చేకూరిన కష్టమ్సు సుంకపు ఆదాయమును ఎక్సయిజు సుంకపు ఆదాయమును కలిపి 4119 లక్షల రూపాయలు, అనగా ఎనుమతి సుంకపు ఆదాయము 261 లక్షలు, దిగుమతి సుంకపు ఆదాయము 3386 లక్షలు, భూ మార్గపు కష్టమ్సు సుంకముల మూలముగా ఆదాయము 57 లక్షలు, ఎక్సయిజు సుంకపు ఆదాయము 415 లక్షలు.

(అ. ప్రె.)

సింధుబడ్జెటు

గ్రామములకు పోలీసుదళము

కరాచి, జనవరి 9:—

సింధుగ్రామములలో హిందువుల ఆస్తిప్రాణములు భద్రముగా లేకుండుటవలన, గ్రామములలో సంచారము చేయు పోలీసు దళములను ఏర్పాటుచేయుటకై రానున్న ఆర్థికసంవత్సరపు ఆదాయమును అందులకు కొంతమొత్తము ప్రత్యేకింపబడును. బడ్జెటు యొక్క మరియొక విశేషాంశము (అ. ప్రె.)



ఆంధ్రపత్రిక
1940-వ సం॥ జనవరి తే॥ 11-వ తేది
గురువారము

వైస్రాయి ప్రకటన

నిన్న బొంబాయిలో ఓరియంటలు క్లబ్బు విందు సందర్భమున వైస్రాయి గారు ప్రసంగించుచు జేసిన ప్రకటన అదివరలో కొంతకాలము నుండియు దాల్చుచున్న మౌనమును, మౌనమే విభూషణమన్న భావమును పోగొట్టినది. అందువలన కాంగ్రెసు ఆశయముల సఫలమైనట్లును, కాంగ్రెసు నేతలు సంతోషించి వెంటనే భవిష్యదాలోచనల జేయుటకు బూనుకొను సమయము వచ్చినట్లును జెప్పలేము. కాని యేవిధముగనైనను ప్రస్తుతము యేడు రాష్ట్రములలో కాంగ్రెసు సభ్యులు అధికసంఖ్యాకముగ నున్నచోట్ల రాజ్యాంగ చట్టము ప్రతిష్టంభమునకు లోనై గవర్నర్లు ప్రత్యేకాధికారముల వినియోగించి పాలించుచున్న పరిస్థితిని బోగొట్టవలెనను ఆతురము ఆ యుపన్యాసమున గాన్పించును. బ్రిటిషుప్రభుత్వమును, తామును భారతజాతీయ వాంఛితము నీడేర్చుటకు నెప్పుడును సిద్ధముగనే యున్నట్లు జెప్పుచు, మతసమస్యను మాత్రము భారత జాతీయ నాయకులు దమలోదాము పరిష్కరించుకొనవలెనని విజ్ఞప్తి జేయుచున్నారు. ఈ సద్భావమును, విజ్ఞప్తియుద్దేశమును మే మేమాత్రమును శంకించము. కాని అసాధ్యమైన మరతొకటి పెట్టబడినదే యని మాత్రము విచారించెదము.

బ్రిటిషుప్రభువు బ్రిటిషు ప్రభుత్వము భారతదేశమున కీయదలచినది వెస్టుమినిస్టరు స్యాచ్యూటుపద్ధతి నుండు డొమినియను స్టేటు అని యిపుడే మొదటిసారి ప్రకటించుచున్నారు. ఇదివరలో నామాట భారతమంత్రితోటనైనను రాలేదు. ఈ హోదాతో భారతదేశము బ్రిటిషు సామ్రాజ్యస్థ అధినివేశ స్వాతంత్రరాజ్యముగ నుండి యిష్టమువచ్చినపుడు వేరగునధికారము గల్గునెడల సంపూర్ణ స్వాతంత్ర్యము నిచ్చినట్లే యగును. కాని యిట్టిప్రకటనను వెంటనే చేసి యుద్ధానంతరము కాన్స్టిట్యుయెంటు అసెంబ్లీ నిర్మాణముగావించి రాజ్యాంగ నిర్మాణమునకుకూడ బ్రిటను దోడ్పడు నదినయెడల నిరాక్షేపణగ దీని నంగీకరింప వచ్చును. కాని ముస్లిం, నిమ్నజాతి అల్పసంఖ్యాకుల హక్కుల విషయమున నదివరలో యీయబడిన హామీలను దాము విడువజాలనట్లును, వారి హక్కులను రక్షింపవలసియున్నట్లును ఆ విషయముల ముందుగనే భారతీయులు తమలో దాము ఒకయొడంబడికకు వచ్చిన యెడల అత్యల్పకాలములో డొమినియను స్టేటును రాగలదని చెప్పుచున్నారు. అదినిజమే కావచ్చును గాని యీ అల్పసంఖ్యాకజాతులవారు దమకు బ్రిటిషు అండగలదని యెటులకొమ్మెక్కి కూర్చొనుచున్నారో వారికి దెలియనిదికాదు. కాంగ్రెసు ముస్లీంలీగుతో సఖ్యమునకై చిత్తశుద్ధితో నెన్నిప్రయత్నముల జేసినను వారు అసాధ్యమగు షరతులను బెట్టుచు తుదకడి కుదురుకుండ చేయుచున్న విషయమును వారికి దెలియనిదికాదు. అదివరలో నిమ్నజాతులచే అంగీకరింపబడిన పూనాయొడంబడికను తలక్రిందులు చేయవలెనని కొందరు ధైర్యముతో కేయు ప్రయత్నములకును కాంగ్రెసు ప్రతికూలసంస్థలే బలము నిచ్చుచున్నవి. కాంగ్రెసు చెప్పుచున్న మాటకాక బ్రిటిషు ప్రభువువారును వైస్రాయిగారును యీ సమస్య పరిష్కారమునకు ఆ సన్నిధులే యాటంకముగ నున్నటుల దెలుసుకొన గోరెదము.

బ్రిటిషు ప్రభుత్వము యీ సమస్యలు భారతీయులు దమలోదాము పరిష్కరించుకొనవలసినవేయని యొక్కమాట అన్నయెడల వెంటనే బారొకమెట్టు దిగగలరు. సమాధాన మార్గమునకు రాగలరు. భారతమంత్రి జిన్నాగారు ప్రకటించిన విమోచనదినమును ఖండించుటయు, కాంగ్రెసుమంత్రివర్గములపై ముస్లింలీగు చేసిన ఆరోపణలను విచారించ నవసరము లేదన్నటుల మౌనము వహించుటయు ముస్లింలీగువైఖరిలో గొంతమార్పును గలుగజేసియుండవలెను. అయినను అట్టిది కానరాదు. ఇప్పుడు లిన్‌లిత్‌గోప్రభువు చేసిన విజ్ఞప్తినిబట్టి మైనను కాంగ్రెసుతో సమరసమగు నేర్పాటునకు వచ్చెదరాయని యడిగెదము. రాకున్న భారతదేశమునకీ అనుకూలసమయమున కీడు చేసిన వారయ్యెదరు. కాంగ్రెసు నాయకులు ముస్లింలీగుతో రాజకీయ మత విషయములను చర్చించి నిర్ణయము చేసుకొనుటకు సిద్ధముగనే యున్నారు. న్యాయంగీకారముగానుండు సూచనలను జేయుటకిదే సమయము. వానిని సమయము వచ్చినపుడు ఆలోచించుటకు స్వయముగ తగినంత సహాయము జేయునటుల వైస్రాయిగారు సిద్ధముగానున్నటుల జెప్పుచున్నారు. ముస్లింలీగు నాయకులును నిమ్నజాతి నాయకులును యితర అల్పసంఖ్యాక జాతులవారును భారత భవిష్యదభివృద్ధిని ప్రధానముగ నెంచి కాంగ్రెసుతో సమాధానమునకు రావలెనని కోరుచున్నాము.

ఈ సమాధానము కుదురక కాలవిలంబనము జరుగునెడల బ్రిటిషుప్రభుత్వమును వైస్రాయియు జేయగలిగిన దేమియను లేదా? శాసనసభలందు అత్యధిక సంఖ్యాకబలము గల మంత్రులు అధికారమున నుండగలిగియు నుండకుండ విలసిన పరిస్థితి యేర్పడినపుడు, అది సాధ్యమైనంత త్వరలో పరిష్కారము కావలెనని కోరుదు, ప్రజలపక్షమున భారమును వహించి బాధ్యతతో ప్రభుత్వమును నడుపవలసిన సమయమున మంత్రులు అధికారములో లేరని విచారమును దెల్పుచున్న పుడిట్టిపరిస్థితి బోగొట్టునట్టి బాధ్యతయు వైస్రాయిమీదను బ్రిటిషుప్రభుత్వముమీదను గలదనియే చెప్పగలము. బెంగాలులోను పంజాబులోను ప్రభుత్వము తమ యిష్టప్రకారము సాగుచున్నదికదాయనియు, ఆ ప్రకారమే ఆ ప్రధానమంత్రులు ఆశించిన విధముననే యితర రాష్ట్రములందును జరుగవలెననియు దలంచుట కవకాశములేదు. ప్రజాస్వామ్యపద్ధతుల నెరింగిన బ్రిటను, కాంగ్రెసు అధికారమున నున్నపుడు అల్పసంఖ్యాకుల కెట్టి అన్యాయములును జరుగలేదని విశ్వసించునెడల, వారు చేయు నాక్షేపణలు కేవలము నిరాధారములనియెంచినయెడల వెంటనే కాంగ్రెసు కోరినటుల భారత స్వయంనిర్ణయాధికారమును ప్రకటించుటయే ధర్మము. నిన్న వైస్రాయిగారు చేసినప్రకటన అందుకు దారితీయుననియే సమ్మోదము. వివిధ రాజకీయపక్షనాయకులును యే విధముగ సమాధానమునకు రావచ్చునో ఆలోచించుటయు మంచిది.

ఇటలీ - హంగేరీ

ఇటలీ విదేశాంగమంత్రి కౌంటు కియానోగారికిని హంగేరీ విదేశాంగ మంత్రి కౌంటుపాల్‌కీగారికిని కొద్దిరోజుల నుండియు జరుగుచున్న సంభాషణ బాల్కను రాజ్యములలోనికి బోల్షివిక్ ఉపద్రవము రాకుండ కట్టుదిట్టములు చేసుకొనుటకని స్పష్టమైనది. హంగేరీమీదికి సోవియటు దండయాత్ర వచ్చినయెడల ఇటలీ సైనికసహాయమును బంపుటకు నంగీకరించెనని నేటి రోం రేడియో బ్రాడ్‌కాస్టువార్త దెల్పుచున్నది. హంగేరీ తనకు రావలసిన ట్రాన్సిల్వేనియా దేశపు తగాదా నట్టేయుంచి బోల్షివికు ఉపద్రవము గలుగకుండ జేసుకొనుటయే అవసర కర్తవ్యముగ భావించినట్లును అందు దెలుపబడినది. జర్మనీగూడ ఒకప్పుడట్లు భావించెను. నాజీజమునకు బోల్షివిజమునకును యీ విధముగ పొత్తు కలియునని యెవ్వరును అనుకొనలేదు. రష్యాతో ఒడంబడిక కుదిరినప్పటి నుండియుజర్మనీ మహోపకారము జరిగినటుల దలంచుచుండెను గాని రష్యా అటు బాల్టికు రాజ్యముల మీదికిని స్కాండినేవియను ద్వీపకల్పముమీదికి ధ్వజము వెడలునని సందేహించలేదు. ఇప్పుడు అటుపూర్తియైనపిదప యిటు బాల్కను రాజ్యములమీదికి మాత్రము రాకుండునా యని తలంచుటకు మంచి అవకాశములు గల్గినవి.

యూరోపులో రష్యాసామ్రాజ్యము పూర్వోన్నతస్థితి యందెటులనుండునో అటుల జేసుకొనుటకును రష్యా యెట్టి తాకిడి లేకుండ సుస్థితముగ నుండుటకును దగినకట్టుదిట్టముల జేసుకొనుచున్నటుల కొందరు చెప్పెదరు. ఈ పనులను పరదేశాక్రమణ మనవలెనో, చిన్నరాజ్యములపై దండెత్తుటనవలెనో, రష్యాలోకోపకారమే ఇటుల జేయుచున్నదనవలెనో దెలియుటలేదు. ఒకటిమాత్రము ప్రత్యక్షముగ గాన్పించుచున్నది. జర్మనీ పోలెండుపై దండెత్తి కొంతవరకు విజయము గాంచినను రష్యా సహాయముతో పశ్చిమరంగమున నిలవదొక్కుకొనవచ్చునను నాశలు పోయినవి. ఆర్థికముగను సైనికముగను రష్యా సహాయము చేయుననుభ్రమపీడుచున్నది. ఇటలీ రష్యాయెడవహింపనున్నవైఖరితో హెర్ హిట్లరు గుండెలలో గాలము పడినది. నిన్న చేంబర్లేనుగారి ఉపన్యాసముతో నిశ్చయము వెల్లడియైనపుడు, ఇటలీ రష్యాకు ప్రతికూలముగా ఫిన్లాండుకు సహాయము జేయునపుడు, జర్మనీ ఆ సహాయము నాపుటకు సంకోచించునపుడు జర్మనీభవిష్యత్తు యేమగునామని ఆయన భయపడకతప్పదు. బాల్కను రాజ్యములన్నియును ఫిబ్రవరి 2, 3, 4 తేదీలలో సమావేశమై బోల్షివికు బెడద రాకుండ చేసుకొనుటకు ప్రయత్నముల జేయును. ఇటలీయందు ప్రాధాన్యమును వహించగలదు. ఫిన్లాండు యుద్ధము ఆవిధముగ సాగుచుండుటవల్ల రష్యావైఖరి ప్రపంచమునకు ప్రకటితమై మిత్రమండలిబలము యెక్కువగుచున్నది. జర్మనీవైఖరి ఇటలీ హంగేరీ సఖ్యముతో మారవలెను; లేదా మహానంగామునకు సిద్ధము కావలెను. ఇందు ఇటలీ తటస్థముగనున్నను ముఖ్యమగు స్థానమును వహింపగలదు. బాల్కను రాజ్యముల మైత్రి మిత్రమండలివిజయమునకు దోడ్పడగలదు.

బెంగాల్ కౌన్సిల్

ఋణదాతల బిల్లుపయి చర్చ

కలకత్తా, జనవరి 10:—

నేటి సాయంకాలము బెంగాల్ లెజిస్లేటివు కౌన్సిల్‌వారు ఋణదాతల బిల్లుపై క్లాజువారిగ చర్చజరిపిరి. 13 క్లాజులకు 150 సవరణలను సభవారు పూర్తిచేసిరి. తిరిగి సభ రేపు ఈవిషయము చర్చించును. రాష్ట్రీయ శాసనసభవారు యిట్టిశాసనమును చేయవచ్చునా యనువిషయమై నిర్ణయము తరువాత గావించెదనని అధ్యక్షుడు చెప్పెను.

(అ. ప్రె.)

గాంధీమహాత్మునియం దచంచల విశ్వాసము

రాష్ట్రీయ మహాసభయందు తీర్మానములపై చర్చ

సోషలిస్టుల సవరణలన్నియు ఓడుట

మహాసభ ముగింపు

(స్వకీయ విలేఖరి)

ఏలూరు, జనవరి 10:—

10-వ ఆంధ్రరాష్ట్రరాజకీయమహాసభ నిన్నమధ్యాహ్నము 4 గంటలకు ప్రకాశంపంతులుగారి అధ్యక్షతను సమావేశమయ్యెను. ఆదినమే శ్రీ వేనువరపు రామశాస్త్రులుగారును, అయ్యదేవర కాళేశ్వరరావుగారును వచ్చియుండిరి.

ప్రథమమున శ్రీమతి మరింగంటి భట్టారమణమ్మగారిచే వందేమాతరగీతము పాడబడెను.

అనంతర మధ్యక్షస్థానమునుండి ఈ క్రింది తీర్మాన ముపపాదింపబడి, ఏకగ్రీవముగా ఆమోదింపబడెను.

సంతాప తీర్మానములు

1. ఆంధ్రరాష్ట్రమున కాంగ్రెసు కార్యక్రమమును చురుకుగ ప్రశంసనీయముగా నిర్వర్తించి ప్రజలప్రేమకు పాత్రులైన కాంగ్రెసుభక్తులు 1. డి. ఎల్. ఎన్. రాజు, 2. నిశాల వీరభద్రరావు, 3. కాసు వెంకటరెడ్డి. 4. మాచిరాజు రామమూర్తి, 5. బొమ్మగంటి రామమూర్తి, 6 ఓ. లక్ష్మణస్వామిరావు, 7. చల్లపల్లి లక్ష్మీనారాయణ, 8. భాగవతుల మహాలక్ష్మమ్మ, 9 వాసిరెడ్డి పెదపిచ్చయ్య, 10. శెట్టిపల్లి వెంకటరత్నం 11 గాడిచెర్ల రామమూర్తిగార్ల అకాల ఆకస్మిక మరణములవలన ఆంధ్రదేశమునకు కలిగిన నష్టమునకు విచారించుచూ, వారి కుటుంబములకు సానుభూతిని దెలుపుటకు తీర్మానించడమైనది.

2. ప్రసిద్ధాంధ్రులును, ఆధ్యాత్మికసైతికజీవితమున ఆదర్శ పాయులును అగు సర్ ఆర్. వెంకటరత్నంనాయుడు, వేమూరి రామకృష్ణరావుగార్ల యొక్కయు చరిత్ర చతురానన చిలకమూరి వీరభద్రరావుగారి యొక్కయు, సుప్రసిద్ధ కవీశ్వరులగు పానుగంటి లక్ష్మీనరసింహంగారి యొక్కయు హిందూదేశసేవకసంఘమునకు చెందిన హరిజనోద్యమమున ప్రాధాన్యముగ కృషి యొనర్చిన వి. వెంకటసుబ్బయ్యగారి యొక్కయు మరణములవలన ఆంధ్రదేశమునకు కలిగిన నష్టమును స్మరించుచూ వారికుటుంబములకు సానుభూతిని తెలుపుటకు తీర్మానించడమైనది.

మహాత్మునియందలి విశ్వాసము

తరువాత శ్రీయుత మొదలికంటి తిరుమలరావుగారు, ఈ సమావేశమునందు గావింపబడిన ముఖ్య తీర్మానమును గాంధి మహాత్మునియందు విశ్వాసమును దెల్పుదానిని ప్రతిపాదించిరి. అది యిటవరలో ప్రకటింపబడినది.

తీర్మానము నుపపాదించుచూ శ్రీ తిరుమలరావుగారు మహోపన్యాస మొనరించిరి. ఈ తీర్మానమును గురించి ఆలోచించునపుడు ముఖ్యముగా ప్రస్తుతము దేశమున్న స్థితియూ, కాంగ్రెసు గత 20 సంవత్సరము నుండియూ జేయుచున్న కృషియూ, పరిణామములూ సింహావలోకనము జేసినగాని, ఈ తీర్మానముయొక్క పరిపూర్ణార్థము గోచరింపదని ప్రస్తుతము దేశము క్లిష్ట పరిస్థితులకు వచ్చినది. దేశము ముందున్న ముఖ్యసమస్య గత రెండు దశాబ్దములనుండియూ, దేశము (స్వాతంత్ర్య మార్గమునందు ముందుకు నడిపించుచూ వచ్చుచున్న నాయకత్వము నందు విశ్వాసముంచి, ఆ నాయకత్వము క్రిందనే గమ్యస్థానమునకు జేరప్రయత్నించుటయే కాక, ఆ నాయకత్వమును త్రోసివైచి, మరొక నాయకత్వమును వెలకొల్పి తద్వారా స్వాతంత్ర్య సంపాదనచేయ ప్రయత్నించుటయా యనునది. దేశమునందు ప్రస్తుతకాలములో అనేక భిన్నభిన్నమగు ఆదర్శములు, విధానములు ప్రచారములోకి వచ్చినవి. ఒకవైపున ముస్లిం లీగువారి పాకిస్తాన్ ఉద్యమము, మరొకవైపున, రష్యాపద్ధతి అవలంబించినగాని దేశమునకు మోక్షములేదనెడి వారిప్రభావము యిట్టివన్నియు ప్రచారము చేయబడుచున్నవి. ఈ పరిస్థితులలో దేశహృదయము బాగుగా ఆకళింపులు నాయకుడుగాని, దేశమునకు పనికలేదు ఇతరమిత్రులు నడుపునట్లు దేశము దమితయుత్సాహమున్నదిగాని ఆ యుత్సాహమునంతటినీ, సరియగుతోవలోనికి, కట్టుదలచేసి, ఫలోన్ముఖము జేయింపగల సమర్థత నాయకునకు కలవలెను. అట్టి నాయకుడు ప్రస్తుతము గాంధీజీ తప్ప మరెవరునూ లేరనిరి.

తరువాత శ్రీ కె. కోటిరెడ్డిగారు తీర్మానమును బలపరిచిరి. వారు తమ యుపన్యాసమున ప్రస్తుత రాజకీయ పరిస్థితులన్నియూ సాకల్యముగా వివరించుచూ, బ్రిటిషు గవర్నమెంటువారు, కాంగ్రెసు కోరిన కోర్కెలను, హిందూ మహమ్మదీయ సఖ్యత జరగలేదను నెపమున తిరస్కరించుటనుగూర్చి ఖండించిరి. ముస్లిములు తాము భారతదేశములో నివసించు అందరి యొక్క మతమువారు గాక, తాము ప్రత్యేక నేషన్ యని నటవారి సంకుచిత దృష్టియును వెల్లడించు నున్నదనిరి. మహమ్మదీయులు భారతదేశమందు మాత్రమే లేరు. చైనా యందును, రష్యాయందును మహమ్మదీయులు లక్షసంఖ్యాకులు గలరు. గాని, వారు తాము రష్యనులుగను, చైనాదేశీయులుగనే భావించుకొనుచున్నారు గాని తాము ప్రత్యేక జాతివారమనుకొనుట లేదు ప్రత్యేక నియోజకవర్గముల కోరుట లేదు. కాని జిన్నాగారి నాయకత్వము క్రింద మహమ్మదీయులు విపరీత కోర్కెలు కోరుచున్నారు. యిందులకు కారణము కాంగ్రెసు ముహమ్మదీయులతో తగినంత విశ్వాసము సెలకొల్పలేకపోవుటయె యుండవచ్చును. గాని కాంగ్రెసు యిదివరకు ఏదైన పొరపాటుచేసిన, ఆ పొరపాటు ముస్లిములు అన్యాయపు కోర్కెలగూడ సంతృప్తిపర్చదలచుటయే, కోరరాని కోర్కెలు సంతృప్తిపర్చబడిన కొలదీ అవి ఎక్కువసును గాని తక్కువ గావు. మహమ్మదీయులు తమ భాష, విజ్ఞానము మున్నగువాని రక్షణవిషయమై అవధరణను, న్యాయమును యను రక్షణలు కోరవచ్చును. ప్రాతినిధ్యము నందును వారి సంఖ్యనుబట్టి కోరవచ్చును గాని, అధిక సంఖ్యాకులకు అల్పసంఖ్యాకులకంటె తక్కువ ప్రాతినిధ్యమును, అల్పసంఖ్యాకుల కధికసంఖ్యాకులకంటె అధికప్రాతినిధ్యమును లభింపజేయునటుల విపరీత కోర్కెల నెవరునూ ఎన్నడును మన్నింపజాలరు.

సోషలిస్టుల సవరణ

తరువాత శ్రీయుత ముగిపల్లె రామారావుగారు తీర్మానము మూడవ భాగములో అచిరకాలములో అనివార్యమగు శాసనోల్లంఘనమును జయప్రదముగ సాగించగల నాయకుడు పీఠికాకే (గాంధిజీ యొకరే) అనియు గట్టిగా నమ్ముచున్నారు. అనుపదములు తీసివేయవలసినదనియు దానికిమారు దేశమంతయూ, ఆంధ్రదేశము ముఖ్యముగను సత్యాగ్రహమునకు సర్వసిద్ధముగాయున్నదనియూ, రాజీపద్ధతి వదలివేయవలసినదనియూ అ. భా. కాంగ్రెసు సంఘమువారికి తెలుపుచున్నారు, అను మాటలు చేర్చవలసినదనియూ; తీర్మానము నాలుగవ భాగములో ఈ సంవత్సరము స్వాతంత్ర్యోత్సవము జరుపుటకుగాను స్వాతంత్ర్య ప్రతిజ్ఞలో గానింపబడిన మార్పులవలన సత్యాగ్రహమందును, ఏతద్దుద్యమముయొక్క భావ ప్రకటనమందును సంపూర్ణ భక్తివిశ్వాసములగల వారెవరో అట్లుగాక, తాత్కాలికమైన యుక్తిగ సత్యాగ్రహమును కేవలము ఒక యుపాయముగ ఎంచువారెవరో తేలగలదనియూ ఈ సభవారభిప్రాయపడుచున్నారు" అను మాటలు తీసివేయవలసినదనియూ సవరణదెచ్చిరి.

సవరణవిషయమై మాట్లాడుచూ వారు, ఏ నాయకత్వమైననూ సరే స్వాతంత్ర్య పోరాటము సాగింప ప్రజలుసిద్ధముగా యున్నారనియూ, గాంధీగారి నాయకత్వము అందరికీ వాంఛనీయమే యనియూ, అంతమాత్రమున వారొకరే యని ప్రత్యేకించుట తగదనియూ, నుడివిరి. తరువాత ఆంధ్రదేశం అంతా యుద్ధమునకు సిద్ధముగయున్నదని గాంధిజీకి దెలిసిన యుద్ధము ప్రారంభించుటకు వారి కుత్సాహము శక్తి యనుసుడించునుగాని, ఈ సవరణవలన అపాయ మేమియూ, గలుగదనియూ, నడుపుచూ, కాంగ్రెసు కార్యనిర్వాహకవర్గమువారు, యింకనూ ఏమి పోరాటము ప్రారంభింపకుండా తలుపులు తెరచుకొని కూర్చున్నామనుటబాగుగా లేదనియూ, బ్రిటిషువారెవుడో తలుపు మూసివేసినారనియూ నుడివిరి. అనిగాక వెంటనే శాంతియుత స్వాతంత్ర్య పోరాటము ప్రారంభింపని యెడల, యువకులలోని యుత్సాహముకట్టుతెగి దౌర్జన్యయుత యుద్యమముగూడ తలయెత్తు అపాయమున్నదనియూ నుడివిరి.

తరువాత శ్రీ పోలూరి నాగభూషణంగారు, తీర్మానం మొదటిభాగములో పారిపార్శ్వికపెంపొందించ వలసినదిగ ఆంధ్రమహాజనులను కోరుచున్నారు. అనుటకు మీరు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘమువారిని కోరుచున్నారు. అని యుండవలెనను సవరణను మునిపల్లె రామారావుగారి సవరణవంటి సవరణనుగ ప్రతిపాదించిరి. ముఖ్యముగా నాలుగవ భాగములోని మొదటి పేరా, కాంగ్రెసు సేవకులలో వివిధ యుద్దేశములు గలవారి విషయమై జనాభాలెక్కల జేయుగు చేయు విధముగ యున్నదనియూ అది వాంఛనీయముగా దనియూ నుడివిరి.

తరువాత శ్రీ చి. శంకరయ్యగారు తీర్మానం రెండవ భాగములో ఆశ్రుతనయున్న "ఎంతోపు వెలిబుచ్చుచున్నారు" అనుటకు బదులు "తీవ్రమగు అసమ్మతి దెలుపుచున్నారు" అని సవరింపవలసినదని యుపపాదించిరి

తరువాత శ్రీ కృష్ణదేవంటి వెంకటేశ్వరరావుగారు మాట్లాడిరి.

శ్రీ కల్లూరి సుబ్బారావుగారు

అనంతరము శ్రీ కల్లూరి సుబ్బారావుగారు తీర్మానమును సమర్థించుచూ, సత్యాగ్రహి ఎప్పుడును తీవ్రమగు పదప్రయోగము చేయకనియూ, ప్రతిపక్ష పోరాటము చేసినవారుగూడ సంతాపము మాత్రము వెలిబుచ్చునని యూ, ఆ పదము అలోచించియే వేయబడినదనియూ నుడివిరి. తరువాత కాంగ్రెసులోని పారిపార్శ్వికము గురించి మాట్లాడుచు, ఎల్లరును, కాంగ్రెసులో జేరవలెనని కాంగ్రెసు ఉద్దేశ మగుటవలన కాంగ్రెసులోనికి నీతిపరులు, అవినీతిపరులు అందరూ చేరుచుండుటవలన కాంగ్రెసులో అపుడపుడు అపరిశుద్ధత కాన్పించుచుండుట జరుగుచున్నదనూ, గంగానదియం దసేమము జలములు ప్రవేశించినను గంగ అపరిశుద్ధ కానటుల, కాంగ్రెసు గూడ అట్టిఅలవాటును, పారద్రోలి స్వచ్ఛతను పెంపొందింప జేయవలయు నిరి వెంటనే యుద్ధము ప్రారంభింపవలె నను వాదన విషయములో, ప్రపంచ మహా సామ్రాజ్యములలో నాయకమణియని యనిపించుకొను బ్రిటను గూడ జెకోస్లోవాకియాను కబళించుట జరిగినపుడే యుద్ధమునకు జెళ్లక అరకొరకాము బలము వచ్చు నంతవర కోపికబట్టి యుద్ధమునకు గడంగుట చూచితిమనియూ, అటుల గాక అపుడే యుద్ధము ప్రారంభించినచో ఏమి జరిగియుండెడిదో దురూహ్యమనిరి. కనుక గాంధిజీని నాయకునిగా అంగీకరించినపుడు వారెపుడు యుద్ధమునకు దిగి అపుడుమాత్రము నడుచుటకు సంసిద్ధులుగా నుండవలెనని నుడివిరి.

అ. కాళేశ్వరరావుగారు

తరువాత కాళేశ్వరరావుగారు మాట్లాడుచూ, నాయకుడు యుద్ధమునకు ఆజ్ఞయిచ్చుటకు పూర్వము పైకులవిషయములగూర్చి బాగుగా తెలిసికొను అవసరము గలదనియూ, అందువలన ఎవరికిభిప్రాయములు ఎట్లున్నవో తెలిసికొనుటకు స్వాతంత్ర్యోద్యమములో ఏర్పర్చబడిన మరతులలో ఏమియూ వాస్తవ లేదనియూ నుడివిరి.

ఇంకనూ మాట్లాడవలసినవారుండుటచే చర్చ లేపటికి వాయిదా వేయబడెను. నిన్న మహాసభయందు ప్రవేశపెట్టబడిన ముఖ్య తీర్మానము నేడు 12½ గంటలవరకు చర్చ సాగెను అప్పుడు సభ్యులు నోరగ చేచి చర్చ ముగిసితిమి అనుటకు లేదను తీర్మానము గావింపగా, మరొకసారి బలపరిచి దానిపై ఓట్లు తీసికొనబడెను

ఎవరెవరు ప్రతిపాదించినవారి తరపున ఓట్లు లెక్కింపబడి చర్చ ముగింపవలసిన దనునారికి 325 ఓట్లు, 75 ఓట్లు ప్రతికూలముగ నున్నవి కుండుటచే చర్చ ముగింపబడెను. తరువాత శ్రీ మునిపల్లె రామారావుగారి సవరణయు, శ్రీ నాగభూషణంగారి సవరణయు ఓటుకు పెట్టబడగా, మొదటిదానికి 125 ఓట్లు అనుకూలమగుచున్నవి, రెండవదానికి 106 ఓట్లు అనుకూలముగాను, 184 ఓట్లు ప్రతికూలముగాను వచ్చుటచే రెండు సవరణలును ఓడిపోయెను. తరువాత అసలు తీర్మానము ఓటుకుపెట్టబడుటకు పూర్వము శ్రీ అల్లూరి సత్యనారాయణగారు రామలక్ష్మీయులు తమసవరణ వెనుకకు తీసికొనుటకు సంసిద్ధులైనారు అందువలన చింతింపవలసిన అవసరము లేదనియు, వారు తీర్మానమునకు వ్యతిరేకముగా ఓటుచేసిన, అందువారు గుర్తించు ముఖ్యశేషస్వాతంత్ర్యమునకు సంబంధించిన విషయములకు గూడ వ్యతిరేకించుచున్నట్లు కన్పడునని యూ, తీర్మానమున కనుకూలముగ ఓటు చేసిన వారందరి ఆక్షేపణీయాంశములకు కూడ అంగీకరించినట్లు పరిగణింపబడుననియూ, అందువలన వారుపక్షీయులెవరునూ తటస్థముగా నుండవలయునని యూ గోరిరి.

తీర్మానమును ఓటునకు పెట్టగా, ప్రతిఘటనము లేకుండున ఏకగ్రీవముగా అంగీకరింపబడియుండెను.

తరువాత శ్రీ అంగిశెట్టి అయ్యంగారి ఆంధ్రరాష్ట్రతీర్మానము అంగీకరింపబడి మహాసభ జయప్రదముగా ముగిసెను.

ఈ మధ్యాహ్నము ఆహ్వానసంఘమువారు ప్రతినిధులందరకు విందు గావించిరి.

స్థాయిసంఘతీర్మానము ప్రతిఘటనలేకుండ నెగ్గెను

ఇండియామంత్రి వైఖరికి అసమ్మతి

ఏలూరు, జనవరి 10:—

ఆంధ్రరాష్ట్రీయ మహాసభ నేడు ఉదయము తిరిగి సమావేశమైనప్పుడు విషయనిర్ణయసభలో నిదివరకే ఆమోదింపబడి యుండిన స్థాయిసంఘ తీర్మానము, సవరణలతో మహాదీర్ఘముగా చర్చింపబడెను. డా॥ భోగరాజు పట్టాభిసీతారామయ్యగారు విగ్రహ కన్నిటికిని చక్కని సమాధానము లొసగిరి. సత్యాగ్రహము, అహింసయొక్క నిజమైన అర్థమును ఆయన స్పష్టపరచెను సవరణలన్నియు నిరాకరింపబడెను. అతి ముఖ్యమగు ఈ తీర్మానముపై వామపక్షమువారు తటస్థముగా నుండుటచే తీర్మానమునకు అసమ్మతి దెలుపుచు ఓటిచ్చినవారెవ్వరు లేకపోయిరి.

ఆంధ్రరాష్ట్రీయు విషయమై ఇండియామంత్రి వైఖరిని ఖండించు మరియొక తీర్మానముగూడ ఏకగ్రీవముగా నంగీకరింపబడెను. సభ జయజయధ్వానములతో నత్యంత జయప్రదముగా పరిసమాప్తమయ్యెను. (తంతి

ఏలూరులో జాతీయ పతాకోత్సవము

ఏలూరు, జనవరి 9:—

నేడు ఉదయము పురమందిరమువద్ద శ్రీయుత ప్రకాశం పంతులుగారు జాతీయపతాకను ప్రతిష్ఠించిరి. జాతీయపతాకపై మొదట పోరాటమును ప్రారంభించిన ధీరులు ఆంధ్రులని ఆయన చెప్పెను. కాకినాడలో శ్రీయుత బులుసు సాంబమూర్తిగారి నాయకత్వమున పతాకా సత్యాగ్రహము జరిగెను తమ తిరువాత నాగపూరులో జరిగిన పతాక సత్యాగ్రహమునకు ఆంధ్రులు విశేషముగా నల్లియుండిరి. పతాక త్యాగ్రహము ఎప్పుడును దౌర్జన్యవిరహితముగా జరిగియుండెను. ఇక ముందుగూడ ఆంధ్రులు జాతీయపతాక ప్రతిష్ఠను దౌర్జన్యవిరహితముగా కాపాడెదరుగాక యని ఆయన ఆశించెను. (ప్ర. వి. తంతి)

తగినంత సహాయము జేయునటుల వైస్రాయిగారు సిద్ధముగానున్నటుల జెప్పుచున్నారు. ముస్లింలీగు నాయకులును నిమ్నజాతి నాయకులును యితర అల్పసంఖ్యాక జాతులవారును భారత భవిష్యదభివృద్ధిని ప్రధానముగ నెంచి కాంగ్రెసుతో సమాధానమునకు రావలెనని కోరుచున్నాము.

ఈ సమాధానము కుదురక కాలవిలంబనము జరుగునెడల బ్రిటిషుప్రభుత్వమును వైస్రాయియు జేయగలిగిన దేమియను లేదా? శాసనసభలందు అత్యధిక సంఖ్యాకబలము గల మంత్రులు అధికారమున నుండగలిగియు నుండకుండ విలసిన పరిస్థితి యేర్పడినపుడు, అది సాధ్యమైనంత త్వరలో పరిష్కారము కావలెనని కోరుదు, ప్రజలపక్షమున భారమును వహించి బాధ్యతతో ప్రభుత్వమును నడుపవలసిన సమయమున మంత్రులు అధికారములో లేరని విచారమును దెల్పుచున్న పుడిట్టిపరిస్థితి బోగొట్టునట్టి బాధ్యతయు వైస్రాయిమీదను బ్రిటిషుప్రభుత్వముమీదను గలదనియే చెప్పగలము. బెంగాలులోను పంజాబులోను ప్రభుత్వము తమ యిష్టప్రకారము సాగుచున్నదికదాయనియు, ఆ ప్రకారమే ఆ ప్రధానమంత్రులు ఆశించిన విధముననే యితర రాష్ట్రములందును జరుగవలెననియు దలంచుట కవకాశములేదు. ప్రజాస్వామ్యపద్ధతుల నెరింగిన బ్రిటను, కాంగ్రెసు అధికారమున నున్నపుడు అల్పసంఖ్యాకుల కెట్టి అన్యాయములును జరుగలేదని విశ్వసించునెడల, వారు చేయు నాక్షేపణలు కేవలము నిరాధారములనియెంచినయెడల వెంటనే కాంగ్రెసు కోరినటుల భారత స్వయంనిర్ణయాధికారమును ప్రకటించుటయే ధర్మము. నిన్న వైస్రాయిగారు చేసినప్రకటన అందుకు దారితీయుననియే సమ్మోదము. వివిధ రాజకీయపక్షనాయకులును యే విధముగ సమాధానమునకు రావచ్చునో ఆలోచించుటయు మంచిది.

నౌకాయుద్ధం

3 నావలు నష్టమయ్యెను

డన్బారుకాసిలు అను బ్రిటిషునావలోని ప్రయాణికులందరును రక్షింపబడిరి

లండన్, జనవరి 10:—

అప్ మిన్స్టరు అను లండను స్టీంరు ఉత్తర సముద్రములో మండగా దానిమీద జర్మను విమానములు బాంబులు వేసెను. ఆ నావమీద నావికులలో ముగ్గురు మరణించిరి. 58 మంది రక్షింపబడిరి. వారు ఇంగ్లాండు తూర్పు కోస్తాలోని ఒక రేవుకు చేరి క్షేమంగా చేరినవారిలో ఇద్దరు ప్రమాదావస్థలో నున్నారు. ఆ నావ మీద జర్మను విమానములు బాంబులు వేయగా నావికులు నున్న పడవలలోనికి ఎక్కుచుండగా, ఆ చిన్న పడవల మీద ఫిరంగులను బారువేసి ఆ విమానములు కొట్టెను. ఆ పడవలలోనికి నావికులు ఎక్కి తెడ్డువేసిపోవుచుండగా ఆ చిన్న పడవలమీద ఫిరంగులతో ఆ విమానాలు కొట్టెను. 17 గంటలసేపు నీటి మీద తేలుచుండి చిట్టచివరకు అప్ మిన్స్టరు అను ఆ బ్రిటిషునావ మునిగెను.

"టిక్ గ్రోవ్" బ్రిటిషు నావ

నిన్న జర్మనువిమానములు బాంబులు వేయుటవలె "టిక్ గ్రోవ్" అను 1985 టన్నుల బ్రిటిషునావ మునిగెను. నావికులు 21 మంది కలరు. ఓడకప్తాను తప్ప మిగిలిన నావికులందరును ఇంగ్లాండుతూర్పు కోస్తాలోని ఒక రేవుకు చేరిరి. వారిలో ముగ్గురు ఆస్పత్రిలో చేర్చబడిరి.

"మాంక్సు"

ఆస్లో, జనవరి 10:—

మాంక్సు అను నావతాలూకు నావికులలో కొంద రక్షింపబడిరని ఒక సార్వేస్టీ రుయొక్క కప్తాను తెలియజేసెను "మాంక్సు"యొక్క నావికులలో 7 మంది కన్పించుటలేదు.

నిన్న మునిగిన నావలు వరసలు

లండను, జనవరి 10:—

"అయివాక్ కాంక్రాక్" అను డెన్మార్కు నావయును, "ఫ్రిడ్జీ" అను డెన్మార్కు నావయును నిన్న ఉత్తరసముద్రములో జర్మను విమానాలు బాంబులను వేయుటవల్ల మునిగి పోయెను—అని నిన్న వార్తవచ్చెను. కాని అవి యింకను నీటిపైతేలుచున్నవి. అవి రేవుకు చేర్చబడునని తెలుచున్నాయి.

నిన్న జర్మనువిమానములు బాంబులు వేయుటవల్ల ఫ్రెడ్డీను బ్రిటిషునావ మునిగెను దానిలోని నావికులలో ఒక్కడు మాత్రము మరణించెను. మిగిలినవారందరును రక్షింపబడిరి

"మాంక్సు"

బర్లిను, జనవరి 10:—

పైకెత్తబడిన "మాంక్సు" అను నార్వేస్టీమరు 1343 టన్నుల నావ మంగళవారానికి తిరిగి మునిగెను. నావికులలో 7 మంది రక్షింపబడిరి.—అని హాలండులోని ఆ పట్టణంనుండి వార్త వచ్చెను.

"గారీ"

లండను, జనవరి 10:—

నిన్న ఉత్తర సముద్రములో జర్మను విమానములు బాంబులు వేయుటవల్ల "గారీ" అను బ్రిటిష్ నావ మునిగబడెనని నిన్న వార్తవచ్చెను. ఆ నావలోని నావికులు 11 మందియును ఓడ కప్తానును నేడు స్కాట్లండులోని ఒక రేవుకు చేరిరి. వారు చెప్పిన విషయము లేవనగా:—జర్మను విమానములు ఆ నావమీద 50 గజముల ఎత్తున ఎగురుచు మరఫిరంగులతో కాల్చెను. ఓడ మునుగుచుండగా నావికులు చిన్న పడవలలో ఎక్కుచుండిరి. చిన్న పడవలలో ఎక్కుచుండినను వారిమీద కూడా విమానములు మరఫిరంగులను బారు చేసి కాల్చెను. అప్పుడు వారు తిరిగి ఓడమీదకు ఎక్కిరి. తిరిగి మరొక చిన్నపడవలో ఎక్కిరి. దానిమీదకూడా మరఫిరంగులు బారుచేయబడుటవల్ల ఆ చిన్న పడవకూడా తగులబడి పోయెను. ఇంతలోనే కొలదినిమిషములలో ఒక డెన్మార్కు స్టీమరు వచ్చెను అప్పుడు ఆ జర్మనువిమానములు పారిపోయెను. ఒక నావికుడు నీటిలో ఒక గంటసేపు యీదుచు ప్రాణరక్షణ కొరకు పోరాడుచుండెను. ఆ డెన్మార్కు దేశపు స్టీమరు ఒక చిన్న పడవను దించి అతనిని రక్షించినది. తుగిలిపోవుచున్న గారీ అను నావమీదనున్న నావికులను కూడా రక్షించెను.

నిన్న "నార్తుపుడ్" మునుగలేదు

లండను, జనవరి 10:—

నిన్న జర్మనువిమానములు "నార్తుపుడ్" ను బ్రిటిష్ నావపై 40 బాంబులను వేసెను. మరఫిరంగులను కూడా బారుచేసి కాల్చెను. నార్తుపుడ్ నావమీదనుండి తిరిగి ఫిరంగులతో ఆ విమానాలమీద కాల్చగా ఆ విమానము తోకకు దెబ్బతగిలెను రెండు జర్మను విమానాలు కలిసి 10 నిమిషములలో 40 బాంబులు వేసెను నావమీద నావికులలో ఎవరికిని అపాయము కలుగలేదు ఈ నావ 1146 టన్నుల నావ.

నిన్న మునిగిన "డన్బారు కాసిల్"

నిన్న 10 వేల టన్నుల నావయగు డన్బారు కాసిలు అను ప్రయాణీకుల నావలో ప్రయాణీకులు 48 మంది కలరు ప్రయాణీకులను నావికులను కలిసి 250 మంది కలరు. ప్రయాణీకులందరును రక్షింపబడిరి. నావికులలో ఇద్దరు కన్పించుటలేదు. నావ మునుగుటకు తగిలి బద్దలై 15 నిమిషములలో మునిగెను. మధ్యభాగము ఓడ బద్దలైనప్పుడు ఆ ప్రేలుడువల్ల మరణించిరి. నావికులు, ప్రయాణీకులు చాలా ధైర్యసాహసములతో ప్రవర్తించిరి "డన్బారు కాసిల్" ఇంగ్లాండునుండి దక్షిణాఫ్రికాకు పోవుచున్నది. రేవులో బయలుదేరిన గడియలకుమ్ముట మునిగెను. దీనికి జైనాతీ యుద్ధనావల రక్షణ కలదు.

కొండకుతగిలి పగిలిననావ

యూనియను కాసిలుకంపెనీవారి గవాత్ షే కాసిల్ అను 7 వేల టన్నులనావ స్కాట్లండు పశ్చిమ కోస్తాలోని ఒక కొండకు గత సోమవారం ఢీకొనెను. నావ ఇంకను ఆ కొండలవద్దనే యున్నది. ఓడ కొంత చెడిపోయెనుగాని పూర్తిగా నష్టము కాజాలదు. ఓడ కప్తానుతో సహా నావికులు 12 మంది యున్నారు. ఆ నావమీదనున్నారు. వీరు మరొక చిన్నపడవలో రక్షింపబడిరి యుద్ధారంభ మాసములో యీనావనే కాసిల్ అను నావను జర్మను జలాంతర్గాములు వెంటాడి యుండగా వానిని తప్పించుకొని చాలా సాహసమైన సముద్రప్రయాణమును చేసియుండెను. ఈ నావమీద ప్రయాణీకులు లెవరునులేరు.

లండను, జనవరి 10:—

రుత్ నేగోల్ పూర్తిగా పగిలి పోయినది. నావ ఇక పనికిరాకుండా నష్టమైంది.

ఫ్రెంచి స్టీమరు మెట్టబడెను

లండను, జనవరి 10:—

"మాంటోబాన్" అను 4191 టన్నుల ఫ్రెంచి నావ ఇంగ్లండు యీశాన్య కోస్తాదగ్గర గత మంగళవారంనాడు మెట్టబడెను. ఓడ కప్తానును, ముగ్గురు నావికులును దానిమీదనే యున్నారు. మిగిలిన 34 మంది నావికులను ఒక చిన్న పడవలో ఎక్కి దడ్డుచేరిరి.

400 మంది జర్మనులు అమెరికానుండి రష్యామీదుగా జర్మనీ చేరెదరు

న్యూయార్కు, జనవరి 10:—

"లాలంబసు" అను జర్మనరవాణాదారీనావ అమెరికా సముద్రతీరంవద్ద ఆగ్నిప్రమాదం మునుగుకొనెను ఆనావలోని నావికులు ఎల్లిస్ దీవిలో నిర్బంధులైయున్నారు. ఆనావికులలో 400 మంది సైన్యంలోచేరుటకు అర్హమైన వయస్సు గలవారు ఎల్లిస్ దీవినుండి విడుదల యుబడి అమెరికాలోని సాన్ ఫ్రాన్సిస్కో రేవుకున్న ఇరవై పిక్కతీరపు రేవులకును చేర్చబడుగుదు అచటనుండి వారు జపాన్ స్టీమర్లలో ఎక్కి జర్మనీకి పోయెదరు. బహుశః రష్యామీదుగా జర్మనీకి చేరెదరని తెలియుచున్నది. పైన్యంలో చేరుటకు అనర్హమైన వయస్సుగలవారందరును ఎల్లిస్ దీవిలోనే ఉంచబడుదురు. ఏదైనా తటస్థరాజ్యాల నావలలో వీరు ఎక్కి పోవుటకు చోటులభించే వరకు అచటనే నిర్బంధితులుగా ఉంచబడుదురు.

అప్ మిన్స్టరు

అప్ మిన్స్టరు అను బ్రిటిష్ నావలో ఉండిన నావికులు 18మంది మాత్రమే వారిలో 10 మంది రక్షింపబడిగి పైన ఉదహరించిన రీతిగా 53 మంది కొరకు

జర్మను యుద్ధనావ శిథిలభాగములు

లోపెన్హాగెను, జనవరి 11:—

నార్వే శిథిలభాగములు కొన్ని డెన్మార్కు సముద్రతీరమునకు ఎక్కువగుటకు కొట్టుకొని వచ్చినవి. మందుగనికి తగిలి ధ్వంసమైన ఒక జర్మను యుద్ధనావ తాలూకు శిథిలభాగములే అవి యని ఊహింపబడుచున్నది. (రూటరు)

ఫిన్లాండు - రష్యా సంఘర్షణము

సల్లా రంగమున గొప్పయుద్ధం జరుగుచుండుట

మరుమాన్సుకు రైలుమార్గము తెగగొట్టబడుట

హెలిసింకి, జనవరి 10:—

సల్లా ప్రాంతమునకు రష్యాసేనలు అధికముగ పంపబడినవి ఇచట రష్యాసేనలకు ఫిన్లాండు సేనలకు గొప్పపోరాటము జరుగుచున్నదని వార్తలు వచ్చినవి. ఇప్పుడు యీరంగమున యుద్ధమువేడుచున్న రష్యాసైనికులు మొదటి తిరగబడుసైనికు లని తెలియుచున్నది. రష్యాసేనలపని జరుగుటకు కొరకులైన సేనాదళములను ఉద్యోగులనుండి తొలగించి 300 మంది క్రొత్త సేనాదళములు ఫిన్లాండుకు పంప రష్యాసైనికాధికారులు తీర్మానించుకొనినట్లు టెడెంకిపత్రిక స్టాకుహోం విలేఖరి తెలుపుచున్నాడు.

రష్యాసేనలు సరిహద్దులకు తగుమబడుట

హెలిసింకి, జనవరి 10:—

ఇతర రంగములందు యుద్ధము అధికముగ జరుగుటలేదు. సూమవాల్మి ప్రాంతమున రష్యాసేనలను రష్యా సరిహద్దులవరకు ఫిన్లాండు సేనలు తరిమివైచినవి. ఈ విధమున ఇప్పటికి నాలుగు రంగములందు రష్యాసేనలు సరిహద్దులవరకు తరుమబడినవని ఫిన్లాండు అధికారులు ప్రకటించుచున్నారు.

మరుమాన్సుకు రైలుమార్గము

లండను, జనవరి 10:—

మరుమాన్సుకు రైలుమార్గమును మరికొన్ని చోట్ల ఫిన్లాండుసైనికులు ధ్వంసము చేసిరని నోరు నగరమునుండి రేడియోద్వారా వార్త వచ్చింది.

ఫిన్లాండు కార్మికపక్షపు ప్రతినిధివర్గము

లండను, జనవరి 10:—

ఫిన్లాండునందలి పరిస్థితులను స్వయముగ చూచుటకై కొంతమంది ప్రతినిధులను ఫిన్లాండుకు పంపవలయునని ఫిన్లాండు కార్మికపక్షమువారు బ్రిటను కార్మికపక్షమువారికి పంపిన అభ్యర్థనను సానుభూతితో పరిశీలించి సర్ వాల్టరు సైక్రీ నోయెలు బేకరు జానజౌనిగారిని కార్మికపక్షపు ప్రతినిధులుగ ఫిన్లాండుకు పంపబ్రిటను కార్మికపక్షపు కార్యవర్గమువారు నేటిదినము జరిగిన సమావేశమున ఒక తీర్మానము గావించిరి.

హంగేరిపై రష్యా దాడివెలిగదో!

(*)

ఇటలీ హంగేరికి సైనికసహాయ మొసగును

లండను, జనవరి 11:—

కెయిరో, సాకింపంభామణలనురించి నోరువగర మునుండి న్యూయార్కుకు ఈక్రిందివార్తాఖ్యానము బ్రాడ్ కాస్టు చేయబడినది:—రష్యా సేనలు హంగేరిపై దాడివెళిలిన, హంగేరికి సైనికసహాయ మొసగ ఇటలీ అంగీకరించినది. బోల్షెవిజము ఉపద్రవము అధికమగుచుండుటచే ట్రాన్సిల్వేనియాపై తిరుగుబాటు హక్కులనురించి ప్రస్తావనను తాత్కాలికముగ విరమించుకొన హంగేరి ప్రభుత్వము వారు అంగీకరించిరి. కాని, ఫిన్లాండు యుద్ధము సాగుచున్నంతి కాలము రష్యాకూలల్ల బాల్కను రాజ్యములకు ఎట్టి అపాయము కలుగకుండ యే చెప్పవన్నును. యుద్ధమునందు తమకులకొనసాగవలెను ఉద్దేశముతో ఇటలీగారు తమబలమును వృద్ధి చేసికొనుచున్నారు. ఇటలీ కేవలము తటస్థముగ నుండుటలేదు. యుద్ధకార్యమున పాల్గొనుటలేదని మాత్రము చెప్పవలెను.

వార్తని ధారమైనది

బుడాపెస్టు, జనవరి 10.—

కొంటు సాకిగారు త్వరలోనే గోముకు వెళ్లి వరని బర్లిను పత్రికలయందు ప్రకటింపబడిన వార్త నిరాధారమైనదని హంగేరి ప్రముఖులు తెలుపుచున్నారు.

రష్యాసరిహద్దులవద్ద ఆఫ్గను సేనలు

రోమువార్త నిరాధారమైనదను ప్రకటన

ఢిల్లీ, జనవరి 11:—

ఆఫ్గనిస్థానపు సేనలు సిద్ధపరుచబడినవనియు ఆఫ్గనిస్థానమరష్యాసరిహద్దులవద్ద ఆఫ్గను సేనలు జతపరుపబడు చున్నవని రోము నగరమునుండి రేడియోద్వారా ప్రకటింపబడిన వార్త నిరాధారమయినదనియు ఆఫ్గనిస్థాను రష్యాస్నేహసంబంధములకెట్టి అవాంతరము కలుగలేదనియు కాబూలునందు ప్రచురింపబడు ఇస్లామిక ప్రకటించుచున్నది

జర్మని ముట్టడి

అమెరికా నుండి జర్మనికి ఎగుమతులు తగ్గుట

వాషింగుటను, జనవరి 10:—

మిత్రమండలి రాజ్యములు జరుపుచున్న అమెరికాముట్టడి ఫలముగ జర్మనికి ఎగుమతి చేయబడు అమెరికా సరకుల మొత్తము తగ్గిపోయిన దని అమెరికా ప్రభుత్వపు వాణిజ్యశాఖవారు ప్రకటించిన లెక్కలవల్ల తెలియుచున్నది. ఈ నవంబరు నెలలో అమెరికా నుండి జర్మనికి 3 వేల డాలర్ల విలువగల సరకులు మాత్రమే ఎగుమతి యయ్యెను. అక్టోబరు నెలలో 89 వేల డాలర్ల విలువగల సరకులు ఎగుమతి యయ్యెను. కడచిన సంవత్సరము నవంబరు నెలలో 85 లక్షల డాలర్ల విలువగల అమెరికా సరకులు జర్మనికి ఎగుమతి చేయబడెను.

1939 నవంబరు నెలలో జర్మనినుండి 21 లక్షల డాలర్ల విలువగల సరకులు అమెరికాకు ఎగుమతి చేయబడెను. 1938 సంవత్సరపు నవంబరు ఎగుమతులు విలువ 70 లక్షల డాలర్లు.

మిత్రమండలి స్వాధీనమైన జర్మని సరకులు

లండను, డిశంబరు 10:—

జనవరి 6-వ తేదిగో ఆంగ్లమండలివారమున జర్మనికిపోవుచున్న 6200 టన్నుల ప్రమాణము గల నిషిద్ధపు సరకులను మిత్రమండలి రాజ్యములు స్వాధీనపరచుకొనినవి. యుద్ధము ప్రారంభిమైనది మొదలు మిత్రమండలివారు 744 వేల టన్నుల సరకును స్వాధీనపరచుకొనిరి.

రాజీనామాలు—కార్మికపక్షపునిర్ణయము

లండను, జనవరి 10:—

కార్మిక సంఘపు కార్యవర్గము నేటిదినము సమావేశమై ప్రభుత్వమునందు జరిగిన రాజీనామాలు మార్పులనురించి చర్చనలిపిరి పార్లమెంటు సభలో ఈవిషయమై చర్చ జరిగిన పిమ్మట నిర్ణయము గావింపవలయునని తీర్మానించుకొనిరి

చేంబర్లేనుగారి యుపన్యాసము

పత్రికల వ్యాఖ్యలు

లండను, జనవరి 10:—

బ్రిటిషు ప్రధాని చేంబర్లేనుగారు మాంచెస్టరు హాలులో నిన్న చెప్పిన యుపన్యాసమును గూర్చి పత్రిక లిట్లు వ్రాసెను.

లండను టైమ్సు

చేంబర్లేనుగారి యుపన్యాసములో ఒక భాగము చాలా ప్రశంసింపబడినది. ఇంగ్లాండు మొత్తము మిత్రవర్గములో చేరిన రాజ్యాల గూర్చి ప్రస్తావించినవాక్యము లని. ఆ మిత్రమండలిలో టర్కీయున్న ఫిన్లాండును చేర్చబడియున్నవి. ప్రస్తుతం ప్రశంసించివారికిన్న బ్రిటిషువారికిన్న ఏర్పడిన మైత్రివలెనే ఇతర రాజ్యాలతో పరస్పరమైత్రి నృష్టి యగుటవల్ల ప్రపంచంలో వివిధ దేశాలన్నియు ఒక్క సోదర వర్గంగా వర్తించుటకు అవకాశ పడుచాయను తీర్పుపగలవు

డెయిలీ ఎక్స్‌ప్రెస్సు

చేంబర్లేనుగారు చాలా మనసు విప్పి ఉన్నదున్నట్లుగా చెప్పిరి.

ప్రజలలో యుద్ధసమయంలో చేయవలసిన త్యాగములను గూర్చి చేంబర్లేనుగారు గట్టిగా హెచ్చరించిరి. ఇట్టి హెచ్చరిక అవసరము.

డెయిలీ హెరాల్డు

ప్రజలు చాలా త్యాగములను చేయవలసియున్నది కాని కాయకష్టంవల్ల జీవించే కార్మిక జనులకంటెను ఎక్కువ సులభంగా దేశరక్షణ న్యాయభారమును భరించగలవారే ఎక్కువగా సమర్పించి త్యాగంచేయవలెనని చేంబర్లేనుగారు నొక్కివక్కాణించిరి.

అమెరికా పత్రికలు

న్యూయార్కు, జనవరి 10:—

చేంబర్లేనుగారు స్థిరసంకల్పంతో మాట్లాడినారు. ఎంతటి త్యాగమైనచేసి జయించితీరవలెనన్నారు. కాని ఉత్తరోత్తర ప్రపంచశాంతికి కావలసిన సాధనోపాయములను వారు మరచి మాట్లాడలేదు. జర్మనీయొక్క భయం తొలగిపోయినతర్వాత ఫ్రాంసు ఇంగ్లాండు సమష్టి బలముయొక్క మహత్తు అప్పుడు గోచరింపగలదు అని న్యూయార్కు టైమ్సు వ్రాసెను.

ఫ్రెంచి పత్రికలు

పెటిట్ పారిసిన్-పత్రిక.—

మిత్రమండలియొక్క విజయమును బట్టియే ప్రపంచాభ్యుదయ మంతయును ఆధారపడియున్నదని చేంబర్లేనుగారు చెప్పిరి

జర్మనుజాతి నాశనంకావలెనని మిత్రమండలి ఎప్పుడును కోరుటలేదని చేంబర్లేనుగారు నొక్కివక్కాణించిరి. (రూటరు)

అమెరికా సంరక్షణ వ్యయము

వాషింగుటను, జనవరి 10:—

అమెరికా సముద్రతీరములందు సంరక్షణపు పేర్పాటులు గానింప 2720 లక్షల డాలర్లను ప్రస్తావించినట్లు గానింప 2720 లక్షల డాలర్లను ప్రస్తావించినట్లు గానింప 2720 లక్షల డాలర్లను తగ్గించి 2670 లక్షల డాలర్లగ్రాంటును ప్రతినిధులసభ స్థాయిసంఘమువారు ఆమోదించిరి. సముద్రతీరములను సంరక్షించుటకు 118 విమానములు నిర్మింపబడును. 280 లక్షల డాలర్లు నావల నిర్మాణమునకై వ్యయపరుపబడును. సైనికులు నావికులసంఖ్యకూడ అధికము చేయబడునని తెలియుచున్నది.

నార్వేకు అమెరికా బాంకీలు ఋణము

వాషింగుటను, జనవరి 10:—

అమెరికా ఎక్స్‌పోర్టు బాంకువారు కోటిడాలర్లు నార్వేకు ఋణమిచ్చుటకు అంగీకరించిరి. అమెరికాసరకులను కొనుటకే ఈ మొత్తము మంతయు వ్యయపరుపవలయునను షరతుతో ఈ ఋణమిస్తబడినది రష్యా దౌర్జన్యమునకు స్కాండినేవియా రాజ్యములు సరికాకుండుటవలె అమెరికావారు నార్వేకు ఈ ఋణమిచ్చుచున్నారని ప్రముఖులు చెప్పుచున్నారు ఫిన్లాండుకు కూడ ఇంతి మొత్తము ఋణముగ ఇవ్వబడింది.

పదివేలవిమానములు

మిత్రమండలివారు అమెరికా పారిశ్రామికులకు ఆర్డరు ఇచ్చుట

వాషింగుటను, జనవరి 10:—

18 నెలల లోపుగల 10 వేల విమానములను సప్లయి చేయవలయునని అమెరికాయందున్న మిత్రమండలి రాజ్యముల ఏజెంట్లు అమెరికా పారిశ్రామికులకు ఆర్డర్లుఇచ్చిరని రూఢిగ తెలియుచున్నది. దీనివల్ల మిత్రమండలి రాజ్యముల వైమానిక బలము జర్మని బలముకన్న కొన్నిరెట్లు అధికము కాగలదు. పదివేల విమానములు మిత్రమండలి రాజ్యములకు అవసరమనియే అమెరికా పారిశ్రామికుల అభిప్రాయపడుచున్నారు. ప్రస్తుతము బ్రిటను ఫ్రాన్సులకు 2010 మొదటి రకపు విమానములున్నవి. ఈ సంవత్సరము అంతి మొందులోపుగ మరి 3300 విమానములు సప్లయి యగును. కాని 1941 సంవత్సరము ప్రారంభమైన మొదటి నెలకు చెయ్యి విమానముల సరఫరా సప్లయి చేయుటకు అమెరికా పారిశ్రామికులు సిద్ధపడుచున్నారు.

పశ్చిమ రంగం

ఉత్తరసముద్రంమీద విమానయుద్ధం

సిల్టుఅను జర్మనుదీవిపై బ్రిటిషుబాంబులు

లండను, జనవరి 10:—

నేడు ఉత్తరసముద్ర ప్రాంతంలో జర్మను విమానములకు, బ్రిటిషువిమానములకు అరగంట సేపు యుద్ధముజరిగెను. జర్మను విమానములు [illegible] శీఘ్రగమనముగల క్రొత్తరకపు జర్మను విమానములు ఒక్కొక్క విమానంలో పెద్ద ఫిరంగులు కలవు ఇంగ్లాండు కోస్తాకు 200 మైళ్ల దూరములోయీయుద్ధం జరిగెను జర్మనువిమానములతో బ్రిటిషువిమానములు చాలా దగ్గరకు వచ్చి పోరాడెను. మొదటి పోరాటంలో బ్రిటిష్ విమానమొకటి క్రిందపడెను. రెండవసారు పోరాటంలోజర్మనువిమానంస్వాధీనమై నీటిలోపడెను అది క్రిందపడగానే సముద్రతీరం పైకి చిమ్మబడినట్లుగా నీరెగసి మరొక రెండు జర్మను విమానములకు కూడా దెబ్బతగిలెను దెబ్బతగిలిన రెండు జర్మనువిమానములలో ఒకదాని ఇంజను చెడిపోవుటవల్ల ఎగురలేక డెన్మార్కులో దిగి యుండగలదు డెన్మార్కులో దిగిన జర్మను విమానం ఈ విమానయుద్ధములో దెబ్బతినినట్టిదే యయి యుండగలదు.

బ్రిటిషు విమానాలు యీ యుద్ధంలో దెబ్బతినినవి మ్యూను జర్మనీలోనికి వేసుకొనుచుకై 180 మైళ్లమేరకు ఎగిరిపోయెను. అంతటితో ఆ విమానపోరాటం ముగిసెను.

సిల్టుదీవిపై బ్రిటిషు బాంబులు

కోపెన్హాగెను, జనవరి 10:—

సముద్రంలో మందుగనులను నాటుచుండెడి జర్మను జలవిమానములతాలూకు విమానాశ్రయములగల ప్రదేశములకు బ్రిటిషువిమానములు వెళ్లి బాంబులను వేసినవి. సెల్టుఅను జర్మను దీవికడ్డకు వెళ్లి బ్రిటిషువిమానములు బాంబులువేసెను. నేటి యుదయమందు యీయను పెద్ద పెద్దవ్యక్తులు పరిపాలనలోనున్న డెన్మార్కు ప్రజలకు విన్పించుచునే యుండెను. బ్రిటిషువిమానముల పైదుర్కొనుటకు జర్మనువిమానములు పైకి ఎగిరెను. సాయంకాలం మూడు పెద్దవ్యక్తులు విన్పించెను. హింజెస్బర్గుడ్డానుదగ్గర పైళ్లరాకపోకలన్నియు నిలిపివేయబడెను సాయంకాలం 4 గంటలకుకూడా ఇంకను ఫిరంగులమోత విన్పించుచుండెను. అటు పిమ్మట ఒక జర్మనువిమానముయొక్క ఇంజను చెడిపోయి ఎగురలేక డెన్మార్కులోని బాలంఆను ఉపద్వీపపు దగ్గరదిగెను దాని పైలోటు టాంకులు సుపాకి సుండ్లు జెబ్బలవల్ల తూట్లు బడియుండెను. డెన్మార్కు సైనికాధికారులు ఆ విమానమువద్ద తమ సైనికులను కాపలా యుంచిరి. ఆ విమానంలోని పైలోటుకు డెన్మార్కు పోలీసుశిక్షణమందున్నాడు

కోపెన్హాగెను, జనవరి 9:—

డెన్మార్కులో ఎగురలేక క్రిందకు దిగిన జర్మను విమానమునకున్ను, నిన్న ఉత్తరసముద్రములో జరిగిన విమాన యుద్ధంలో దెబ్బలుతిన్న జర్మను విమానములకున్ను ఏమీ సంబంధంలేదు.

లండను, జనవరి 11:—

బ్రిటిషు విమానములు పట్టపగలే జర్మను జల విమానాశ్రయముల మీదకు వెళ్లి సిల్టు దివిమీద బాంబులను వేసెనను వార్త అబద్ధము నిన్న తెల్లవారు జామున చీకటి యుండగానే బ్రిటిష్ విమానములు అచట బాంబులు వేసియుండెనని బ్రిటిష్ అధికారులు తెలియజేసిరి. ఆ బాంబులు సిల్టుదీవికి సమీపంలోనే పడెను. కాని ఆ బాంబులల్లో కలిగిన నష్టము ఏమిటో తెలియుటలేదు. హింజెస్బర్గు ఆవకట్టుమీదకూడా బాంబులు వేయబడిన మాట నిజమని బ్రిటిషు అధికారుల భాషపరచుట లేదు.

జర్మనుజలవిమానాశ్రయాలపై పహారా

లండను, జనవరి 10—

నీటిలో మందుగనులను వేసెడి జర్మనుజల విమానముల ఆశ్రయములవద్దకువెళ్లి వాటిని నిరోధించుమిత్తము పహారాతిరుగుచున్న బ్రిటిషు విమానాలు ప్రత్యేకమైనదీవివద్దకు యథావిధిగా వెళ్లి పహారాతిరుగుచున్నవి.

జర్మనీలోని వాయవ్యభాగమునకు కూడా బ్రిటిషువిమానములు రాత్రివేళలందు వెళ్లి చూచి వచ్చినవి.

బెల్జియంలోదిగిన జర్మనువిమానం

బ్రస్సెల్సు, జనవరి 10:—

ఒక జర్మనువిమానం క్రింకిదిగుచు బెల్జియం దేశంలోని మెర్లెను పర్యవ్యాజు అనేచోటిలో ఒక కొట్టుకు దీకొనెను. ఆవిమానంలోని ఇద్దరు జర్మను సైనికులకు దెబ్బతగుల లేదు ఆవిమానంలో పహారాగు నిర్బంధితులుగా బెల్జియంలో ఉంచబడుదురు

పశ్చిమరంగంలో విమానసంచలనము

ప్యారిసు, జనవరి 10:—

ఉభయపక్షముల సైనికులను ఫిరంగులను కాల్చిరి. ఉభయపక్షము సైనికులను పోర్టేసు తూర్పువైపున పడమటివైపున కొంతిపోరాటం జరిగెను. ఉభయులవిమానములు దేశమంతటా తిరుగుచున్నవి. పొగమంచు దట్టంగా ఆవరించినది. ఉభయపక్షముల పహారాసేనలను సార్ నదికిన్ని మోసెల్ నదికిన్ని మధ్య పగటిపూట పోరాడుచున్నవి.

ఎక్టెటరు నావనుగూర్చి అసత్యకల్పన

జర్మనుల ప్రచారము: బ్రిటిషుపక్షపు వ్యాఖ్య

లండను, జనవరి 11:—

దక్షిణ అమెరికా సముద్రతీరంవద్ద కొలదిదినముల క్రిందట గ్రాఫ్‌స్పీ అను జర్మను యుద్ధనావతో మూడు బ్రిటిష్ యుద్ధనావలు నౌకాయుద్ధమును చేసియుండెను. అనూహింటిలో ఎగ్జిటరు అను యుద్ధనావకలదు. ఈనావ మునిగిపోయినది జర్మను రేడియోలో జర్మనుప్రభుత్వము అసత్యప్రచారము చేయుచున్నారు.

దీనినిగూర్చి ఇంగ్లాండులోని మాంచెస్టరు గార్డియను పత్రిక యిట్లు వ్రాసెను.

జర్మనులు కల్పించి ప్రచారముచేయుచున్న అసత్యవంతిని ఖండించుచు బ్రిటిష్ నౌకాశాఖాధికారులు నిజమును వెల్లడించవలెను. ఎగ్జిటరు అను బ్రిటిష్ యుద్ధనావ యిప్పుడు ఏ రేవులో మరమ్మతు చేయబడుచున్నదో వెల్లడించవలసినదిగా జర్మను అధికారులు రేడియోలో సవాలుచేసి ప్రశ్నించుచున్నారు. ఇటువంటి సమస్యల కొన్నింటికిని జవాబు చెప్పవలసిన పని లేదు, అటువంటి అసత్యకల్పనలను జర్మనీలోనే ప్రజలుగ్రహించి నమ్మగలరు వారికి నిజమైన వార్తలు తెలియకుండ అవకాశములు లేకుండా జర్మను అధికారులు వార్తా దిగ్బంధనము చేసిరి.

జపానులోనున్న బ్రిటిష్ రాయబారి యీ సందర్భములో నిన్న ప్రకటించిన ప్రకటన ఉదాహరించదగును.

"ఎగ్జెటరు నావ క్షేమముగానే యున్నది. కాని యుద్ధతంత్ర కారణములవల్ల అది యిప్పుడెక్కడనున్నదో వెల్లడించుటకు వీలులేదు.

ఈ యుద్ధనావయొక్క ఆచూకీ తెలిసికొనుటకై జర్మను లిట్టి పనాలు ప్రశ్నలను జర్మను రేడియోలో అడుగుచున్నారు.

(రూటర్)

సర్ అతుల్ ఛటర్జిగారు

రాయలు ఆర్ట్సు సొసైటి అధ్యక్షులుగ ఎన్నుకోబడుట

లండను, జనవరి 10.—

సర్ తేజిబాల్దు స్లాన్సిగారిస్థానమున సర్ అతుల్ ఛటర్జీగారు రాయలు ఆర్ట్సు సొసైటి అధ్యక్షులుగ ఎన్నుకోబడిరి. ఈ పదవికి భారతీయులు ఎన్నుకోబడుట కిదియే మొదటి పర్యాయము.

టర్కీ భూకంపబాధితుల దురవస్థ

ఇస్తాంబుల్, జనవరి 10.—

గాలివానలుమండుచువానలవల్లనుమంచువల్ల నష్టపడినవారికి సహాయ మొసగు కార్యమునకు అత్యంతరము కలుగుచున్నది చలి అధికముగుటచేతను వైద్యసహాయము సకాలమున అందకుండుటచేతను మరణములసంఖ్య అధికమగుచున్నది. భూకంపమువల్ల కనీసము 35 వేల మంది మరణించిరనియు 20 వేల మందికి గాయములు తగిలినవనియు అంచనా వేయబడినది.

వెనిస్ సంభాషణలు

బుడాపెస్టు పత్రిక వ్యాఖ్య

బుడాపెస్టు, జనవరి 10:—

వెనిస్ సంభాషణల గురించి బుడాపెస్టులో ప్రచురింపబడు పెస్టరు లాయిడు పత్రిక ఈ క్రింది విమర్శ ప్రకటించినది:—

మంచికి చెడ్డకు ఇటలీ హంగేరీలు కలసియుండుట అవసరము. హంగేరికి ఆపదకలిగినప్పుడు ఇటలీ సైనికసహాయ మొసగగలదని ప్రపంచమునకు తెలిసియున్నది. హంగేరికి సంబంధించిన సమస్యలు న్యాయదృష్టితో పరిష్కరింపబడవలెను. కాని ఈ పరిష్కారమునకు అనుకూల సమయము రాలేదు. ఇతర ఐరోపా సమస్యలతో పాటు హంగేరి సమస్యలు కూడ పరిష్కారము కాగలవు

రాత్రివేళలందు వోర్గేసు పడమటివైపున పోరాటం జరుగుచున్నది. వోర్గేసు పడమటివైపున నున్న రెండు ఫ్రెంచి పహారా సంకములను పట్టుకోవలెనని జర్మనులు యత్నించిరి. కాని తరిమివేయబడిరి. జర్మనులు యత్నం వేసుచూచుటకై విమానములను పంపుచున్నారు ఒక్కొక్కరు ఒక్కొక్క విమానముచే సంపుచున్నారు.

పశ్చిమ రంగంలో క్రొత్త బ్రిటిషు వైమానిక సేనాధిపతి

లండను, జనవరి 10:—

ఇదివరలో పశ్చిమ రంగంలోని బ్రిటిషు వైమానిక సేనాధిపతికిన్ని ఫ్రెంచి వైమానిక సేనాధిపతికిన్ని మధ్యస్థాధికారిగా వ్యవహరించుచుండిన ఎయిర్ మార్షలు బ్రౌనాటు అను బ్రిటిషు సైనికాధికారి పశ్చిమ రంగంలోని బ్రిటిషు వైమానిక పర్యవేక్షకునిగా నియమింపబడెను.

వీరు నేడు విమానంమీద పశ్చిమరంగమునకు వచ్చేసిరి. వీరికి పై అధికారి సర్ కిరిల్ న్యూఆల్ గారే గనుక న్యూఆల్ గారికేబ్రౌనాటుగారజాబుదారులయి వ్యవహరించవలెను. బ్రిటిషు వైమానిక శాఖాధికారులందరును వీరికి స్వాధీనులగుదురు.

పశ్చిమరంగంలోని బ్రిటిషు సేనలకన్నింటికిని సేనాధిపతియైన గోర్టు ప్రభువుతో కలిసి బ్రౌనాటుగారు వ్యవహరించెదరు. బ్రౌనాటుగారు కంటె పూర్వం ఫ్రెంచివారున సైనికదళమునకు బ్రిటిషు వైమానిక దళమునకు మధ్యస్థాధికారిగా (సీనియరు లెయిజను ఆఫ

భారత రాజ్యాంగం

—(*)—

నిర్ణయించవలసినది

ప్రజాప్రతినిధులే

నెహ్రూగారు కాంగ్రెసు వేఖరిని వివరించుట

"జిన్నాగారితో మాట్లాడ ననలేదు"

పూజిబాదు, జనవరి 10:—

పండిత జవహర్‌లాలు నెహ్రూగారు నేల మందికూడిన బహిరంగసభలో నేడుదయ మిట్లు ఉపన్యసించిరి:—

భారతనేత స్వాతంత్ర్యమస్య సంతృప్తికరముగా పరిష్కారమయినగాని బ్రిటిషుప్రభుత్వముతో సమాధానపడుటయు, కాంగ్రెసువారు మంత్రిపదవులను మరల స్వీకరించుటయు జరుగదు.

భారత రాజ్యాంగమును నిర్ణయించునవారు

వైస్రాయిగారుగాని, వారిటీవల పిలిచి మాటలాడిన 52 మంది వివిధపక్షముల నాయకులుగాని పంజాబ్రధాని సర్ సికందరుగారు సూచించిన పన్నెండుమందిగాని భారతదేశముయొక్క రాజకీయ భవిష్యత్తును నిర్ణయించుటకు తగరు. అనిర్ణయము చేయవలసినది భారతీయప్రజలు ఎన్నుకొనువట్టి ప్రతినిధులే. ఇదే కాంగ్రెసు కోరిక. ఈకోరికకు ఎవరెందుకు అడ్డుచెప్పవలెనో నాకు బోధపడుటలేదు.

మతసంఘముల సంస్థలు కొన్ని ఇతరసంస్థలు కాంగ్రెసును దూషించుటలో నీతినియమములను తప్పినవి. మతసంఘముల మధ్య సామరస్యము కొరకు ఎన్నిమార్లు ప్రయత్నములు జరిపినను విఘ్నములవచ్చుటకు కారణమేమియో పరిశీలించి నిర్ధరించుకొనవలెను స్వరాజ్యము మనకు చేరువగావచ్చినది. కాని దానిని అందుకొనకుండ, క్రిందికి లాగివేయుచున్నది. మనమిత్రులే.

బెంగాలుప్రధాని మాట్లాడతగ్గ మనిషికాడు

కాంగ్రెసును దూషించుటకొరకు బెంగాలు ప్రధాని ఫజ్లుల్‌హక్కుగారు తమరాష్ట్రమువారి బజుట రాష్ట్రములవారకు కృష్టి ప్రదర్శించుచున్నారు.

స్వాతంత్ర్య సంపాదనకొరకు మోకాళ్లమీద నడిచియైనను గోరుగావలసివచ్చినను సంతోషముతో భరింతునుగాని, ఒడలుతెలియకుండ కాంగ్రెసును నిందించినహక్కుగారితో మాట్లాడుటకుబూత్రము నేనియ్యకొనను. కాంగ్రెసుమీద జరోపణలు చేయుటవరకు వారు కృతకృత్యులైరి. కాని వాటిని ఋజువుపరచవలసినదని కోరగా నాకుచెప్పి తప్పించుకొనిరి.

మనశత్రువు బ్రిటిషు ప్రభుత్వము మాత్రమే కాదు.

కాంగ్రెసు కొన్నితప్పులు చేసియుండవచ్చునుకాని గ్రామములకు పోయినగాని కాంగ్రెసు కృషియొక్క ఫలితములు విశదముకావు. స్వాతంత్ర్యము సంపాదించుటకొరకు మనము బ్రిటిషు ప్రభుత్వమువారితోనే గాక వారి చే సృష్టింపబడి వారి వత్తాసివలన ఆడుచున్న సంస్థలతో కూడ పోరవలసి యుండును. తమ చేతిలో నుంచి అధికారము జారిపోవుటకు ఈ సంస్థలు సమ్మతింపవు. కనుక అవి మనకు అడ్డుగా నిలుచుచున్నారు. జమీందార్లలో కొందరు కాంగ్రెసుకు అనుకూలముగా నున్నను నుత్తరమీద వారిలో చాలా మంది, అధికారము ప్రజలకు సంక్రమింపగూడదనుభావముతో కాంగ్రెసును ఎదుర్కొనుచున్నారు.

ప్రజాప్రతినిధి పరిషత్తు పట్ల ప్రాతికూల్యమునకు కారణము

ప్రజలకు అధికారము సంక్రమించునను భయమే, రాజ్యాంగ నిర్మాణము ప్రజాప్రతినిధి పరిషత్తుకు (అనగా కాన్‌స్టిట్యుయెంటు అసెంబ్లీకి) వదలి పెట్టవలెనని కాంగ్రెసు తెలుపుచున్నతోడనే పట్ల కొందరు ప్రాతికూల్యము కనబరచుటకు కారణము.

అల్పసంఖ్యాక సంఘములకు భయమెందుకు?

అల్పసంఖ్యాక సంఘముల భయములను సందేహములను తొలగించుటకుగాను, అల్పసంఖ్యాక సంఘముల ప్రజలు తమ ప్రతినిధులను ప్రజాప్రతినిధి పరిషత్తుకు సాంఘికనియోజకవర్గములుగా ఎన్నుకొనవచ్చునని కాంగ్రెసు సూచించెను. అంతేకాక అల్పసంఖ్యాక సంఘములకు సంబంధించిన సమస్యలను ప్రజాప్రతినిధి పరిషత్తు అధికసంఖ్యనుబట్టి నిర్ణయించవలెను, అల్పసంఖ్యాక సంఘముల ప్రతినిధులకును శేషాభిప్రాయ మేర్పడినచో, ఆశేషాభిప్రాయమును న్యాయమనుసరించి పరిష్కారము చేయవలసినదని అంతర్జాతీయ సంస్థలైన అంతర్జాతీయ సమితి వేదికలలోనున్న అంతర్జాతీయ న్యాయస్థానమును కోరవచ్చునని యు కాంగ్రెసు అభయహస్తమిచ్చెను.

నూలువడుకుటయొక్క ఆవశ్యకత

ఈతేప స్వాతంత్ర్యదినపు ప్రమాణ పత్రంలో ఖాదీగారణము కూడవచ్చుట చాలా ప్రాముఖ్యమగు అంశములుగా చేర్చబడినవి. ఖాదీధరించని వారు నూలువడకనివారు స్వాతంత్ర్యపోరాటమునకు పనికిరారు.

మీరట్, జనవరి 10:—

మీరట్‌లో టౌన్‌హాలులో నెహ్రూగారు నిన్న సాయంత్రము ఉపన్యసించుచు తమకును జిన్నాగారికిని నడిచిన ఉత్తర ప్రత్యుత్తరములను గురించి ఇట్లు చెప్పిరి:

"జిన్నాగారు నన్నుగురించి తీవ్రముగా వ్రాసిరి, వాటెటువంటి భావ ఉపయోగించినను దానితో నాకు నిమిత్తములేదు కాని ఈవిధమగు విచారము కలిగించుచున్నది. నా ఉపన్యాసములలోగాని, ప్రకటనలలోగాని జిన్నాగారిని గురించి పరుషవాక్య మొక్కటియైనను దొరలలేదు. ప్రజలకు సంబంధించిన పెద్దప్రశ్నలను గురించి చర్చించవలెనుగాని వ్యక్తిదూషణ కూడదని నామతము. అందులో అనేకవర్షములు నేను గౌరవించి ప్రేమించిన జిన్నాగారిని దూషించుట అసంభవము. కాని వ్యక్తిదూషణచేసి, రాజకీయ సిద్ధాంతములను విమర్శించుటలేదు. రాజకీయ దృక్పథములో నాకును జిన్నాగారికిని చాలా భేదమున్నది. ఈభేదము చేటిదిగాదు. 20 ఏళ్లక్రింద కాంగ్రెసు ఆదర్శమును పద్ధతులును నచ్చక జిన్నాగారు కాంగ్రెసునుండి నిర్గమించినప్పటినుండి ఈ భేదము ఉత్పత్తియైనది. ఈ రాజకీయ విభేదము మూలంగానే జిన్నాగారితో సంభాషణలు జరుపుటకు నాకెట్టిఆధారమును చిక్కలేదు. ఒక్క విషయములోనైనను మనస్సుకలవనిది ఈ ఆధారమెట్లేర్పడును?

జిన్నాగారితో మాట్లాడ ననలేదు

పంజాబులో నేను చెప్పినట్లు పత్రికలలో ప్రకటింపబడినమాట అబద్ధము. జిన్నాగారితో రాయబారములు జరుపుట కిక వీలులేదని నేనన లేదు. జిన్నాగారు పెట్టిన మరతులనూలనుగా రాయబారములు సాగించుట దుష్కరమగుచున్నదని మాత్ర మంటిని. జిన్నాగారిట్లనినా వ్యక్తిగతమగుభావ మేకియుండేదు. వారినినాపను మన్యముఖ్యమైన రాజకీయాభిప్రాయభేద మున్నది. కాంగ్రెసుమంత్రివర్గములు నిర్వయమునకు భగవంతునికి కృతజ్ఞత తెలుపవలెనని వారు ముస్లిములకు చేసిన ఆశేషయుమూలముగా ఆభేదము మరింత ఎక్కువైనది. (అ. ప్రె.)

వ్యాయామక్రీడలు

చెన్నరాష్ట్రీయ క్రికెటు పోటీ

రేపు ప్రారంభమగుట

మదరాసు, జనవరి 11:—

చెన్నరాష్ట్ర క్రికెటుపోటీ యూరోపియనులు భారతీయులవన్యత్వ రేపు 12 నుండి 14 వ తేదీవరకు మదరాసు క్రికెటుక్లబ్బు ఆవరణయందుజరుగును. భారతీయులజట్టులో ప్రఖ్యాత భారతీయ క్రికెటుయోధుడు, శ్రీ మేజరు సి. కే. నాయుడుగారు పాల్గొందురు. ఈకారణమువల్ల పోటీ క్రికెటు అభిమానుల ఎక్కువమందిని ఆకర్షింపగలదు. ఆటలు రేపు మధ్యాహ్నం 11 గంటలకు ప్రారంభమగును. భారతీయజట్టుకు శ్రీ యం. జే. గోపాలన్ గారు, యూరోపియనుజట్టుకు సి. పి. జాన్‌స్టన్ గారు నాయకత్వం వహింతురు.

మేజరునాయుడుగారి ఆగమనము

సుప్రసిద్ధ క్రికెటుయోధుడు మేజరు సి. కే. నాయుడుగారు నిన్నసాయంకాలము గ్రాండు ట్రంకు ఎక్స్‌ప్రెసులో చెన్నపురికి విచ్చేసిరి. రాష్ట్రీయ క్రికెటు సంఘాధికారులు, సి. ఆర్. పట్టాభిరామన్, అఖిలభారత క్రికెటుబోర్డు కార్యదర్శి శ్రీ కే. యస్. రంగారావు, యింకా అనేకమంది క్రికెటు అభిమానులు ఆటకాంక్షుల్లేమనునందు మేజరు నాయుడుగారికి అత్యంత ప్రతిపూర్వకమైన స్వాగత మొసంగిరి.

వ్యవసాయమునకు నీటి సప్లయి

అక్రమముగా నీరువాడుటను అడ్డుటకు బిల్లు

మదరాసు, జనవరి 10:—

మదరాసు యిరిగేషను సెస్ ఆక్టు సవరించుట కొకబిల్లు ప్రజాభిప్రాయము తెలిసికొనుటకు మదరాసు ప్రభుత్వమువే డేడు ప్రకటింపబడినది. మెరక భూములకు వ్యవసాయ నీరును అక్రమముగా వాడుకొనుట, పల్లపుభూములందు రెండవ పంటకు నీరు వాడుకొనుట నేరముగా కనిపించుటకు యీబిల్లు ఉద్దేశింపబడియున్నది. పైవిధములగు కార్యములను యిటీవల హైకోర్టు చట్టవిరుద్ధమని నిర్ణయించెను.

పూండి రిజర్వాయర్ స్కీము

మదరాసు, జనవరి 10:—

పూండి రిజర్వాయర్ స్కీము విషయమున ఆలోచించుటకు మేయరు శ్రీ యస్. సత్యమూర్తిగారు నేటి మధ్యాహ్నము వ్యవసాయ చీఫ్ ఇంజనీరు డాలీగారిని పిలిచి మాట్లాడిరి ఈ కార్యము యింతకుపూర్వమే ప్రారంభమై కొంతవరకు పని జరుగుచున్నది.

కొచ్చిమహారాజు మతసామరస్యము

డా॥ సి. ఆర్. రెడ్డిగారి ప్రశంస

కొచ్చిన్‌మహారాజు శిలాన్యాసము

త్రిచూరు, జనవరి 10:—

కొచ్చిన్‌మహారాజులు యూదులను, క్రైస్తవులను, మహమ్మదీయులను, హిందువులను సమానముగా చూచుచున్నారు. వీరిలో జాతిసహనమును ప్రపంచమంతయు మనగలదనను అని నేడు ఘనతవహించిన శ్రీకొచ్చిమహారాజుగారి శిలాన్యాసమును బహిరంగసభయందు శ్రీ డా॥ సి. ఆర్. రెడ్డిగారు చెప్పిరి. భారతదేశము యొక్క ప్రత్యేక స్థితిగతులలో యావద్భారతదేశమునకు ఒక ప్రభుత్వము (ఆల్ ఇండియా స్టేటు) తరువాత జాతీయోద్యమ మేర్పడదనునది డా॥ రెడ్డిగారు చెప్పిరి. భారతదేశములో ఆంగ్ల ప్రజాప్రతినిధిసంస్థల నేర్పరుప ప్రయత్నించుచున్న సంస్థానములవారు, మహమ్మదీయులు కేవలయిష్టపడరని ఆయన చెప్పెను. భారత సంస్థానములు, భారత విజ్ఞానమునకు నిలయము లనియు, హిందూ మహమ్మదీయ విజ్ఞానములను వారు ప్రోత్సహించుచుండిరనియు ఆయన చెప్పెను. కొచ్చినులోగూడ మహారాజు ప్రభుత్వమునందు ప్రజాప్రతినిధులను చేర్చుకొనెను. కళలను, శిల్పములను, భాషలను ఆయన ప్రోత్సహించుచుండెను. బ్రిటిష్ ఇండియాలో జరుగు రాజకీయాభివృద్ధివలన సంస్థానముల ప్రాముఖ్యము తప్పదు. సంస్థానములతోడ్పాటులేనిది భారతదేశములో ఫెడరేషను యేర్పడజాలదు అని ఆయన చెప్పెను.

ఆయా స్థితిగతులకు తగిన రాజ్యాంగవిధానముండవలెను. గాని అన్నిటికి ఒకే రకము రాజ్యాంగవిధాన ముండ వీలుకాదని ఆయన చెప్పెను.

మతములు లేకుండ సంస్థానములవారు బ్రిటిష్ వారికి తోడ్పడ నాద్గానము చేయుట వివేకమార్గమని ఆయన చెప్పెను. ఎట్టి నేరములకును యిది సమయము కాదు. ఇంగ్లాండుకష్టములో నున్నది గదా యిదే సమయమని తలచినచో మన దేశమునకే ముప్పు వాటిల్లును. ఇంగ్లండు అపజయము పొందునో భారతదేశమునూడ అధోగతిలో పడునని ఆయన చెప్పెను. మహారాజు గారి గుణగణములను, దేశమునకై ఆయన చేసిన కార్యములను రెడ్డిగారు ప్రశంసించిరి. (అ. ప్రె.)

కొచ్చి మహారాజుగారి కళాశాలలో

ఎర్నాకులం, జనవరి 9:—

ఎర్నాకులంలో కొచ్చిమహారాజుగారి కళాశాలలో యీవారం జూబిలీ స్మారకసభ జరిగింది. ఆసభలో ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్‌చాన్సలరు డాక్టరు కట్టమంచి రామలింగారెడ్డిగారు ఉపన్యసించారు.

"బ్రిటను దొరతనంవారు ఇండియాలో ప్రజాప్రతినిధిసంఘము నేర్పరచవలె నని కాంగ్రెసువారు కోరారు. దీనికిముస్లింలీగువారున్ను సంస్థానాధిపతులున్ను మరి పెక్కు పార్టీలవారున్ను కూడా ప్రతికూలులుగా వున్నారు. కాని కాంగ్రెసువారికి దీనినిసరించి పట్టుదల మరింత అధికమవుతోంది. జరుగనితగ్గడంలేదు. ప్రజాప్రతినిధిసంఘ సమస్య మొదట పున్నమునాటి నిండుచంద్రుడులాగ కనబడింది. ఇప్పుడు శుక్ల విదియనాటి క్షీణచంద్రుడులాగా చాలా కుచ్చించియుంది. "మైనారిటీ వదలినవారందరూ సభ్యులను ఎన్నుకోవాలి. దీనిలో ప్రసంఘాలు పుండవచ్చును." అని ఒకరన్నారు. మొదట కొద్దిమంది ముఖ్యనాయకులు చేరి రాజ్యాంగవిధానమును సిద్ధపరచవలెను. ప్రజాప్రతినిధిసంఘంవారు దానిని మార్చకుండా వున్నపాళంగానే ఆమోదించవలెను అని సి. రాజగోపాలాచారి అన్నారు. డాక్టరు పరంజపీగారు కూడా యీలాటి సూచనను చేశారు. వీరిదరూ చేసిన సూచనయే యుక్తంగా కనబడుతోంది.

భారత ఫెడరేషనులో అన్ని రాష్ట్రాలూ చేరవుండాలి. భాషలను బట్టి రాష్ట్రాలను విభజించాలి. ఇది భూగోళసంబంధమైన ఫెడరేషను కూడా అవుతుంది. దీనిలో ముస్లిములు మెజారిటీ అల్పసంఖ్యాకసంఘాలకు తగినమర్యాదస్థానంవుండాలి సంస్థానాధిపతులకు కూడా దీనిలో స్థానం వుండాలి. దీనిలో చేరడానికి సంస్థానాధిపతులు అంగీకరించడం లేదు కార్యనిర్వాహక సంఘాలను తొలగించడానికి వీలులేకుండా నిబంధనలను చేస్తే తప్ప వీరెవరూ ఫెడరేషనులో చేరరు. ఇండియా బ్రిటిషు కామనువెల్తు వదలడానికి వీల్లేదు. వదిలితే దేశరక్షణ సరిగా జరగదు. ఫెడరేషనులో జనసంఖ్యనుబట్టి యేసంఘానికి ఆధిక్యం వుండడానికి వీల్లేదు. ఫెడరేషనులో చేరిన ప్రతి చిన్నసంఘానికి కూడా ఏకోవిధంగా సమానస్థానం వుండక తప్పదు. ఇప్పుడు జిన్నాగారికీ గాంధిమహాత్మునికి యుద్ధములతో కూడిన పోరాటం జరుగుతోంది. ప్రజాప్రతినిధిసంఘంలో గాంధిపక్షంవారికి అత్యధికమైన మెజారిటీ వుంటుంది. ముస్లిములకు మెజారిటీ వుండదు గనుక ప్రజాప్రతినిధి సంఘం కావాలని మహాత్ముడున్నూ రాయిలుకమీషను కావాలని జిన్నాగారును కోరుచున్నారు. కాంగ్రెసువారున్ను ముస్లింలీగువారున్ను సద్భావంతో కలిసి ఆలోచిస్తే సమాధానం కుదురుతుంది. చిక్కులన్నీ తొలగుతాయి-అని రెడ్డిగారు చెప్పారు. (అ. ప్రె.)

ఇండియా రిజర్వు బ్యాంకి రేటు

బొంబాయి, జనవరి 11:—

ఇండియా రిజర్వు బ్యాంకిరేటు సాలుకు 3% తో మార్పు లేకున్నది. (అ. ప్రె)

రాజప్రతినిధి ఉపన్యాసము

కాంగ్రెసునాయకుని అసంతృప్తి

ప్రతిష్టంభనము యిప్పుడే తొలగదు

(మా ప్రత్యేకవిలేఖరి)

న్యూఢిల్లీ, జనవరి 11:—

బొంబాయిలో రాజప్రతినిధి గావించియుండిన ఉపన్యాసము సర్ సామ్యుల్‌హోరు చెప్పిన మాటలకు వ్యాఖ్యాన మేకాని మ్రోత్తరి గాదు. హోరు చెప్పిన మాటలకు తేలెమాసి రాజప్రతినిధి చెప్పెను అని యిచ్చట రాజకీయనాయకులు తలచుచున్నారు. కాంగ్రెస్ వారి కోర్కెలను అంగీకరించు సూచన ఉపన్యాసమందు మందుకైనను లేదు. దేశములో మతికలహములను గొప్పచేయుటకు, కేంద్ర ప్రభుత్వములో సంస్థానముల ప్రాతినిధ్యము విషయమై ప్రస్తావించుటయు కాంగ్రెసువారి కెంతమాత్రమును యిష్టముండదు అని ఒక కాంగ్రెసునాయకుడు నాతో చెప్పెను. కాంగ్రెస్ ప్రభుత్వములవారు మహమ్మదీయులయొక్కయు, షెడ్యూల్డు తరగతులయొక్కయు క్షేమమునకు భంగము కలిగించియుండిరా? మైనారిటీల క్షేమమును రక్షించుటకు గవర్నరులుగాని, గవర్నరుజనరలుగాని తమ ప్రత్యేకాధికారములను వినియోగింపదలచుచో కాంగ్రెసుమంత్రులు లేస్యలైన అడ్డుతగిలిరా? అనువిషయములను గూర్చి రాజప్రతినిధి ప్రకటనగావింపవలెనని కాంగ్రెసువారు కోరుచున్నారు అని ఆయన చెప్పెను. మైనారిటీల హక్కులను తగినట్లుగా రక్షించుట కాంగ్రెస్ వారికి పరమ సమ్మతము. కాని మైనారిటీలుగాని, ఇతర పార్టీలుగాని దేశాభివృద్ధి నరికట్టుటకు కాంగ్రెసువారు సహింపరు. మైనారిటీలను, సంస్థానాధిపతులను, రాజకీయాభివృద్ధి అరికట్టదలచుచో నట్లు చేయవచ్చునని రాజప్రతినిధి చెప్పినట్లు రాజకీయవేత్తలు అభిప్రాయపడుచున్నారు. కాంగ్రెసుకోర్కెకును, మతసమస్యకును సంబంధము లేదనియు, కాంగ్రెసుకోర్కెలను బ్రిటిష్‌ప్రభుత్వమువారు అంగీకరించిన గాని ప్రస్తుత రాజకీయప్రతిష్టంభనము అంతము కాదనియు వారు తలచుచున్నారు. రాజప్రతినిధి తలచినట్లు ప్రతిష్టంభనము త్వరలో నంతము కాదనియు, ఈ 6 నెలలైన తరువాత మరల దేశమును 12 నెలలు నిరంకుశముగా పరిపాలించుటకు బ్రిటిష్‌ప్రభుత్వమువారు పార్లమెంటులో కోరవచ్చును గాని, బ్రిటిష్ ప్రభుత్వమువారి పాలిసీ స్పష్టపడదనియు వారనుచున్నారు. అప్పుడుగాని బ్రిటిష్‌వారు ఇండియా యందలి విముక్తిని గుర్తించి భారతదేశమునకు స్వయంనిర్ణయాధికార మొసంగరని వారు తలచుచున్నారు. (అ. ప్రె)

ప్రకటనను ఆదరింపుడు

మహాత్మునకు మద్రాసు మితవాద నాయకుల విజ్ఞప్తి

మదరాసు, జనవరి 10:—

సర్ మహమ్మదు ఉస్మాను, సర్. శివస్వామి అయ్యరు, రావు బహదరు నటేశం, టి. వి. వెంకట్రామశాస్త్రిగార్లు గాంధిమహాత్మునకు తంతిద్వారా ఈక్రింది విజ్ఞప్తిపంపిరి.—

పట్టుమీద మరు శాసనమున వివరింపబడిన డొమినియను హోదాను భారతదేశమున కొసగుటయే బ్రిటిష్ ప్రభుత్వమువారి ఆశయ మని బొంబాయిలో రాజప్రతినిధిగారు స్పష్టముగ ప్రకటనగావించిరి. వెంటనే కేంద్రప్రభుత్వవర్గమున తగు మార్పులు గావించి వివిధ రాజకీయ నాయకులకు కేంద్ర ప్రభుత్వవర్గము నందు స్థానమొసగుటకు కూడ వారు సంసిద్ధత ప్రకటించిరి. ఈ పరిస్థితులలో మీరు రాజప్రతినిధి సద్భావములను ఆదరించి ప్రస్తుతము దేశమునందేర్పడిన క్లిష్ట పరిస్థితులను అంతమొందించి రాష్ట్రములలో ప్రజాప్రభుత్వములు మరల ఏర్పడునట్లు కృషి సలుపవలెనని కోరుచున్నాము. భారత దేశపు రాజకీయ భవిష్యత్తు విషయమై బ్రిటిష్ వారు తమ ఉద్దేశములను స్పష్టముగ ప్రకటింపవలయు నని మీరు పట్టుపట్టుటవల్ల మనకు విజయము కలిగింది. కావున మీరు ఉదారదృష్టితో రాజప్రతినిధి ప్రకటనను ఆదరింపవలయునని విజ్ఞప్తిచేయుచున్నాము.

బోసుగారి ప్రయాణం

బోసుగారు రేపు బ్రొద్దున్న బొంబాయి ఎక్స్‌ప్రెసులో మదరాసునుంచి బయలుదేరి 13.వ తేదీని బొంబాయి చేరుతారు. ఆరాత్రే బొంబాయినుంచి జబ్బలపూరు వెళ్లి అక్కడనుంచి కలకత్తా వెళతారు. (యు. ప్రె.)

మదరాసు జస్టిసుపార్టీ నాయకుడు బొంబాయి చేరుట

బొంబాయి, జనవరి 9:—

మదరాసు జస్టిసుపార్టీ నాయకుడు ఇ. వి. రామస్వామి నాయిరుగారు నిన్న బొంబాయి చేరారు. ఎం. ఏ. జిన్నాగారితో మాట్లాడారు. అపుడు డాక్టరు అంబేద్కరుగారు కూడా అక్కడనే వున్నారు. (అ. ప్రె.)

ప్రెస్‌ఆక్టుక్రింద చర్య

బొంబాయి, జనవరి 9:—

రాజద్రోహము పురిగొల్పు గ్రంథమును ముద్రించినందులకు ప్రభుత్వమువారు ప్రెస్ ఎమర్జెన్సీ పవర్సు ఆక్టు ప్రకారము అహమ్మదాబాదు కిషోలు బ్రింటరీవారినుండి 500 రూపాయలు ధరావతు కోరియున్నారు. (అ. ప్రె)

ప్రజలవోటే పరిష్కార సాధనం

ప్రస్తుత రాజకీయ ప్రతిష్టంభనమును గురించి ఘజ్నవీగారు

ఎన్నికలలో జయించుచో కాంగ్రెసు గొప్పదే

బొంబాయి, జనవరి 10:—

భారతశాసనసభ్యులైన ఘజ్నవీగారు ప్రస్తుతి మేర్పడిన రాజకీయప్రతిష్టంభనమును గురించి తమ అభిప్రాయ మిట్లు వెల్లడించిరి:—

"ఏకోటిగుగా వారు వీరు ఒడంబడికలు చేసుకొనుటమూలంగా ప్రస్తుత ప్రతిష్టంభనము శాశ్వతంగా పరిష్కారము కాదు. ఎన్నికలుజరిపి ప్రజలకోటుమూలముగానే ఇది పరిష్కారం కావలెను. దేశమునకంతటికి కాంగ్రెసే ఏకైకప్రతినిధియను నాది మబద్ధమని ప్రతిపక్షులప్రకటనలమూలముగా తేలింది. దేశములో అత్యధికసంఖ్యాకులు తనపక్షాన ఉన్నారని కాంగ్రెసు చెప్పుచున్నది. ఈ మాటలయొక్క నిజానిజములు ఎన్నికలు జరిగినగాని విశదము కావు. జాతీయసమస్యలను ప్రజాప్రతినిధి పద్ధతుల మూలముగా పరిష్కరించుటే సరియైనదారి. కాంగ్రెసుశత్రువులు ఎన్నికలలో గెలుచుచో కాంగ్రెసువాదము ఓడినయెడల కాంగ్రెసే గెలుచుచో కాంగ్రెసు పద్ధతులు ప్రజలకు ప్రియమైనవనియు అప్పుడు నిర్ణయించుకొనుటకు వీలగును.

కాంగ్రెసువారు తిరిగి మంత్రి పదవులను స్వీకరించవలెనని నేనాహ్వానించను. ఇట్లుచేయుచో అంతర్విభేదములతో క్రుంగిపోవుచున్న కాంగ్రెసుకు అవసరమయిన ప్రాముఖ్యమిచ్చినట్లగును. బెంగాలులో కాంగ్రెసు కార్యసంఘ ప్రతిపాలురయిన సుభాషుబోసుగారికేఅధికసంఖ్యాకులను కూలురు. వారి తర్వాత హిందూమహాసభవారున్నారు. అంతేకాని బెంగాలులో కాంగ్రెస్ కార్యసంఘంవారికి బలమేమున్నది? ఇతరరాష్ట్రములలోను ఇంతే.

భారత శాసనసభయొక్క బడ్జెటు సమావేశములో కాంగ్రెస్ పార్టి పాల్గొనకపోవుట విచేకము కాదు.

ఇండియాలో వివిధ పక్షముల మధ్య ఎన్ని విభేదము లున్నను యుద్ధములో బ్రిటిషువారికి సహాయము చేయవలెనని అందరును అంగీకరించియున్నారు. [అ. ప్రె]

కృష్ణాబోర్డు ఎన్నికలు

దివితాలూకా నామినేషన్లు

(స్వకీయవిలేఖరి)

అవనిగడ్డ, జనవరి 10:—

ఈ బోర్డు ఎన్నికల సందర్భమున దివితాలూకాలో యున్న అయిదు సర్కిల్సులోను యీదినమున నుదహరింపబడిన అభ్యర్థులు నామినేషన్లు దాఖలుచేసిరి. పదిమంది అభ్యర్థులలో నెవరున్నూ తమ నామినేషన్లను ఉపసంహరించుకోలేదు. ఈ రోజున దివితాలూకా తహశీల్దారువారు అభ్యర్థులజాబితాను భాయప్పి తమ ఆఫీసులో ప్రకటించిరి.

1. అవనిగడ్డ.— 1. కంతంనేని రాజగోపాలరావు (ప్ర) 2. పర్వాటిశైరాగి(కాం) 3. శింగం శంకరయ్య. (స్వ).

2. కోడూరు:— 1. బడే రామారావు. (ప్ర) 2. ఆర్మూరి నాగేశ్వర్రావు (కాం) 3. మహమ్మదు అబ్దుల్‌రజాక్ (మహమ్మడన్ రిజర్వుడు.)

3. నాగాయిలంక:— 1. భోగాది మాణిక్యారావు (ప్ర) 2. కేసూల నరసింహము. (కాం).

4. చల్లపల్లి:—1.చల్లపల్లిజమీందారు (ప్ర) (2) గొట్టెపాటి వెంకటసుబ్బయ్య (కా). (3) చలమాల శ్రీరాములు (హరిజనరిజర్వుడు). (4) బూపూడి సుబ్బయ్య (,,).

5. కాజ:—1కా.మిశినివెంకటపయ్య(కాం) (2) చిరుమామిళ్ల వెంకటకృష్ణనాయుడు (ప్ర).

నందిగామ

నందిగామ తాలూకాలోయీదినవ అభ్యర్థులు దమనిమ నామినేషన్లను ఉపసంహరించుకొనినందున పోటీజరుపు అభ్యర్థుల కిరజాబితా:—

నందిగామ పిర్కా:—1. శ్రీ కొత్తాడు వెంకటేశ్వర్లుగారు (కాంగ్రెసు) 2. నల్లబోతు రామనాథంగారు (ప్రజామిత్ర)

కంచికచర్ల పిర్కా:— 1. శ్రీ వాసిరెడ్డి వీరవరప్రసాద్‌గారు (కాంగ్రెసు), 2. శ్రీ చిరుమామిళ్ల వెంకటకోటయ్యగారు (ప్రజామిత్ర) 3. శ్రీ వాసిరెడ్డి రామనాథంగారు (కాంగ్రెసు).

కాంగ్రెసు టికెట్టు వాసిరెడ్డి రామనాథంగారికి యిచ్చుటవీరవరప్రసాద్‌గారికేయుంచుటా ఆలోచనలోనున్నది.

మక్కపేట:—దుర్గాసదాశివేశ్వరప్రసాద్ బహద్దర్ మన్నెసుల్తానుగారు రాజావాసిరెడ్డి యం. ఎల్. ఏ. (కాంగ్రెసు) కనుపర్తి వెంకటనారాయణగారు. (రైతుపార్టీ).

పెనుగంచిప్రోలు

(1) చిరుమామిళ్ల వెంకటకోటయ్యగారు, (ప్రజామిత్ర) (2) ఏకెండ్ల వెంకటసుబ్బయ్యగారు, (రైతుపార్టీ) (3) చిరుమామిళ్ల నారాయణప్రసాద్‌గారు, (ప్రజామిత్ర) (4) వడ్లమూడి నారాయణగారు, (కాంగ్రెసు) (5) నల్లబోతు రామనాథంగారు, (ప్రజామిత్ర)

జగ్గయ్యపేట:— ఉప్పలరామయ్య గారు (కాంగ్రెసు) పోటీలేదు.

రిజర్వు స్థానములు

నందిగామ:—శ్రీమతి శ్రీమతి నాగళ్లమూడి హనుమాయమ్మగారు కాంగ్రెసు) శ్రీమతి కొణకంచి వెంకటసుబ్బమ్మదేవిగారు (ప్రజామిత్ర)

జగ్గయ్యపేట:—(మహమ్మదీయ) ఎం. అబ్దుల్ ఖాన్ గారు (కాంగ్రెసు) అబ్దుల్ నబీ సాహెబుగారు (స్వతంత్ర)

ఫానిగవార్తలు

హిందూమహాసభ మదరాసు

పైంభ వర్కింగుకమిటీ సమావేశం రేపు 12 వ తేదీ సాయం 6 గం కెం 879 ఎస్‌ప్లనేడులో జరుగును.

తంతి ప్రకటన

మదరాసు, జనవరి 10.—

మస్కాటుకు తంతి కమ్యూనికేషనులు మరమతు అయినవి. తంతివార్తలిప్పుడు కరాచినిమీదుగ పంపబడుటకు ఆంగీకరింపబడును. ఇరాన్, ఇరాక్, పర్షియన్‌గల్ఫు యితరప్రాంతములకు తంతివార్తలు ఇరాక్ మీదుగానే పంపబడును.

అసెంబ్లీ బైఎలెక్షను ఆపబడుట

మద్రాసు, జనవరి 10.—

మదరాసు అసెంబ్లీలో సర్వసిద్ధి జనరలు నియోజకవర్గము నుండి ప్రతినిధి శ్రీ డి. యల్. నరసింహరాజుగారి మరణమువల్ల ఖాళీపడిన స్థానమును భర్తీచేయుట కిపుడు బైఎలెక్షను జరుపబడదని ప్రభుత్వము ప్రకటించుచున్నది.

ఒకముఖ్య సంస్థరణ

నిన్నటి ఆంధ్రపత్రిక 4 వ పేజీలో బ్రిటిషు ప్రధాని చాంబర్లేనుగారి ఉపన్యాసమున కిచ్చిన శీర్షికలలో "జర్మను ప్రజలవాళనము కోరుట" అని యున్నది పొరపాటున "లేదు" అనేమాట వదలి పెట్టబడినది. ఉపన్యాసాంతర్భాగంలో మాత్రం సరిగా పడినది. "జర్మను ప్రజలవాళనము కోరుటలేదు" అని యుండవలసినది.

(ఆం. ప. సం.)

రాకపోకలు

మదరాసు, జనవరి 11:—

బాలభటుల శీఘ్ర గమనము ఘటారీ నవాబుగారు నిన్నటి దినము సాయంకాలము ఢిల్లీనుండి మదరాసుకు వచ్చిరి.

మేజరు సి. కే. నాయుడుగారు నిన్న సాయంకాలము సెకింద్రాబాదునుండి మదరాసుకు వచ్చిరి.

సెంట్రలు స్టేషను వద్ద వారికి గొప్పస్వాగతమిత్వబడెను.

యస్. సత్యమూర్తిగారు నిన్న రాత్రి అల్వేకు ప్రయాణమయి పోయిరి.

సెంట్రలు ఇండస్ట్రియలు మ్యూజియం

గవర్నరుగారి రాక

చెన్నపట్నం, జనవరి 11:—

ఇవ్వాళ ఉదయం 10-30 గంటలకు గవర్నరుగారు సెంట్రలు ఇండస్ట్రియల్ మ్యూజియమును సందర్శించిరి. వారిని అధ్యక్షులు కే. వెంకటస్వామి నాయుడుగారును, కార్యదర్శి బాపినీడుగారు, ఇం॥ డైరెక్టరు గ్రీన్‌గారు జా॥ రి॥ ఆఫ్ కో॥ సొసైటీస్ గిరియప్పగారు సెదుర్కొని సత్కరించిరి. గవర్నరుగారును అరగంటసేపు వివిధరాజ్యవస్తుప్రదర్శనము పరిశీలించిరి. ఈ రాష్ట్రంలో యెక్కడ యేయేవస్తువులు తయారవుతున్నదో తెలిసికొనిన ప్రద్ధమాపిరి. రాజమండ్రి రత్నికం పెనివారి ఫొటోను పెయి గవర్నరుగారికి బహుమతి యీయబడెను. పశ్చిమగోదావరిజిల్లా (పూళ్లలో) తయారుచేసిన తాటి చేతిక్షరయు బహుమతి చేయబడెను. (ఖద్దరు నెక్‌టైలు 2 బహుమతిగా పుచ్చుకొనిరి. చేతిక్షరకు చాలా సంతోషించి దానితో కారులోయెక్కి వెళ్లిపోయిరి. ప్రదర్శనమునకు చాల సంతోషించి దాని యభివృద్ధి కోరుచూ వెళ్లిరి.

పంజాబు ఎసెంబ్లీ బై-ఎలెక్షను

పార్టీ నాయకుడు రాజీనామా నిచ్చునా?

లాహోరు, జనవరి 10:—

పంజాబు ఎసెంబ్లీ బై-ఎలెక్షను సందర్భ

విదేశధరలు

(రూటరు ప్రత్యేకపర్విస్)

లండను, జనవరి 10

	కడపటి ధర	నేటిధర
బండి వజరు	21-7/8	22/-
వాయిదా	21-13/16	21-15/16
బొన్నుబాయ్ బంగారు పా.	8.8.0	8.8.0

లండను స్టాక్ మారకము

లండను, జనవరి 10

	కడపటిధర	నేటిధర
రూపాయిపత్రములు 8½%	పా 64/-	64/-
కౌన్సోల్స్ 2½%	పా 71¼	7 ¾
కన్వర్షనులోను 3½	1961 97¼	96¾
యుద్ధపత్రములు 3½	1952 పా 96½	96/-
ఫండింగులోన్ 4%	1960/90 1 0 -	1.9½
లక్కీ బాండ్లు 4%	పా 109/-	108½
చార్టర్డుబ్యాంకు ఐ.ఎ. ఇండి సి.	8-3/4	8-3/4
ఈస్టరన్ బ్యాంకు	పా 4¼	4¼
హాంగ్ కాంగ్ షాంగేబ్యాంకు	పా 87-	/2 87½
నేషనల్ బ్యాంకులోన్ ఇండియా	పా 28/-	28½

లండను మారకము

లండను, జనవరి 10

	కడపటిధర	నేటిధర
అసలు తేదీ		
లండను- న్యూయార్కు	4.02-1/2	4.02-1/2
	టు -4.03½	టు -4 03½
లండను - ప్యారిసులు	176-1/2	176-1/2
	టు -1"6¾	టు -1"6¾
" బెర్లినులు	—	—
" మాడ్రిడ్	33.50	39.00
" మాంట్రియల్	4.43/4.47	4.43/4.47
" ఆమ్స్టర్డమ్	7.52/7.57	7.52/7.57
" బ్రుస్సెల్సులు	28.90/24.05	28.85/24.00
" మిలాన్	77.75	78.00
" జరిక్	17.85/17.95	17.85/17.95
" బొంబాయి (బ్రా)	1 5-31 32	1/6-31/32
బొంబాయి (వ)	/6 1/32	1/6 1/32

వేరు సెనగ

(రూటరు) లండను, జనవరి 10

రమాండలి తీరపు	కడపటిధర	నేటిధర
తీరు సెనగ టన్ను 1-కి		
పా	14-15-0	జనవరి 14-15-0
	Quoted	Quoted
	14-15-0	ఫిబ్రవరి 14-15-0
	Quoted	Quoted

న్యూయార్కు దూది

న్యూయార్కు, జనవరి 10

		కడపటిధర	నేటిధర
జనవరి	1940	11 18	11.21
మార్చి	"	11.10	11.12
మే		10 79	10.82
[illegible]		11.48	11.45

(నామకము)

అవిసెనూనె

లండను, జనవరి 10

	కడపటిధర	నేటిధర
సౌత్టుతీసినది లండన్ హాండ్రెడ్ సైటు		
అవిశనూనె	40/6	40/6

లండన్ ధాన్యాదులు

(రూటరు) లండను, జనవరి 10

		కడపటి	నేటిధర
టన్ను,	టోరియా		
రెడ్ సీడు ట		17-5-0 జన-ఫిబ్రవరి	17 5-0
	Quoted		Quoted

తుదపుగింజలు బొంబాయి టన్ను

పా॥	22 7-6	జన ఫిబ్రవరి	22-12-6
	Quoted		Quoted

ప్రత్తిగింజలు

ఈజిప్టు నల్లనివి	8 7-6	జన-ఫిబ్ర	8 3-9
	Quoted		Quoted

బొంబాయి పంటలు

బొంబాయి, జనవరి 10

గోధుమలు	(జన)	రూ. 4 8 6
అవిసెగింజలు	(మే)	9 5 0
వేరుసెనగలు	(ఫిబ్ర)	40 9 0

(అ. ప్రె)

శీమయ్యాలుదూది

శివర్వాలు, జనవరి 10:—

శివర్వాలుదూది ప్రారంభధర

మార్చి 8.85 మే 8.81

(రూటరు)

కొలంబో రబ్బరు

కొలంబో, జనవరి 1:—

నేటి మధ్యాహ్నం 2-15 గం॥ రబ్బరు వెల యీ విధముగా నుండెను.

చాలు క్రేప్	57½ సెంట్లు.
నిన్నటి ధర	57 సెంట్లు.

సింహళపు పంటలు

కొబ్బెర [illegible]	1-కి రూ.	49/75
[illegible]		312 5

(విక్రేతలు) (అ. ప్రె.)

లండను మార్కెట్టు

(యూ. పి. కేబిల్)

లండను, జనవరి 10:—

స్టాక్ ఎక్స్ఛేంజి ధరలు మందముగానుండి తరువాత తగ్గెను. దూరప్రాచ్య వాటాలకు ఎక్కువ గిరాకీ కలిగెను. వాల్‌స్ట్రీటు వ్యాపారము అస్థిరముగా ప్రారంభమయ్యెను.

కలకత్తా షేర్ మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

కలకత్తా, జనవరి 10

నారమరవెలలు కొంత మందగించెను. జూస్టలలో విశేషమేమి లేదు. తేయాకులు మందముగా నుండెను. ఇండియన్ ఐరన్ నిలుకడతో ప్రారంభమై తరువాత మందగించెను. ఇతర స్పెక్యులేటివు యిష్యూలు మాడా అదేరీతి నుండెను. గవర్నమెంటు సెక్యూరిటీలు నిలుకడతో నుండెను.

బొంబయి షేర్ మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, జనవరి 10

స్టాక్ ఎక్స్ఛేంజి మందముగా ప్రారంభమై అమ్మకం ఎక్కువైనందున ధరలు తగ్గెను. ముగింపుకూడా మందముగా నుండెను. అసోసియేటెడ్ సిమెంట్సు స్థిరముగా నుండెను. గవర్నమెంటు పేపరు నిలుకడతో నుండెను.

మారకము

కంతిద్వారా (తయారు)	పి 1/6-31 32
డిమాండు బ్యాంకిబిల్లు	పి 1/6-31/32
న్యూయార్కు టి. టి.	1/6-7/32
నిలుకడ	333

ఎప్పటికప్పుడు హాజరు వడ్డీ 2%

బంగారు వెండి ధరలు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, జనవరి 10:—

వండి 100 తులములకు తయారు	60 12 0
మొదటి వాయిదా (డ్యూటితో)	61-1-0
రెండవ వాయిదా "	60 15-0
బంగారు బంగారు తయారు తు 1-కి	42 0-9
మొదటి వాయిదా (డ్యూటీతో)	42-2-3
రెండవ వాయిదా "	42-8-9
పవరను 1-కి	26-12.6

బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, జనవరి 10.—

బొంబాయి ప్రత్తిమార్కెటులో బ్రోచ్ ఏప్రిల్-మే 1940) ప్రత్తిధర తు లతోను ప్రారంభ మైనది.

ధర నిలకడగా ఉండెను. ముగింపుధరలీ క్రిందివిధముగా ఉన్నవి:— రూ. అ. పై

బ్రోచ్ ఏప్రిల్-మే (1940)		320-8-0
" జూలై-ఆగస్టు		328-4-0
ఉమ్రా డిసెం-జనవరి	1940	281 0 0
" మార్చి	"	285 0 0
బెంగాల్ డిసెం-జనవరి	1940	229.8-0
" మార్చి		233 8
బ్రోచ్ (జూలై-ఆగస్టు) అత్యధికధర		321 8
" అత్యల్ప ధర		315 0-0

వేరుసెనగలు

చెన్నపురి, జనవరి 11.—

కోరమాండల్ మెషిన్ పప్పు ప్రెంచి	
" క్రొత్తది మెషిన్	29-12-0 30-10-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకొండి 500 పౌనులు గలది 1-కి) పాంతుచ్చేరి అండు కడబూరు	
కడప, పొద్దుటూరు	రెడి 65.8-0
ఎక్సుపూరు	రెడి రు 65-8-0
కొంకాయనూనె కొండి కొచ్చిరకము 500 పౌనులు గలది వెల	
కొలంబో	86-0-0 87-0-0
నువ్వులనూనె (399½ పౌనులు తూకం గల డబ్బా పరంగల్ రకము)	7-8-0
అముదము (సిల్ డిలివరి) ఎక్సు పెల్లరు ఫర్ ఇంగ్లీషు కొండి 500 పౌనులు గలది	94-0-0

చక్కెర ధరలు

చెన్నపురి, జనవరి 11.—

చక్కెర (2 హండ్రెడ్ జైట్ బస్తా 1-కి)	
స్వదేశీ కృష్ణట్ పంచదార	
జావా రెడి	36 0 9
ప్యారీస్ "యస్" సుగర్ బస్తా	35 12 0
మాండేయా ఇండియన్ సుగర్	35-13-9
8 పైండు బ్రిటిష్ చక్కెర	38.0 9

ధరల హెచ్చుదల

పూర్వ నిర్ణయ పునరాలోచన

ఇండియా ప్రభుత్వం వారి క్రొత్త ప్రకటన

క్రొత్తఢిల్లీ, జనవరి 9:—

పంటధరల హెచ్చుదలను నిరోధించుట కావశ్యకతి ఏర్పడినదని ఆర్థిక సలహాదారులైన గ్రెగరీగారు చేసిన సిద్ధాంతమును వెల్లడించుచు పనుక ప్రకటన చేసినప్పటికి జ్ఞప్తికి తెచ్చునా, అప్పటికి ఇప్పటికి పరిస్థితులు చాలా మారినవని ఇండియా ప్రభుత్వం వారి క్రింద ప్రకటన చేయుచున్నారు:-

"గ్రెగరీ గారి నివేదిక కొన్ని వారములక్రింద తయారుచేయబడెను. చెప్పక జరిగిన ధరల విచారణసమావేశ అయ్యిన్క నిర్ణయములిదివరకే ఈ నివేదిక చాలావరకు ఆధారంగా యున్నది. అప్పటికి ఇప్పటికి పరిస్థితులు మారినవి. ధర లింకను హెచ్చునని ఇంకేమీ ప్రభుత్వం వారి మార్పును గమనించుచుకే యున్నారు. రాబోవు ధరల విచారణసమావేశములో ఈ విషయము తప్పక చర్చకు వచ్చును. (అ. ప్రె.)

సీతాపూరులో స్త్రీల ముస్లిమ్‌లీగు

లక్నో, జనవరి 9:—

సీతాపూరులో మహమ్మదీయస్త్రీలు ఒక ముస్లిమ్‌లీగుశాఖను స్థాపించిరి. జిన్నాపై తమకు గల విశ్వాసము దెలిపిరి. (అ. ప్రె.)

మద్రాసు రేడియో

(12-1-1940)

మదరాసు 1. (వి. యు. యం. 211 మీ (మరియు 31.35 మీటర్లు) ఉదయం: 7-30 గం. నుండి 9 0 గం. వరకు సంగీతపు 3 కొండ్లు. వార్తలు. 9-0 గం. ముగింపు.

మధ్యాహ్నం: 1-0 గం. శ్రీ రాజగోపాల భాగవతిర్ (గాత్రం) 1-30 గం. ఆంగ్లవార్తలు. 1-35 గం. శ్రీమతి కే. యస్. శాంతిరాజమ్మ (గాత్రం) 2-0 గం హైమ్కార్ట్ బాడ్కాస్టు. 2-30 గం. ముగింపు.

(211 మీటరు) సాయం: 4-0గం. బడిపిల్లల కార్యక్రమము. 4-30 గం. యూరోపియను సంగీతం. 5-0 గం. కర్ణాటక ఆర్కెస్ట్రా; 5-10 గం. తెలుగు వార్తలు. 5-15 గం. తమిళ వార్తలు. 5-20 గం. శ్రీమతి కే. యస్. శాంతరాజమ్మ (గాత్రం) 6-0 గం. ఆంగ్లవార్తలు. 6-5 గం. శ్రీ ఆర్. రాజగోపాల భాగవతిరు (గాత్రం) 6.40 గం. (తెలుగు ప్రసంగం.) 6 45 గం. శ్రీమతి పసుపులేటి కన్నాంబ (గాత్రము) 7-0 గం (అనువ ప్రసంగం) 7-20 గం తెలుగువార్తలు. 7-35 గం. తమిళవార్తలు. 7-50 గం. శ్రీ ఆరణి దామోదరాచారి (గాత్రము) 8-20 గం శ్రీమతి పసుపులేటి కన్నాంబ (గాత్రం) 9-0 గం. ఆంగ్లప్రసంగం. 9-5 గం. శ్రీమతి కన్నాంబ రఘుపతి రాఘవ పాడ్డాను. 9-20 గం ఆంగ్లము వార్తలు. 9-45 గం శ్రీ ఆరణి దామోదరాచారి (గాత్రం) 10.30 గం. కడపటివార్తలు, ముగింపు

మదరాసు 2 (60.98 మీటర్లు సాయం: 4 0 గం. నుండి 5-5 గం. వరకు మదరాసు 1 లో వలె. 6-5 గం. గ్రామీణుల కార్యక్రమము. 6-40 నుండి 9-30 వరకు మదరాసు 1 లో వలె. 9-30 గం. నుండి 10-30 యూరోపియను సంగీతం 10-30 గం. కడపటివార్తలు, ముగింపు

(13-1-1940)

మదరాసు 1. (వి. యు. యం. 211 మీ. (మరియు 31.35 మీటర్లు) ఉదయం: 7-30 గం శ్రీమతి యం. యస్. మోహనాంబాళ్ (గాత్రం), 8-0 గం. తెలుగువార్తలు. 8-5 గం. తమిళవార్తలు. 8-10 గం. పిల్లల కార్యక్రమం. 8-50 గం. ఆంగ్లవార్తలు 9-0 గం. ముగింపు.

మధ్యాహ్నం: 1-0 గం. శ్రీ బి. సి. వైద్యనాథయ్యర్ (గాత్రం), 1-30 గం. ఆంగ్లవార్తలు 1-35 గం శ్రీ కే. యల్. రంగదాస్ (మురళి) 2-0 గం. యూరోపియను సంగీతం. 2-30 గం ముగింపు

(211 మీటర్లు) సాయం: 4-0 గం. స్త్రీల కార్యక్రమం. 4 30 గం యూరోపియను సంగీతం. 5-0 గం. కర్ణాటక ఆర్కెస్ట్రా; 5-10 గం. తెలుగువార్తలు. 5-15 గం. తమిళ వార్తలు. 5-20 గం. శ్రీమతి యం. యస్. మోహనాంబాళ్, 6-0 గం ఆ వార్తలు 6-5 గం. శ్రీ కే. యల్ రంగదాస్ (మురళి) 6 40 గం. తెలుగు ప్రసంగం. 6-45 గం శ్రీమతి కే. తిరుమణి దేవి, 7-0 గం. ప్రసంగం. (అనువ) 7.5 గం. ప్రసంగం. 7-15 గం. సంగీతము. 7-20 గం తెలుగువార్తలు. 7-35 గం. తమిళ వార్తలు. 7-50 గం. శ్రీ బి. సి. వైద్యనాథయ్యర్ (గాత్రం), 8-25 గం. శ్రీ శ్రీమతి కే. తిరుమణి దేవి (గాత్రం) 9-0 గం ప్రసంగం. 9-5గం. గ్రంథపఠనము 9-15 సంగీతం. 9-30 గం. ఆంగ్లవార్తలు. 10.30 గం. కడపటివార్తలు, ముగింపు

మదరాసు 2. (60.98 మీటర్లు) సాయం: 4.0 గం. నుండి 5-5 గం. వరకు మదరాసు 1 లో వలె. 6-5 గం. [illegible] 6 15 గం. గ్రామీణుల కార్యక్రమం. 6-40 గం. నుండి 9-30 గం. వరకు మదరాసు 1 లో వలె 9.30 గం నుండి 10-30 గం. యూరోపియను సంగీతం. 10-30 గం. కడపటివార్తలు, ముగింపు.

శివాజీ వ్యాయామమండలి మద్రాసు

ప్రభుత్వమువారు ప్రత్యేకస్థలమునిచ్చుట

మద్రాసు, జనవరి 10:—

శివాజీవ్యాయామమండలి భవననిర్మాణానికి మద్రాసులో తిరువల్లిక్కేణిలోని టెల్సులోడు మీద గోపాలపురపుత్రి పక్కన 180 అడుగుల పొడుగు 55 అడుగుల వెడల్పు గల స్థలాన్ని దరఖాస్తుమీద మద్రాసు ప్రభుత్వం వారిచ్చునని తెల్పుచు అందుకు తోడ్పడిన సి. రాజగోపాలాచారిగారికి, కాంగ్రెసు మంత్రివర్గానికి, గవర్నరుగారికి కృతజ్ఞతను దెల్పుచు యీస్థలం ప్రారంభోత్సవం మార్చిలో జరుగునని తెలపవలయును చేయవలెనని యీ మండలి జైకుప్రెసిడెంటు పండీవకామతుగారు వ్రాయుచున్నారు.

హిందీ పరీక్షలు

హిందీ పరీక్షలకు దరఖాస్తులు ఇవ్వవలసిన తేదీదాకా సంపవచ్చునని కార్యదర్శి తెలుపుచున్నాడు.

ఈపరీక్షలు ఫిబ్రవరి 11 జరుగుననియు, వాటికి తయారు చేయుటానికి పల్నంలో అనేక సెంటర్లలో చదువు చెప్పుచున్నారని ఫీజు వగైరాల విషయం సిటీ ర్గనైజు జరుగుకు వ్రాయవచ్చునని తెలుపుచున్నారు.

సిలోను కాంగ్రెసు కార్యదర్శి

మద్రాసు, జనవరి 10:—

సిలోను ఇండియను సేవలు కాంగ్రెసు కార్యదర్శి అజీజుగారు బొంబాయిపోయి మద్రాసులో దిగిరి. మళ్లీ వారు మద్రాసుకు ఒక వారంలో వచ్చి సింహళ భారతీయులగూర్చి పుర ప్రముఖులతో ముచ్చటించెదరు.

శ్రీ ఏ. కొండప్పగారు

చెన్నపురి, జనవరి 10:—

హిందూ దిలిజియసు ఎండోమెంట్సు బోర్డు అధ్యక్షులు శ్రీ ఏ. కొండప్పగారు 14 వ తేదీ మద్రాసులో బయలుదేరి దిండిగలు పోయి తిరిగి 16 వ తేదీ మద్రాసువచ్చి అరాటే బయలుదేరి సోంపేటపోయి తిరిగి 23 వ తేదీ మద్రాసువచ్చెదరు.

మదరాసు వెండి బంగారు ధరలు

జన్నపురి, జనవరి 11:—

పవరను 1-కి (ట్రోసుధర)	26-14.0
పవరను 1-కి (నిల్లరధర)	26-14 6
సింటుబార్ నొక్కులు 1-కి (రెడి)	41 14-9
" " (వా)	42-2 6
గోల్డుమాసా తులము 1-కి	41-6 9
[illegible] తులము 100-కి (రెడి)	61-6-0
[illegible] " (వాయి)	60-0-0
[illegible] 1-కి	0.10 0

యోగవ్యాయామ బలప్రదర్శనము

మద్రాసు, జనవరి 9:—

క్రిందటివారం ఉదయం తాతాముత్తియప్పన్ వీధిలోని పెలెక్టుటాకీస్‌లో ప్రొఫెసర్ కొల్లి రంగదాసు చౌదరిగారు, వారిశిష్యులు అడుసుమిల్లి వెంకటకృష్ణారావుగారు, మద్రాసు కార్పొరేషన్ కమిషనర్ డి॥ బి॥ ఆర్. సుబ్బయ్యనాయుడుగారి అధ్యక్షతను యోగవ్యాయామ బలప్రదర్శనము కావించి యీక్రిందివిరుదముల పడసిరి.

ప్రొఫెసర్ కొల్లి రంగదాసు చౌదరిగారికి ఆంధ్ర భీమ, అడుసుమిల్లి వెంకట కృష్ణారావుగారికి "ఆపన ప్రవీణ" అనువిరుదముల నొసంగి పూలమాలాలంకృతులగావించిరి.

తిరువరి డి॥ బి॥ ఆర్. సుబ్బయ్యనాయుడుగారు రుపన్యసించుచు ఆసనములు చాలాగొప్పవనియు, వారి అనుభవములో చాలామందికి వ్యాధులను కుదిర్చి ప్రాణములు కాపాడినవనియు, ప్రతివారును తప్పక వ్యాయామము చేయవలసినదనియు, ఆంధ్రులందరును ఈయువకులకు తగినప్రోత్సాహమిచ్చుట తమవిధియని నొక్కివెప్పుచు, ఈయువకులు ఎంతప్రోత్సాహమైనను తగియున్నారనియు, కృష్ణారావుగారువ్రాసిన 'వైద్యవిప్లవము' చాలా బాగున్నదనియు ప్రతివారును తప్పక చదువవలయునని చెప్పిరి. పిమ్మట గద్దె రంగయ్యనాయుడుగారు ఈ యువకులను ప్రశంసించుచు సుపన్యసించిరి.

పంచాయతీ బోర్డు స్కేవింజర్స్ పనులలో ప్రవేశించుట

పాలకొండ, జనవరి 9:—

స్థానిక పంచాయతీ బోర్డు స్కేవింజర్స్ జీతములు హెచ్చు చేయుట గూర్చి తమ ప్రయత్నములు యిదివరకు చేసినట్లే ప్రయత్నించి ఫలితమునకు వచ్చునటులు సేర్పాటు చేయుడు నని వాక్యములు అధ్యక్షులు తెలియ చేయ విశ్వాసముతో స్కేవింజర్స్ నిన్నటి నుండి, పనులు ప్రారంభించిరి.

వీడ్కోలు సమావేశము

7 వ తేదీ సాయంకాలము 4 గంటలకు పాలకొండ తాలూకా తహసీల్దారుగా నుండి చోడవరము బదిలీ కాబడిన శ్రీ గొల్లి దాలి అప్పలనాయుడుగారి గౌరవార్థము స్థానికోద్యోగులు అల్లరు పాల్గొని అల్పాహార విందారగించిరి. వారి స్థానమును పూర్తి చేయుటకు శ్రీ గౌసుమొయిద్దీన్ సాహెబుగారు విచ్చేసి చార్జీ గైకొనిరి. (స్వ. వి.)

శ్రీ పల్లంరాజుగారు

తూర్పుగోదావరి లోకల్ బోర్డు వార్షిక విరాళం జరుపుచున్నామన్న లోకల్ బోర్డు అధ్యక్షులు శ్రీ మల్లిపూడి పల్లంరాజుగారు సెనెటు సభ్యులుగా నుండరని ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రారుగారు ప్రకటించుచున్నారు.

రాష్ట్రేతరాంధ్రుల కళాభిమానం

ఆంధ్ర, జనవరి 7:—

వైజ్యేసీమ ప్రధానపురములలో నొకటగుయీ పురమునందు నిన్నను శ్రీరామలీలాసభవారు ప్రదర్శించిన శ్రీకృష్ణతులాభారమును సందర్శించు భాగ్యము నాకు లభించెను. ఈ నాటకము యిచ్చటి ఆంధ్రయువకుల సాహసోత్సాహములకు నిదర్శనముగ నున్నది. శ్రీ కృష్ణపాత్రధారియగు శ్రీ చాగంటి కామేశ్వరరావుగారు కడు శ్రావ్యమగు సంగీతమును వినిపించిరి. వసంతుకుడు వేసిన జేవరకొండ వైద్యనాథంగారు హాస్యరసమునకు పుట్టినిల్లయి అడుగడుగునను కడుపుబ్బ నవ్వించుచు, యితర పాత్రలలోపము లన్నింటిని మరపింపజేసిరి. ఈ ప్రాంతముల నాటకరంగములందు వీరిట్టి పాత్రధారి పేరెన్నిక గాంచిరి. నారదుడగు అద్దంకి నరసింహారావుగారును, సత్యభామయగు మగుడకవి శ్రీ నారాయణగారును అతి శ్రద్ధతో ఏ పాటను, ప్యాయమును గాని విడిచిపెట్టక తమ జీవనయాత్ర వరకు నాటకరంగక్షేత్రంపై ప్రయత్నించిరి. ఆనుభవం ఎక్కువయిన కొలది వీరీ రంగమున అభివృద్ధి చెందగలరని తోచును.

బాకీలతాకిడికి బాధితుడయిన నాటకకళను ఉద్ధరించుటకు రాష్ట్రేతరాంధ్రులలో యింత కృషి జరుపుచున్న యీ సభవారును, ఎనుకలు కొరికివేయుచున్న యీ చలిలో రాత్రి 2 గంటల వరకుండి ఆదరాభిమానములు చూపుచున్న యిచటి ఆంధ్రులును చూపుచున్న నాటకకళాభిమానము ఎంతయు ప్రశంసార్హము. (మదరాసువాసి)

ఆంధ్ర సత్సంగ మహిళా సమాజము

భీమవరం, జనవరి 8:—

ఈపురములోని రాధాస్వామి సత్సంగ సమాజములోని స్త్రీసభ్యులు శనివారం సాయంకాలం సమావేశమై "ఆంధ్ర సత్సంగ మహిళాసమాజము"ను స్థాపించినారు. అందుకు శ్రీమతి యద్దనపూడి వర్సమ్మగారిని అధ్యక్షురాలుగాను, ఎం. సుందరాంబగారిని కార్యదర్శినిగాను ఎన్నుకొనినారు. ఈ సమాజమును దయాల్బాగ్ మహిళా సమాజమునకు అసిలియేట్ చేయుటకు తీర్మానించినారు. శ్రీమతి వర్సమ్మగారు స్వంత కృషి వలన దయాల్బాగువస్తువుల నమ్మి, సంపాదించిన సొమ్ములో 100 రు ఈ సత్సంగమునకు విరాళము ఇచ్చినారు. (స్వ. వి.)



ప్రతిచోటమాదొరుకులుంది

Advertise in
Andhra Patrika
31st Annual Supplement

ఆంధ్రపత్రిక

1940 సం॥ జనవరి 11 వ తేది గురువారము

ఆంధ్రపత్రిక
31 వ ఉగాది సంచికలో
మీప్రకటనలను ప్రచురింపుడు

సంపూర్ణ అధినివేశ రాజ్య స్వాతంత్ర్యం

వెస్టుమినిస్టరు స్టాచ్యూటు పద్ధతిదే భారత జాతీయవాంఛపై వైస్రాయి ప్రకటన

అల్పసంఖ్యాక సమస్య ఆటంకం

భారతనాయకులు తమలో దాము ఒడంబడిక చేసుకోవలెనని విజ్ఞప్తి

బొంబాయి, జనవరి 10:—

ఈవారం బొంబాయిలో అరియంటు క్లబ్బు వారు రాజప్రతినిధి లినలిత్గో ప్రభువుగారి గౌరవార్థం విందుచేశారు. ఆసందర్భంలో యీ క్రింది విధంగా రాజప్రతినిధి గీర్ణోపన్యాసం చేశారు.

కృతజ్ఞత

"నేను యీ విందుకు మీరు మమ్ము ఆహ్వానించినందుకున్నూ నన్నుగురించి మీరు నెల్లడించిన పదాలకున్నూ అరియంటుక్లబు అధ్యక్షులయిన మీకున్నూ యీ క్లబ్బుసభ్యులకంతకీన్నీ నేను మనఃపూర్వకమైన కృతజ్ఞతను తెలుపుతున్నాను. నేను మళ్లీ బొంబాయినగరమునకు రాగలిగినందుకు నేను చాలా సంతోషిస్తున్నాను. మీరున్ను యీ నగరవాసులున్ను మనఃపూర్వకంగా మాకు వక సంవత్సరంక్రితం చేసిన బొంబాయి వచ్చినప్పుడొసగిన స్వాగతమును మేము నొన్నటికి మరచిపోము.

యూరోపులో యుద్ధం

మేము మనుక యీ నగరానికివచ్చినప్పటికన్నీ ఇప్పటికీన్నీ మధ్యకాలంలో చాలా విషయాలు జరిగాయి. వాటిలో అన్నిటిలోను ముఖ్యతమమైనది యూరోపులో యుద్ధం. దీనివల్ల లోకంతా మంచికొంత చెడుగూడా కలగనుతుంది. భారతీయులు ఈ యుద్ధంలో బ్రిటను మిత్రమండలి వారికి మిక్కిలి ప్రశంసనీయంగా సహాయం చేస్తున్నారు. ధనమును జనమును సకల సామగ్రులను యివ్వడానికి సిద్ధంగా వున్నామని అనేకమంది ప్రతినిధులూ నాకు వ్రాస్తూనే వున్నారు. వీరి సహాయమును నేను పూర్తిగా స్వీకరిస్తూనే వున్నాను. భారతీయులు మిక్కిలి ఉదారభావంతో చేస్తున్న సహాయమును బ్రిటను రాజీయులున్నూ అధినివేశాలవారున్నూ కూడా చాల ప్రశంసిస్తున్నారు.

కష్టకాలంలోనుండే వుంది

ముందున్నది ముళ్లబాట పందుగన్నట్లు కష్టదినాలు మరింకా యెదుర్కొనవలసే వుంది. యుద్ధము మిక్కిలి విషమమైన పరిస్థితులు యెన్నో కలుగజేస్తున్నది. కష్టపరిస్థితులు యిటుపైనే జరిగేటట్టు వుంది. కాని ఎటువంటి కష్టాలు వచ్చినా జయంకలుగడానికి తీసనేర్పాటులన్నీ ఇండియాలో కూడా పరిగానే జరిగాయి. 1939 సెప్టెంబరు నెలారంభంలో చేయబడ్డ నిర్ణయమే పరిణామోదరమన్నీ మా వుద్దేశాలు నెరవేరడం ముఖ్యావసరమన్నీ యే మహాదాశయాలకోసం యిప్పుడు యుద్ధం జరుగుతోందో వాటిని కాపాడుకొని నిలవబెట్టడం ముఖ్యకర్తవ్యమనిన్నీ ప్రపంచంలో అన్ని దేశాలవారున్నూ కూడా యిప్పుడు బాగా తెలుసుకొన గలుగుతున్నారు.

రాష్ట్రీయ స్వపరిపాలనము-ఫెడరేషను

గత సంవత్సరంలో నేను బొంబాయిలో వుపన్యసించినప్పుడు 1935 యిండియా ప్రభుత్వ చట్టంలో నూచించబడ్డ రాష్ట్రీయ స్వపరిపాలనం అన్ని రాష్ట్రాలలోను మిక్కిలి బాగా కొనసాగుతోందని నేను చెప్పివున్నాను. దీనితో పని పూర్తిగాలేదు. ఫెడరేషను కూడా యేర్పడితే గాని సంకల్పం సమగ్రంగా నెరవేరదు. 1935 రాజ్యాంగవిధాన చట్టంలోని రాజ్యాంగ విధాన సౌధానికి ఫెడరేషను శిఖరంవంటిది. ప్రపంచ పరిస్థితులు చాలా శోచనీయంగా మారుతున్నాయి గనక యిండియాలో సాధ్యమైనంత త్వరలోనే ఫెడరేషను యేర్పడవలెను, అందుకు మనమందరమూ సర్వశక్తులను వినియోగించవలెను. ఫెడరలు విధానంలో యెన్నిలోపాలున్నా దేశంలో అయిక్యమత్యం కలగడానికిన్నీ అతి శీఘ్రంగా రాజకీయ పరిపక్వత కలగడానికిన్నీ ఫెడరేషను తప్ప మరొక ఆధారమేలేదనుకూడా నేను నమ్మక యీ నగరానికి వచ్చినప్పుడు చెప్పివున్నాను.

రాష్ట్రీయస్వపరిపాలనానికి నిరోధం కలుగుట

అయితే కార్యాలు అనుకొన్నప్రకారం జరగలేదు. ఇప్పుడు తాత్కాలికంగా రాష్ట్రాలలో రాష్ట్రీయస్వపరిపాలనం నిలచిపోవడంకూడా తటస్థించింది. శాసనసభలలో మెజారిటీపార్టీవారి ఆధిక్యమును బట్టిగాక పంతులు లిప్పుడు రాష్ట్రాలలో పరిపాలనము జరపడంలేదు 1935 చట్టంలో వున్న ప్రత్యేకావధుల నిబంధనలప్రకారమే యిప్పుడు కొన్నాళ్లు రాష్ట్రాలలో గవర్నరులు ప్రభుత్వము జరుపుతున్నారు. ఇటువంటిస్థితి కలిగినందుకు మీరు కలిగినవిచారంకంటే అధికమైన విచారం మరెవరికీకలగదు. ప్రజలపక్షాన నాయకులు వహించవలసిన బాధ్యతలు యిప్పుడు చాలాఅధికమయినాయి. ఇటువంటిసమయంలో మంత్రులు లేకపోవడము మరింత విచారకరము అయితేమన్లీ త్వరలోనే అన్ని రాష్ట్రాలలోను రాష్ట్రీయ స్వపరిపాలనం యేర్పడుతుందని నేను నమ్ముతున్నాను.

సెంటరులో బాధ్యతాయుత పరిపాలనం

ఏమైతేనేమి 1939 చివరివల్ల రాష్ట్రాలలో బాధ్యతాయుత పరిపాలనం యేర్పడింది గాని సెంటరులో యింకా బాధ్యతాయుత పరిపాలనం యేర్పడలేదు. ఇంతలో యూరపులో యుద్ధం ప్రారంభం కావడంవల్ల సెంటరులో బాధ్యతను గురించి ఆలోచించడానికి అవకాశం లేకుండా పోయింది.

ఫెడరేషనువల్ల అన్నిచిక్కులూ తొలగిపోతాయి

సర్వశక్తులను యుద్ధనిమయంలోనే వుపయోగించవలసివచ్చింది. అందువల్ల ఇండియాలో ఫెడరేషను నేర్పరచడాన్ని గురించిన యేర్పాటులను కూడా నిలిపివేయడం ముఖ్యకర్తవ్యంగా యేర్పడింది. మనం ఫెడరేషనును యేర్పరచ గలిగివుంటే ఇప్పుడు కలిగిన చిక్కులన్నీ దానివల్ల అతి సులభంగానే తొలగిపోతాయనే గట్టి నమ్మకం వుందనే యీ మధ్య నేను మరివకసారి చెప్పివున్నాను. అందువల్ల ఫెడరేషనును ఎలాగైనా ఫెడరేషనును యేర్పరచడానికే నేను యుద్ధారంభంనరకూ గట్టిప్రయత్నం చేస్తూవున్నాను. సెంటరులో బాధ్యతగల మంత్రివర్గం యేర్పడడం, దేశపరిపాలనలో సంస్థానాధిపతులకు కూడా సంబంధం వుండడం- ఇది బ్రిటిషు యిండియాకు మిక్కిలి ముఖ్యమైన విషయం. అన్ని అల్పసంఖ్యాక సంఘాలవారి కోరికలను పూర్తిగా పరిశీలించి వారికందరికి కూడా సెంటరులో ప్రాతినిధ్యమునుకలిగించడమూ దేశంలో ప్రజలందరిలోను ఐకమత్యమును కలిగించడమూ మొదలయిన లాభాలన్నీ ఫెడరేషనువల్ల కలిగివుండేది.

కాంగ్రెసు మంత్రివర్గాలవారు రాజీనామాలు నిచ్చుట

1939 సెప్టెంబరు నెల మొదలుకొని దేశములో జరిగిన వార్తలన్నీ మీకందరికీ బాగా తెలిసేవున్నాయి. ఇండియాను గురించి బ్రిటను దొరతనంవారి నిజమయిన వుద్దేశము మనయిన వుద్దేశము జయట నే స్పష్టంగా తెలుపబడలేదని కాంగ్రెసువారు కోరారు.

అధినివేశస్వపరిపాలనమే ముఖ్యాశయం

"వెస్టుమినిస్టరు చట్టంలో తెలుపబడిన సంపూర్ణ స్వాతంత్ర్యంతోకూడిన అధినివేశస్వపరిపాలనమును ఇండియాలో యేర్పరచడమే బ్రిటనుదొరతనంవారి నిజాభిప్రాయమని బ్రిటను దేశంలో పార్లమెంటులో బ్రిటను ప్రభుత్వప్రతినిధులు చాలాసార్లు చెప్పివున్నారు. ఇండియాలో నేను కూడా చాలాసార్లు ప్రకటనలను చేసివున్నాను. అధినివేశస్వపరిపాలనమును సాధ్యమైనంత త్వరలోనే యిండియాలో యేర్పరుపవలెనని బ్రిటనుదొరతనంవారు ముఖ్యంగా కోరుతున్నారు. ఈవిషయంలో అనవసరంగా యేవిధమైన ఆలస్యమును కలుగజేయరు. ఈలోగా, అనగా యుద్ధం ముగియగానే వీలైనంత శీఘ్రంగా భారతనాయకులతో ఆలోచించి 1935 యిండియా ప్రభుత్వచట్టమును మళ్లీ పరిశీలించడానికి కూడా దొరతనంవారు సిద్ధంగానే వున్నారు.

గవర్నరు-జనరలు కార్యనిర్వాహకసంఘము

యుద్ధం ముగియడానికి పూర్వమే రాజప్రతినిధి కార్యసంఘంలో కొద్దిమంది రాజకీయ నాయకులను కూడా సభ్యులనుగా చేర్చడానికి ఆసంఘ సభ్యుల సంఖ్యను హెచ్చించవలెనని కూడా దొరతనంవారు నిశ్చయించిరి. ఇది కొనసాగడానికి ముందుగా దేశంలో విఖ్యాతిగల రాజకీయ పార్టీల నాయకులకు సమాధానం కుదరాలి. లేకపోతే సామరస్యంగా పనిజరగదు. రాజకీయ పార్టీల నాయకులకు సమాధానం కలిగించడానికి కూడా దొరతనంవారు సర్వవిధాలా సహాయం చేస్తారు. అని దొరతనంవారు చాలాసార్లు ప్రకటించినా కాంగ్రెసువారికి సంతృప్తి కలుగలేదు. వారిసంశయాలు తొలగలేదు. అందువల్ల కాంగ్రెసు మంత్రులు యిప్పటివరకూ మళ్లీ తమ పదవులను స్వీకరించలేదు. అందువల్ల 7 రాష్ట్రాలలో గవర్నరులు చట్టంలోని ప్రత్యేక సంధానాల నుపయోగించి పరిపాలనమును జరపవలసిన అవసరం కలిగింది.

అవసరపడడం మిక్కిలి హానికరం

యుద్ధం ప్రారంభమైనప్పటినుంచీ ప్రభుత్వం వారు చేసిన అన్ని ప్రకటనల వల్లనూ దొరతనం



వారి నిజమైన ఉద్దేశం స్పష్టంగానే వెల్లడి అవుతూవుంది. ముఖ్యాశయం అధినివేశస్వపరిపాలనమే. ఫెడరేషను దాని కొక మజిలీ వంటిది మాత్రమే. ఫెడరలు విధానం ప్రకారం సెంట్రలు గవర్నమెంటుకు మిక్కిలి అధికమైన అధికారాలన్నీ యియ్యబడును. ఫెడరేషనులో బ్రిటిషు ఇండియా ప్రతినిధులున్ను సంస్థానాల ప్రతినిధులున్ను కూడ వుంటారు. ఫెడరేషనకు అతి విశాలమైన దృక్పథం నుంచి ఎన్నికలు జరుపుతాయి. ఈ విషయంలో బ్రిటను దొరతనంవారికి యేవిధమైన దురుద్దేశమూ లేదు. అయితే ఇండియాలో కొంతమంది పనులు అతి చురుకుగా జరగాలన్నీ వెంటనే మిక్కిలి గొప్పమార్పులు జరగాలన్నీ, కోరుతున్నారు. ఈలాగు కోరేవారు సర్వసాధారణం కలవారు కొరని నేనెంతమాత్రం చెప్పడంలేదు. పైకి చూడడానికి కొన్ని సూచనలు చాలా సులభంగానే కనబడతాయి కాని వాటిని గురించి సాకల్యంగా పరీక్షించిచూస్తే అనుకోనట్టి మిక్కిలి గొప్ప కష్టాలెన్నో కనబడతాయి.

చుట్టయినా గట్టు మేలు

గొప్ప గొప్ప సమస్యలను పరిష్కరించవలసిన మాకు వీటిని గురించి అత్యధికమైన అనుభవం వుంది. చుట్టయినా గట్టు మేలనే సామెత చాలా మంది అడ్డదారిని బయలుదేరితే చాలా త్వరగా గమ్యస్థానం చేరగలుగుతా మనుకొంటాము గాని చాలాసార్లు అడ్డదారులలో గొప్పగొప్ప విఘాతాలు వచ్చి పడతాయి. అందువల్ల గమ్యస్థానం చేరడానికి ఆలస్యం మరింత అధికమే అవుతూ వుంటుంది.

భారత రాజకీయాలలో చాలా కష్టాలు

భారతరాజకీయ సమస్యలను పరిష్కరించడంలో చాలా విదానమూ వోరిమీ వుండాలి. తొందరపాటు ఎంతమాత్రం పనికిరాదు వీటిలో నిజమైన కష్టాలు చాలా వున్నాయన్న సంగతి అందరికీ బాగా తెలిసేవుంది. ఈగాటి కష్టాలు వున్నంగు కందరూ విచారిస్తునేవున్నారు. ఇటువంటి కష్టాలున్నాయని తెలిసివుండిన్ని యివేవీ లేవనడం మిక్కిలి అనుచితం. ఇవి లేవనే అన్నంతకుత్రాన యివి లేకుండాపోతాయా? ఆ కష్టాలను గురించివాటిని తొలగించడానికి గట్టిప్రయత్నంచెయ్యకపోవే వుత్తమమైనపద్ధతి. వీటిని పరిష్కరించగలిగితే తరువాత అన్ని పార్టీలవారికి సామరస్యం కలుగుతుంది. అందువల్ల అందరూ కలిసి పనిచెయ్యడానికి వీలవుతుంది.

అల్పసంఖ్యాకసంఘాలహక్కులు

దేశంలో యెన్నోరాజకీయపార్టీ లున్నాయి. ప్రజలలో అయిక్యమత్యం కలగాలి. రాజ్యాంగ విధానంతో సంస్థానాలకు కూడా సంబంధం వుండాలి. అల్పసంఖ్యాకసంఘాల వారు తమ హక్కులకోసం చాలా గోల పెడుతున్నారు. ఈసంఘాలన్నిటిలో ముస్లిములు, నిమ్నజాతులు యీరెండు సంఘాలు ముఖ్యమైనవి. అల్పసంఖ్యాకసంఘాలహక్కులను కాపాడుతా మని యిదివరకు పూచీపడి వున్నారు. ఆవాగ్దానము నిప్పుడు భంగపరచడానికి వీల్లేదు. దేశములో వేరువేరుసంఘాలవారు వేరువేరుగా అభిప్రాయాలను తెలుపుతున్నారు. రాజప్రతినిధిన్నీ బ్రిటను దొరతనంవారున్నూ అన్నిసంఘాలను గురించిన్నీ పూర్తిగా ఆలోచించక తప్పదు. ఏసంఘానికి కూడా అన్యాయం జరగకుండా చూడడానికి దొరతనమువారు పూనుకొనివున్నారు.

వీరిలోవీరికి సమాధానంకలగాలి

దేశములోవున్న వివిధపక్షాల నాయకులందరూ కలసి ఆలోచించి తమలో తాము సమాధానమును కలిగించుకొనగలిగితే దొరతనంవారికిన్నీ నాకున్నూ పని చాలా సులభమవుతుంది. సమాధానం కలగవలెనంటే యేపార్టీవారు కూడా మొండిపట్టు పట్టగూడదు. అన్ని పార్టీలవారూ యేకీభవించి చేసిన సూచనలను బ్రిటిషు దొరతనంవారు రాయించేలాగు చెయ్యడానికి నేను సర్వశక్తులనూ వినియోగిస్తాను. ఇవు న్న రాజ్యాంగవిధానమును తొలగించి అధినివేశస్వపరిపాలనమును యేర్పరచడంలో చాలా కష్టాలున్నా యన్నసంగతి బ్రిటనదొరతనంవారికీ భారతదేశీయులకూ కూడా బాగా తెలిసేవుంది. అయినప్పటికీ వీలైనంత త్వరలోనే యిండియాలో అధినివేశస్వపరిపాలనమును యేర్పరచవలెనని బ్రిటను దొరతనంవారు నాకు పూర్వకంగా కోరుతున్నారని నేను నిర్ధారణగా చెప్పగలను.

రాజకీయ పార్టీల నాయకులు నాకు సహాయంచెయ్యాలి

ఈ విషయంలో దేశంలో గొప్ప గొప్ప రాజకీయ పార్టీలున్నా ఆ పార్టీల నాయకులున్నూ మిక్కిలి అధికమైన బాధ్యతను వహించవలసివున్నది. ఈ సంగతి వారికి కూడా బాగా తెలిసేవుంది. మనకు వారందరూ నాకు సహాయం చేసే వున్నారు. ఇప్పుడు వారు మళ్లీ నాకున్ను దేశానికిన్నీ కూడా గొప్ప సహాయం చెయ్యవలెను. దేశంలో ప్రస్తుతం యేర్పడిన దుస్థితి తొలగితేగాని రాజకీయంగా యేవిధమైన అభివృద్ధికూడా కలుగజాలదు. కాబట్టి యీ దుస్థితిని సాధ్యమైనంత త్వరలోనే తొలగించడానికి రాజకీయ పార్టీ నాయకులందరూ నాకు సర్వవిధాలా సహాయం చెయ్యగోరుతాను. ఈ దుస్థితివల్ల యిప్పుడు దేశాభివృద్ధిని కోరేవారికందరికీ అత్యధికమైన ఆశాభంగం కలిగింది.

నేను సరివకసారి మీకందరికీ కృతజ్ఞతను తెలుపుతున్నాను-అని రాజప్రతినిధి చెప్పాడు.

కింగు ఎడ్వర్డు మెమోరియలు హాస్పిటలుకు వెళ్లుట

రాజప్రతినిధి సతీ లినలిత్గో ప్రభ్విగారున్నూ బొంబాయి గవర్నరుసతి బూమిలీ ప్రభ్విగారున్ను యీవారం ప్రొద్దున్న బొంబాయిలో కింగు ఎడ్వర్డు మెమోరియలు హాస్పిటలుకు వెళ్లి అక్కడ 45 నిమిషాల సేపు వుండి అన్నిశాఖలను చూశారు. ఈవైద్యశాల డీను, డాక్టరు జీవరాజ మెహతాగారు పీరికిద్దరికి స్వాగతమిచ్చి అన్నివార్డులను వారికి చూపించారు. శస్త్రచికిత్సలకోసం వార్డు, నర్సులబస, మందులకోసం వచ్చినవారు వుండే వార్డు మొదలైనవాటిని వీరు చూశారు.

బొంబాయి డాకుయార్డులను చూచుట

రాజప్రతినిధి లినలిత్గో ప్రభువున్నూ బొంబాయి గవర్నరు లూమిలీ ప్రభువున్నూ కలసి యీవారప్రొద్దున్న బొంబాయిలో గవర్నమెంటు డాకుయార్డులకు వెళ్లారు. లినలిత్గో ప్రభువు ఇండియాకు రాజప్రతినిధిపదవిని స్వీకరించిన తరువాత యిప్పటివరకూ బొంబాయిలో రాయలు ఇండియానేవీ డాకుయార్డును చూచి వుండలేదు. అక్కడ వుండేవారందరూ వీరికి ఘనమైనస్వాగతమిచ్చారు కమాండరు ఆఫీసరు వైస్అడ్మిరలు హెచ్ బర్టుఫీల్డు హార్బర్టు డాకుయార్డు సూపరింటెండెంటు కెప్టను సి. జే. నికలు, స్టాపుచీఫ్ కెప్టను టి. ఎం. ఎస్. మిలినీగార్లను గవర్నరు రాజప్రతినిధికి ఎరుకపరిచాడు రాజప్రతినిధి డాకులలో యింటెలిజెన్సు ఆఫీసు, బారకులు, స్త్రీమరుగు, వీటివన్నిటిని చూశారు. మెకానికలు ట్రెయినింగు డిపార్టుమెంటుకు వెళ్లి అక్కడ ట్రెయినింగును పొందుతూ వున్న 53 మందిని చూశారు. తరువాత గవర్నరీపాత శాలలను చూశారు. ఈ రీతిగా వక అరగంట డాకులలో గడిపారు.

సందర్శనాలు

బొంబాయి షెరీఫు సేటు మనుంబాదాసు వాసాంతీ పోలీసు యినస్పెక్టరు జనరలు జి. ఏ. షిల్లెడీ, రాజప్రతినిధి కార్యసంఘసభ్యుడు సర్ జగదీశప్రసాదు, మాజీ బొంబాయి కాంగ్రెసు మంత్రి డాక్టరు ఎం. జి. గిల్డరు, దక్కను హైకోర్టు రావుబహదూరు సంస్థానం ప్రధానమంత్రి సర్ అక్బరు హైదరీ, గౌంవ ప్రాహిబిషను కమిషనరు సర్జ్ రీలాలనంద, బొంబాయి కాంగ్రెసు మాజీ ప్రధానమంత్రి బి. జె. ఖేరుగార్లు యీ వారం రాజప్రతినిధిని సందర్శించారు.

జె. బి. గ్రీవ్సుగారు యీవారం లినలిత్గో ప్రభ్విగారిని సందర్శించారు.

రాజప్రతినిధి విందుచేయుట

ఈవారం రాజప్రతినిధిదంపతులు బొంబాయిలో బ్రాబోరనుస్టేడియంవద్ద విందు చేశారు. ఆ విందుకు గవర్నరు దంపతులు మొదలయినవారు చాలామంది వచ్చారు.

గవర్నరు దంపతులు విందు చేయుట

ఈవారం గవర్నమెంటు కమానులో గవర్నరు దంపతులు రాజప్రతినిధిదంపతుల గౌరవార్థము విందు చేశారు. ఈ విందుకు కొద్దిమంది ప్రముఖులు మాత్రమే వచ్చారు. (అ. ప్రె.)

పోలీసు పెరేడుకు వెళ్లి ఉపన్యసించుట

బొంబాయి, జనవరి 11:—

ఈవారం ప్రొద్దున్న కొలాబాలో జరిగిన పోలీసు పెరేడుకు రాజప్రతినిధి వచ్చాడు. అక్కడ బొంబాయి గవర్నరున్ను పోలీసుశాఖ అధికారులందరున్ను చాలామంది పోలీసు కనిస్టేబులున్ను రాజప్రతినిధికి స్వాగతమిచ్చారు. కొలాబాజాణాజిల్లాల పోలీసు దళాలు అక్కడ చేరివున్నాయి. ఈవారం మీరు చూచి నేను చాలాసంతోషించాను పోలీసు దళముయొక్క ప్రతిష్ఠను నిలుపవలసిన బాధ్యత మీమీద వుంది. అందుకు మీరు అర్హులుగానే వున్నారు. ఇటుపైకూడా అర్హులుగానే వుంటారు. ఈ రాష్ట్రంలో వున్న కోట్లకొలది ప్రజలకు మీరు పాత్రులు నిరుపద్రవస్థితిని కలిగించవలసివుంది. యెల్లప్పుడూ మీరు అత్యధికమయిన రాజభక్తి కనబరుస్తూనేవున్నారు. సమయానుసరంగా పని చేయగల నేర్పు మీకు పెద్దగా వుంది. ఈ పెరేడులో మీరు చాలా సురుకుగా పని చేసినందుకు చేను మిమ్మలినందరిని అభినందిస్తూన్నాను. అధికారుల ఆజ్ఞలను మీరు సరిగా నెరవేరుస్తూ వుండాలి. మీరు నిమ్నర్వగా పనిచేయవలసి వచ్చినప్పుడు కూడా మీరు మితిమీరి రోషనిని చెయ్యకూడదు. ప్రజలసానుభూతి మీకు అధికంగా లభించేలాగు మీరు నడుచుకుంటూవుండాలి- అని రాజప్రతినిధి చెప్పాడు. (అ. ప్రె.)

మహాత్ముని అహింసా-సత్యాగ్రహము

భారత క్రైస్తవుల సంపూర్ణామోదము

క్రైస్తవ మహాసభాధ్యక్షుని ప్రసంగము

బొంబాయి, జనవరి 10—

"గాంధిమహాత్ముని చే ప్రతిపాదింపబడినట్టియు, ఆతని చేతను, ఆతని యనుచరులచేతను అవలంబింపబడుచున్నట్టి అహింసా, సత్యాగ్రహ సిద్ధాంతముల విషయమున నేటి క్రైస్తవసంఘము నిర్వహింపవలసిన గొప్ప బాధ్యత కలదు. మహాత్ముడు స్వరాజ్య పోరాటమును నడిపెను. విదేశీయుల పరిపాలనమును తొలగద్రోయుటకు అహింసయే ఉత్తమసాధనమని కోట్లకొలది స్త్రీ పురుషులకు ఆయన నమ్మకము కలుగజేసెను. ప్రతిప్రతిక్రియెడల ద్వేషము మించుకయు లేకుండ జరుపబడుచున్న ఈ పోరాటము క్రైస్తవ మతాచార్యుడగు క్రీస్తు దేవుని పద్ధతికంతయు సన్నిహితముగా నున్నది. ఆనాటి యూదులలోగల లోపములవన్నిటిని తొలగించుటకు ఏసుక్రీస్తు అహింసా సాధనము చేతనే తీవ్రపోరాటము గావించియుండెను. ఈ కాలమును క్రైస్తవుల మని చెప్పుకొను దేశముల వారవలంబించుచున్న పద్ధతులకును, ఈ పద్ధతికిని భేద మెంతేని కలదు" అని భారత క్రైస్తవ మహాసభలో నుపన్యసించును తిన్నభాధ్యక్షుడగు డా॥ ఎన్. సి. ముఖర్జీగారు చెప్పిరి. సభ జిన్నా హాలులో జరిగెను. సత్యాగ్రహము లేక క్రైస్తవ పద్ధతులప్రకారము పోరాడుట అను విషయమై ఆయన ప్రసంగించెను.

మరియు ముఖర్జీగారిట్లు చెప్పిరి:—

దారిద్ర్యము, ద్రవ్యాపహరణము తొలగవలసినచో, యుద్ధము, ప్రజలదుఃఖములు తొలగవలసినచో క్రీస్తుదేవుడు ప్రతిపాదించినట్టియు, తిరిగి యిప్పుడు గాంధిమహాత్ముని చే ప్రపంచమునకు జ్ఞాపకము చేయబడుచున్న మార్గము మనకు అవలంబనీయము. క్రైస్తవమతము నవలంబించిన దేశములు యితర దేశములకు మార్గము చూపనిచో భారతదేశమునందలి మనము గాంధి మహాత్మునిచే నిప్పుడు ప్రతిపాదింపబడుచున్న సందేశము నెందుకు అంగీకరించి, ఆచరణలో నుంచరాదో తెలియదు. మహాత్ముని అహింసా సిద్ధాంతమునకును, సాధారణ ప్రజలు కనబరుచు శాంతభావమునకును ఒక ముఖ్యభేదము కలదు. అధర్మము, అక్రమముచేయు వారిపై ద్వేషభావ మించుకయు లేకుండ పోరాట మాత్రమే గాక, అట్టి అధర్మములు చేయువారి పద్ధతులనే తాము గూడ అవలంబింప నిచ్ఛగింపరాదని క్రీస్తు మహాశయుడు తన శిష్యోత్తమునకు కోరెను. అధర్మమును ప్రతిఘటించి పోరుటను గాంధి మహాత్ముని అహింసా - సత్యాగ్రహము తగిన సాధనము" (అ. ప్రె.)

మైసూరు కాంగ్రెస్‌వాదుల ఆరోపణలు

మైసూరు హైకోర్టుజడ్జివిచారణ

బెంగుళూరు, జనవరి 9:—

పోలీసులు సత్యాగ్రహులను కష్టపెట్టిరని మైసూరు కాంగ్రెస్‌వారులు గావించియుండిన ఆరోపణలను విచారించుటకు మైసూరు హైకోర్టు జడ్జి శ్రీ కే. ఆర్. నాగేశ్వరయ్యగారు నియమింపబడిరి. వీరి విచారణసమయమున పత్రికలవారుండ వీలులేదని తెలియుచున్నది. ఈవిచారణ న్యాయాధికారిచే నేయబడు డిపార్టుమెంటల్ విచారణగా నుండును. విచారణాధికారి నివేదికను పత్రికలకు సంపవలెనా లేదా యనువిషయమును ప్రభుత్వమువారు నిర్ణయించుకొనవలెను. (అ. ప్రె.)

సరిహద్దు రాష్ట్ర సంఘటనలు

ఇద్దరు సైనికులమరణము

(అ. ప్రె.)

పెషావరు, జనవరి 10:—

సోమవారము నాడు కోహాటు - బన్నూ రస్తాలో ఒక ముఠా సంపుతో తలపడిన సైనికులలో ఇద్దరు గాయాల వల్ల మరణించిరి. మూడోవాడు ప్రమాదస్థితిలో నున్నాడు.

మేజరు డగ్గాలును చూచుట

బన్నూ, జనవరి 10:—

పోబికేలు వజీరుల దేశములో నున్న మేజరు డగ్గాలుగారిని ఒక రాజకీయ ఉద్యోగి బొదరు ఖిటానీ ముఠా వాళ్లతోకూడ వెళ్లి, మేజరు డగ్గాలుగారి వద్దనుండి ఒక ఉత్తరం తెచ్చాడు

హిందువులు సిక్కులు వాలంటీరు దళం ఏర్పరచుట

బన్నూలోని సిక్కులు, హిందువులు కలసి ఒకవాలంటీరుదళమును ఏర్పరచుటకు నిశ్చయించినారు. ఇందుకుగాను అప్పుడే వెయ్యి రూపాయలు వసూలయినవని. వీరికి తుపాకులను ఉపయోగించుటలో తరిఫీదు నిచ్చుటకు ఏర్పాట్లు చేయుటకు అధికారులు అంగీకరించినారు.

ఒక సిపాయిని ఎత్తుకొనిపోవుట

పరిహద్దు పోలీసులకు చెందిన సిపాయి. ఒకడు కుర్రంగరి మకాంనుండి డలాటుఖేలు దాల్రాను పా గ్రామానికి వస్తుండెగ, బన్నూవద్ద దోపిడిగాండ్రు అతనిని అలకాయించి ఎత్తుకొని పోయిరి. అతనితోగూడ నుండిన మరియొకనిని కూడ ఎత్తుకొనిపోయిరి గాని, తర్వాత వదలిపెట్టబడెను

టెలిగ్రాఫు, టెలిఫోను తీగెలు తెంచుట

ఉత్తర వజీరిస్థానులో టోచిరస్తాలో ఇడసు ఇసాకు మధ్యను టెలిగ్రాఫు టెలిఫోను తీగెలను ఇసీఫకిరు అనుచరులు తెంచివేశారని చెప్పబడుచున్నది.

ఇటీవల రజాకారువద్ద ముఠా దోపిడిగాండ్రనే లూటీచేయబడిన టపాసంచులలో 7 వేల రూపాయలకు ఇక ఇన్సూరుకవరు ఉండినదని తెలుస్తున్నది.

లష్కరు కూడుట

అఫ్ఘను ముఠాలకుచెందిన మంగలులు, జ్వరులు, పలీయలుగల పెద్ద లష్కరుబకటి బన్నూ సమీపపుమోతి కొండలలో కూడినదని తెలుస్తున్నది.

వుమాండిగ్రామ దోపిడి

సాయుధ ముఠావారులు 15-20 మంది జట్టుగా భారతీయవిప్లవకారులు మకాంకు సమీపమున నున్న ఉమాండి గ్రామమును దోచి, గ్రామపాఠశాలను తీసుకెళ్లినట్లు తెలుస్తున్నది టోచిరస్తా పోలీసులు, వారు తుపాకులు ప్రేల్చివున్నారుగాని, ఎవరికి గాయాలు తగలలేదు. పరిహద్దు పోలీసుజట్టు రాకముందే దోపిడిగాండ్రు తప్పించుకొనిరి.

సైనికమకాంపై తుపాకులు కాల్చుట

గొంబాట్టికొండల క్రిందనున్న చర్గులు సైనిక మకాంపై దూరమునుండి శత్రువు తూటాలు తుపాకులు ప్రేల్చినని తెలుస్తున్నది.

బర్మాలో ఇండియా ప్రభుత్వప్రతినిధి

పర్యటనము ముగించి రంగూను చేరుట

(అ. ప్రె. స్పెషలు)

రంగూను, జనవరి 10:—

ఇండియా ప్రభుత్వప్రతినిధి యైన హాలిఫాక్సుగారు కారు, రైలు, పడవలలో 2700 మైళ్ల పర్యటన మొనర్చి రంగూనుకు తిరిగి వచ్చిరి. వారు అనేక పట్టణములను, జిల్లా ప్రధానస్థలములను చూచిరి. జిల్లన ప్రతిచోట వారికి భారతీయులు ఉత్సాహపూరితస్వాగత మిచ్చిరి.

ఒక ప్రకటన చేస్తూ హాలిఫాక్సుగారిట్లు చెప్పారు:—

"బర్మాలోని భారతీయులు తమదత్తి దేశము యొక్క జీవిత క్షేమాలతో సంపూర్ణంగా ఏకీభవించాలనే ఆదర్శాతో నున్నారు. అందుకు ప్రతిఫలంగా, వారు భద్రమును, భారతీయ మేధ భారతీయ ద్రవ్యము, భారతీయ కార్మికకృషి బర్మా భవిష్యన్నిర్మాణమునందు తీసికొనదగు ముఖ్యభాగమునకు న్యాయమైనస్థానమును కోరుచున్నారు. ఈ దేశంలో సంచరించినవారెవరును దాని సౌందర్య వైశిష్ట్యము, ప్రజల ఆకర్షణశక్తి, అభివృద్ధి నెదురుచూచుచున్న అవకాశములను గమనింపకుండ ఉండజాలరు.

Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras